VISALAANDHRA Phone 6376
ఉదయం
Regd. No. H. 203

"విశాలాంధ్ర" చందా వివరాలు

స్పెషల్ కన్సెషనురేటు నవంబరు ఆఖరు వరకు మాత్రమే

	ఏజంటు ద్వారా		పోస్టు ద్వారా
సంవత్సరానికి	రు. 40-00	...	రు. 45-00
6 నెలలకు	రు. 21-00	...	రు. 23-0
3 నెలలకు	రు. 11-00	...	రు. 12-00

విశాలాంధ్ర

706643



సంపుటి 17, సంచిక 216] విజయవాడ 17—11—1967 శుక్రవారం [6 పేజీలు 12 పై.

‘నవంబరు 22 న కాంగ్రెసేతర ప్రభుత్వాల రక్షణదినం జరపండి’

పార్లమెంటులోని ప్రతిపక్ష సభ్యులు డాంగే, మధులిమాయే, రామమూర్తి, భద్రుజాల పిలుపు

గండక్ వంతెనపై 13గ్గురు మృతి

కార్తీక పూర్ణిమ త్రొక్కిసలాట ఫలితం

సోనెపూర్. (బీహార్)- అక్టోబరు 16

కార్తీకపూర్ణిమ సందర్భంగా గండక్, గంగా నదుల సంగమ ప్రదేశంలో స్నానాలు చేసేందుకు యాత్రీకులు అత్యధిక సంఖ్యలో రావడం మూలంగా సంభవించిన త్రొక్కిసలాటలో నేడు గండక్ వంతెనపై 13 గురు మరణించారు.

ఈ త్రొక్కిసలాటలో కనీసం 15 మంది అయినా మృతిచెంది వుంటారని ఆ ఘటనను కళ్ళారా చూసిన మునిసిపల్ కమిషనర్ శ్రీ అశోక్ ప్రసాద్ పటిన్యాకి పి టి ఐ విలేకరికి చెప్పారు. అయితే ఆ విషాద ఘటన జరిగిన దగ్గరనుండి 13 దేహాలను సోనెపూర్ తీసుకొని వచ్చినట్లు అధికారవర్గాలు తెలుపుతున్నాయి.

మరణించిన వారుగాక మరో 30 మంది గాయపడినారు. వంతెనను నవంబరు 18 సాయంత్రం వరకు వాహనాల, ఎడ్లబండ్ల ప్రయాణాలకు మూసివేస్తూ అధికారులు ఉత్తర్వు జారీచేశారు. నేటి ఉదయానికి 8 వేల మందికి పైగా యాత్రికులు విచ్చేసినట్లు అంచనా.

ముఖ్యమంత్రి ప్రకటన

ప్రస్తుతం ఢిల్లీలోనున్న బీహారు ముఖ్యమంత్రి శ్రీ మహామాయ ప్రసాద్‌సిన్హాకు ఈ విషాదవార్త తెలియజేయబడిన వెంటనే ఆయన తన తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు. త్రొక్కిసలాటలో మృతిచెందిన వారి కుటుంబాల సభ్యులకు తన హృదయపూర్వక సానుభూతిని తెలిపారు.

ఈ విషాద ఘటనకు దారితీసిన కారణాలపై దర్యాప్తు జరపవలసిందిగా శ్రీ సిన్హా ఉత్తర్వుచేశారు.

కాకినాడ రేవు అభివృద్ధి పథకం

ప్రభుత్వ ఆలోచనలో వున్నట్లు మంత్రి ప్రకటన

హైదరాబాదు, నవంబరు 16

కాకినాడ రేవును మూడు దశలలో అభివృద్ధిపరచడానికి ప్రభుత్వం ఆలోచిస్తోందని, మొదటి దశలో సంవత్సరానికి సుమారు 10 లక్షల టన్నుల సరుకులను ఎగుమతి చెయ్యడానికి వీలుగాను, తర్వాత దశ కార్యక్రమం క్రింద సుమారు 20 లక్షల టన్నుల సరుకులను ఎగుమతి చేసుకోడానికి హోప్ ఐలెండు' వద్ద నౌకలకు సౌకర్యాలు ఏర్పాటు చెయ్యాలని, కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ జె. వి. నరసింహారావు నేడిక్కడ చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ చిన్న రేవుల బోర్డు మూడవ సమావేశంలో ప్రసంగిస్తూ నరసింహారావు పై విధంగా చెప్పారు. కాకినాడ రేవును అభివృద్ధి పరచడానికి ఒక నిపుణుల కమిటీని నియమించడానికి ప్రభుత్వం ఆలోచిస్తోందని కూడా ఆయన చెప్పారు.

కాకినాడ రేవులో సుమారు 5 లక్షల టన్నుల సరుకులు ప్రతి సంవత్సరం ఎగుమతి అవుతున్నాయని, ఫలితంగా సాలీనా సుమారు 5 కోట్ల విదేశీ మారకం లభిస్తోందని, సుమారు 2 కోట్ల రివెన్యూ కేంద్రప్రభుత్వానికి లభిస్తోందని చెప్పారు.

మన రాష్ట్రంలో రేవుల అభివృద్ధి నౌకాయానముల అవసరాలకు అనుగుణంగా జరుగుతోందని అందువల్లనే బారువా, భీమునిపట్టణం, కళింగపట్టణం వంటి రేవుల్లో వాణిజ్యం జరుగుతోందని అన్నారు.

రాష్ట్ర రాజధానికి సమీపంగా వున్న మచిలీపట్టణం రేవును అభివృద్ధి పరచడానికి ప్రతిపాదనలు సిద్ధంగా వున్నాయని అనేక భారీ, మధ్యరకం పరిశ్రమలు హైదరాబాదులో నెలకొల్పబడ్డాయనీ ఇంకా అనేకం కొత్తగా నెలకొల్పబడుతున్నాయని నరసింహారావు చెప్పారు.

కాకినాడ, మచిలీపట్టణం, కృష్ణాపట్టణం రేవులను అభివృద్ధి పరిచే ముడిఇనుం ఎగుమతికి అవకాశం కలుగుతుందని చెప్పారు.

కేంద్రప్రభుత్వ కుట్రలను ఖండిస్తూ సంయుక్త ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 16

కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సాగిస్తున్న కుట్రలకు నిరసనగా "నవంబరు 22న కాంగ్రెసేతర ప్రభుత్వాల రక్షణదినం" జరపవలసిందిగా పార్లమెంటులోని ప్రతిపక్ష నాయకులు శ్రీయుతులు యస్ ఏ. డాంగే, మధులిమాయె పి. రామమూర్తి, యస్ భద్రుజాలు నేడు పిలుపిచ్చారు

వారు నేడిక్కడ విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో ఈ విధంగా వుంది:

"గవర్నర్ల నియామకంలో తప్పుడు పద్ధతుల అనుసరించడంద్వారా పశ్చిమ బెంగాల్ తదితర రాష్ట్రాలలోని కాంగ్రెసేతర ఐక్య సంఘటన ప్రభుత్వం విచ్ఛిన్నానికి సంకల్పిస్తూ, పక్షపాత బుద్ధితో కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుతం చేస్తున్న ప్రయత్నాలను మేము తీవ్రంగా ఖండిస్తున్నాం.

పశ్చిమ బెంగాల్‌లో ఐక్యసంఘటన ప్రభుత్వాన్ని కూలద్రోసేందుకు కేంద్ర ప్రభుత్వం, కాంగ్రెస్ నాయకత్వం నిర్విరామంగా జరుపుతున్న సాహస పూరితమైన కుట్రల ఫలితంగా రాష్ట్ర ప్రజల ప్రజాస్వామిక రాజ్యాంగ హక్కులకు తీవ్ర ప్రమాదం ఏర్పడింది.

తమ ప్రయోజన సాధన కోసం కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గవర్నర్ కార్యాలయాన్ని వినియోగించుకుంటున్నది

అప్రతిష్ఠపాలైన కాంగ్రెస్ పార్టీ రాజకీయ ప్రయోజనాలకు అనుగుణ్యంగా ఎక్కడయినా ఎప్పుడయినా ఇదే విధమైన కుట్రలు జరిపేందుకు నాందిగా పశ్చిమ బెంగాల్‌లో ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసేందుకు వేదికను నిర్మిస్తున్నదని వారు విమర్శించారు

బీహారు గవర్నరు కాంగ్రెస్ ఆడించిన ఆట ఆడటానికి తిరస్కరించినందుకు గాను, ఆ గవర్నర్ పదవీకాలాన్ని పొడిగించాలన్న రాష్ట్రప్రభుత్వ అభ్యర్థనను కేంద్రం త్రోసిపుచ్చిందని ప్రతిపక్ష నాయకులు ప్రకటించారు.

కేంద్రప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్థనను త్రోసిపుచ్చినా కూడా రాష్ట్ర ప్రభుత్వానికి అంగీకృతంగాని గవర్నరును వారిపై రుద్దాలని చూస్తున్నదని విమర్శించారు.

కలకత్తాలో మార్కెట్ మూసివేత

కలకత్తా, నవంబరు 16

గురునానక్ జన్మదినోత్సవ సందర్భంగా రేపు (నవంబరు 17 న) స్టాక్ ఎక్స్‌ఛేంజితో సహా కలకత్తాలోని మార్కెట్లన్నింటినీ మూసివేస్తున్నారు.

కృష్ణా డెల్టాలో:

రెండోపంటకు 50వేల ఎకరాలకునీరుతగ్గుదల

కృష్ణానదిలో నీటి మట్టం పడిపోయిన ఫలితంగా

హైదరాబాదు, నవంబరు 16

ఈ సంవత్సరం కృష్ణానదికి వరదలు రాక, నీటిమట్టం గత 100 సంవత్సరాలలో ఎన్నడూ ఎరగని విధంగా తగ్గిపోవటం వలన కృష్ణాడెల్టాలో రెండవ పంట విస్తీర్ణంలో సుమారు 50 వేల ఎకరాల నీరుతగ్గిపోవటం తథ్యమని అధికార పూర్వకంగా తెలియవచ్చింది

అఖండమైన వరదలు రావలసిన తరుణంలో, ఈ సంవత్సరం ఈశాన్య రుతు పవనాలు విఫలమైనందువల్ల కృష్ణానదీ జల ప్రవాహం 21000 క్యూసెక్కుల నుండి 10,000 క్యూసెక్కులకు తగ్గిపోయింది. గత వందసంవత్సరాల్లోను కృష్ణానదీ జలాలు యింతగా ఎప్పుడూ తగ్గిపోలేదు. ఫలితంగా కృష్ణా డెల్టా ప్రాంతంలో రెండవపంట విస్తీర్ణం గణనీయంగా తగ్గిపోవడం తథ్యమని ఇక్కడ అధికార పూర్వకంగా తెలియవస్తోంది

ప్రస్తుతం డెల్టాలో వున్న మొదటిపంట రక్షణకు నాగార్జునసాగర్ రిజర్వాయర్‌నుండి నీటిని విడిచి పెట్టడానికి ప్రభుత్వం నిర్ణయించింది. కృష్ణాడెల్టాలోని మొదటి పంటకు 10,000 క్యూసెక్కుల నీరు అవసరం కాగా, నాగార్జునసాగర్ రిజర్వాయర్ నుండి ప్రస్తుతం కృష్ణాడెల్టాలోని మొదటిపంటకు అవసరమైన 9000 క్యూసెక్కులనీటిని ప్రభుత్వం విడిచి పెడుతుంది.

నాగార్జునసాగర్ రిజర్వాయర్‌లోని నీటి నిల్వలు కృష్ణాడెల్టాలో రెండవ పంటను ఉద్దేశించబడినవి కాని మొదటి పంటకే ఆ నీటిని వదలి పెట్టడం ఫలితంగా ఈ డెల్టాలోని రెండవ పంట విస్తీర్ణం గణనీయంగా తగ్గిపోతుంది. కృష్ణా డెల్టాలో రెండవపంటకు రెండు లక్షల ఎకరాల మాగాణికి, నాలుగు లక్షల ఎకరాల మెట్టపంటలకు నీరు విడిచి పెట్టాలని ప్రభుత్వ పథకం. కాని అందుకు భిన్నంగా మొదటి పంటకే నీరు సరఫరా చేయవలసి రావడం మూలాన మాగాణి విస్తీర్ణం 1½ లక్షల ఎకరాలకు తగ్గుతుంది.

అనకట్టపై షూట్ గేట్లు నిర్మించడానికి సాగర్ నీటి మట్టాన్ని 450 అడుగులకు తగ్గించాలని నిర్ణయించినందున కృష్ణాడెల్టా ప్రాంతంలో అదనంగా 1½ లక్షల ఎకరాలలో [illegible] పండించే రెండవ పంటకు

(మిగతా 5 వ పేజీలో)

మృతుడైన శ్రీ హుస్సేన్

కమ్యూనిస్టు కార్యకర్త హుస్సేన్ దారుణ హత్య:

అర్ధరాత్రి ఇంటిపైదుండగులదాడి; చినపాశ్చాకు తీవ్రమైన గాయాలు

విజయవాడ నవంబరు 16

నేటి తెల్లవారు ఝామున రెండు గంటల సమయంలో స్థానిక మార్క్సిస్టుపార్టీ నాయకుడు శ్రీ ఐతా రాములు దొంగ వ్యాపారి శ్రీ మోతేపల్లి నాంచారయ్యల నాయకత్వాన సుమారు 30 మంది దుండగులు గొడ్డళ్ళతోనూ కత్తులతోనూ ఇనుపసువ్వల తోనూ స్థానిక కమ్యూనిస్టు కార్యకర్త షేక్‌హుస్సేన్ ఇంటిపై దాడిచేసి శ్రీ షేక్ హుస్సేన్‌ను ఘోరంగా హత్యచేశారు. అదే ఇంటో ఉంటున్న హుస్సేన్ అన్న చినపాశ్చాను కూడా హత్యా ప్రయత్నం జరిగింది. అతను ప్రమాదకరమైన గాయాలతో ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు

నేటి తెల్లవారుఝామున 2 గంటల సమయంలో భాస్కరావుపేటలో పట్టణ కమ్యూనిస్టు సమితి 30 వ వార్డు శాఖ సభ్యులు షేక్ హుస్సేన్, వార్డు సభ్యుడు చినపాశ్చాల యింటిపై అయితా రాములు మార్క్సిస్టు, మోతేపల్లి నాంచారయ్య (రైల్వే దొంగసామాను వ్యాపారి) ల నాయకత్వాన సుమారు 30 మంది కత్తులు గొడ్డళ్ళతో దాడిచేసి యింటి తలుపులు బద్దలుచేసి నిద్రించుచున్న హుస్సేన్, చిన్న పాశ్చాలను బయటకు ఈడ్చుకొని లాగి, కత్తులతోపొడిచి ఇంటి ముందు నడిబజార్లో పడవేశారు. కత్తిపోట్లకు హుస్సేన్ అక్కడికక్కడే మరణించాడు. చినపాశ్చాకు తలపైన, వంటిమీదా బలమైన గాయాలు తగిలి, ప్రమాద స్థితిలో ఆస్పత్రికి చేర్చారు. తెల్లవారు ఝామున 5 గంటల ప్రాంతంలో మేజిస్ట్రేటు మరణ వాఙ్మూలం రికార్డు చేశారు. హత్యకు కారణ

(మిగతా 5 వ పేజీలో)

ప. బెంగాల్ శాసనసభ సమావేశం జరిపే అధికారం ఐక్యసంఘటనచే మంత్రి వర్గానికి దఖలు

కలకత్తా నవంబరు 16

పశ్చిమ బెంగాల్ గవర్నరు శ్రీ ధర్మవీర ముఖ్యమంత్రి శ్రీ అజయకుమార్ ముఖర్జీని శాసనసభ సమావేశం ఏర్పాటు చెయ్యమని కోరినదృష్ట్యా, శాసనసభ సమావేశం జరపడానికి తేదీ నిర్ణయించే అధికారాన్ని నేటి రాత్రి ఐక్యసంఘటన కమిటీ మంత్రివర్గానికి యిచ్చింది.

పశ్చిమబెంగాల్ ఐక్యసంఘటన ప్రభుత్వ ప్రధాన నిర్ణాయక సంస్థ ముఖ్యమంత్రి అధ్యక్షతన సమావేశమై రాష్ట్రంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితి పై సమీక్ష జరిపారు.

నవంబరు ఆఖరులో శాసనసభ సమావేశం జరపవలసిందిగా గవర్నరు వెలిబుచ్చిన కోర్కెను చర్చించడానికి మంత్రి వర్గం రేపు సమావేశమౌతుంది.

పార్లమెంటులో కేంద్ర హోంమంత్రి చావన్ నేడు చేసిన ప్రకటనకు ఐక్య సంఘటన కమిటీ ఎక్కువ ప్రాముఖ్యత యివ్వలేదని ఐక్యసంఘటన కమిటీ ప్రతినిధి తెలియజేశారు.

మధ్యంతర ఎన్నికలన్నమాట ఎజెండాలో వున్నా దానిపై చర్చించలేదని అన్నారు. మధ్యంతర ఎన్నికలు జరపడానికిగల అవకాశాలను చర్చకు ఐక్యసంఘటన కమిటీ నవంబరు 24న సమావేశమై చర్చిస్తుందని అన్నారు.

ప్రతిఘటన వారం సందర్భంగా బ్రిగేడ్ పెరేడ్ గ్రౌండ్సులో నవంబరు 22 న జరిగే సభలో మహామాయాప్రసాద్‌సిన్హా, చరణ్ సింగ్ ప్రభృతులు ప్రసంగిస్తారని చెప్పారు

ఏలూరు తాలూకాలో గ్రామోద్యోగులచే ‘పని నిలుపుదల’

ఏలూరు, నవంబరు 16

పశ్చిమ గోదావరిజిల్లా ఏలూరు తాలూకా అంతటా గ్రామోద్యోగులు పని నిలుపుదల ఉద్యమాన్ని ప్రారంభించారు

తాలూకా అంతటా ఈ ఉద్యమాన్ని పటిష్ఠవంతంగానిర్వహించుటకు యూనియను యం. రామారావు. ఆర్. సుబ్బారావు రామబ్రహ్మం అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు.

ఏలూరు తాలూకా గ్రామోద్యోగుల అత్యవసర సమావేశాన్ని ఈనెల 19న ఏలూరులో ఏర్పాటు చేస్తున్నారు.

[illegible]; పెన్షన్‌లకు విచారణ జరుపుటకు రేపు (17 వ తేదీ) హాజరు కావలసిందిగా ఆర్. డి ఓ గ్రామోద్యోగులకు నోటీసు పంపారు. తాము పని నిలుపుదల ఉద్యమాన్ని నిర్వహిస్తున్న రీత్యా; ప్రకార్యక్రమంలో పాల్గొనబోమని తిరిగి ఆర్. డి ఓ.కు తెలిపారు.

పి. సి. ఘోష్ కుట్రకు సర్వత్రా నిరసన

బెంగాల్ ప్రజలచే వాడవాడలా ప్రదర్శనలు, బహిరంగ సభలు

కలకత్తా నవంబర్ 16

పశ్చిమ బెంగాల్ ఐక్య సంఘటన ప్రభుత్వాన్ని కూలదోసి కాంగ్రెస్ వారి సహకారంతో మిశ్రమ ప్రభుత్వాన్ని యేర్పాటు చేయాలని మంత్రి వర్గం నుండి వైదొలగిన డా॥ పి. సి. ఘోష్ అతడి అనుయాయుల కుట్రను, ద్రోహయత్నాల్ని ఖండిస్తూ అప్పుడే బెంగాల్ అంతటా నిరసన పరంపరం ప్రారంభం అయ్యింది.

పెద్దపెద్ద ప్రదర్శనలు, బహిరంగసభలు జరుగుతున్నాయి ఐక్యసంఘటనప్రభుత్వాన్ని సర్వదా సంరక్షించాలని ప్రజలు శపథం చేస్తున్నారు. డా॥ పి. సి. ఘోష్ నియోజక వర్గంమైన ఝూర్ గ్రామ్‌లో అనునిత్యమూ ప్రదర్శనలు జరుగుతున్నాయి. డా॥ ఘోష్ రాజీనామా యివ్వాలన్న డిమాండ్ నానాటికీ ఉధృత మవుతున్నది

అలాగే హాబ్రా, బరసాట్, ఠాకూర్ నగర్ తదితర ప్రాంతాలలో ప్రదర్శనలు జరుగుతున్నాయి. డా॥ఘోష్ పై తక్షణ ప్రతిఘటనా వారం జరిపేందుకు కార్యక్రమాలు యేర్పాటు చేశారు. ఈ వారంలో కలకత్తాలో దాదాపు 20 సన్నాహక సమావేశాలు యేర్పాటు చేస్తున్నారు. నవంబర్ 19న ఐక్యసంఘటన ప్రభుత్వాన్ని బలపరుస్తూ కార్మికులు, ఉపాధ్యాయులు యితర శ్రామిక ప్రజలలో బ్రహ్మాండమైన ప్రదర్శన జరపాలని రాష్ట్రీయ సంగ్రామ సమితి నిర్ణయించింది.

ఐక్యసంఘటన ప్రభుత్వాన్ని అన్ని

(మిగతా 5 వ పేజీలో)

కొత్తవలస ప్రాంత ఉద్యోగుల భీమా పథకం పొడిగింపు

న్యూఢిల్లీ నవంబరు 16

ఆంధ్ర ప్రదేశ్‌లోని కొత్తవలస ప్రాంత ఉద్యోగుల భీమా పథకం నవంబరు 25 అర్ధరాత్రి నుండి పొడిగించబడుతున్నది

ఈ సౌకర్యం 600 మంది ఉద్యోగులకు ఉపకరిస్తుంది.

నాల్గవరోజు ఆసిఫాబాదు విద్యార్థుల సమ్మె

[illegible] నవంబరు 16

ట్యూషను ఫీజుల హెచ్చింపును నిరసనగా ఆసిఫాబాదు విద్యార్థులు నేటికి నాల్గవరోజు సమ్మె కొనసాగిస్తున్నారు.

వెంటనే ప్రభుత్వం కలగజేసుకొని విద్యార్థుల కోర్కెలను పరిష్కరించవలసిందిగా వారు విజ్ఞప్తి చేశారు.

న్యూఢిల్లీ నవంబరు 16

1966-67 సంవత్సరంలో ఆదాయపన్ను బకాయిలు రు. 541.7 కోట్లవరకు వున్నాయని నేడు లోక్‌సభలో సభ్యుడడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా కేంద్ర ఆర్థిక శాఖ స్టేట్‌మంత్రి కె. సి. పంత్ వెల్లడించారు.

కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నిక:

ప్రధాని, కామరాజ్‌లకు అధికారం

ఏకీకృతమైన అభ్యర్థిని కనుగొనేందుకు

న్యూఢిల్లీ నవంబరు 16

కాంగ్రెస్ నూతన అధ్యక్షుని యెన్నిక ఏకగ్రీవంగా జరిగేటట్లు ప్రయత్నించేందుకు నేడిక్కడ సమావేశమైన కాంగ్రెస్ కార్యవర్గం అధ్యక్షుడు కామరాజ్‌కు, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధికి అధికారమిచ్చింది.

తాను మరోదఫా అధ్యక్ష పదవిలో కొనసాగాలని కోరుకోవడంలేదని నూతన అధ్యక్షుని ఎన్నిక ఏకగ్రీవంగా జరగాలని భావిస్తున్నానని శ్రీ కామరాజ్ సమావేశంలో చెప్పిన అనంతరం పై నిర్ణయం తీసుకోబడింది.

అధ్యక్షపదవికి పోటీ జరగటం సంభవం కలిగిస్తుందని, పోటీ నివారించాలని సభ్యులు భావిస్తున్నారని ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ పత్రికలవారితో చెప్పారు.

శ్రీ కామరాజ్ రేపు ప్రధానిని కలుసుకొని, సంప్రదిస్తారని ఎంచబడుతోంది.

అంగీకృతమైన అభ్యర్థిని కనుగొనేందుకు ఉపసంఘాన్ని నియమించాలని శ్రీ మురార్జీదేశాయ్ కార్యవర్గ సమావేశంలో సూచించినట్లు, అయితే అత్యధిక సభ్యులు ఆ సూచనకు అనంగీకారం తెలుపడంతో ఆ పని కామరాజ్, ఇందిరాగాంధీలకు అప్పగించినట్లు తెలియవచ్చింది.

30 నిమిషాలకు పైగా జరిగిన ఈ సమావేశానికి 17 మంది కార్యవర్గ సభ్యులు హాజరయ్యారు.

శ్రీ యస్ కె. పాటిల్, శ్రీ గుల్జారీలాల్ నందా ఇద్దరు కాకుండా మరొక అభ్యర్థి అయితేనే ఏకీభావం సాధ్యమవుతుందని అభిప్రాయం వెల్లడైనట్లు కాంగ్రెసు వర్గాల ద్వారా తెలియవచ్చింది.

అధ్యక్ష పదవికి శ్రేయుతులు వి. సుబ్రహ్మణ్యం, సుకాడియా, డాక్టర్ రాంసుభాగ్ సింగ్‌ల పేర్లు నేటిరాత్రి కాంగ్రెస్ వర్గాలలో వినవస్తున్నాయి వీరిలో ఎవరయినా ఒకరయితేనే ఏకీభావం కుదరగలదని ఎంచబడుతున్నది.

ఋణ పరపతి క్రమబద్ధం చేసేందుకు బ్యాంకుల జాతీయకరణ అత్యవసరం

లైసెన్సింగ్ విధానాలపై దర్యాప్తు జరిపిన డాక్టర్ హజారీ స్పష్టీకరణ; లోక్‌సభకు నివేదిక సమర్పణ

న్యూఢిల్లీ నవంబరు 16

భారత ప్రభుత్వ పరిశ్రమల ప్రణాళికా విధానాన్ని, లైసెన్సింగ్ పద్ధతులను దర్యాప్తు చేసిన నిపుణుడు డాక్టర్ పి కె హజారీ బ్యాంకుల జాతీయకరణ అవసరమని ప్రభుత్వానికి నివేదించారు

శ్రీ హజారీ తుది నివేదిక యీ రోజు లోక్ సభకు సమర్పించబడింది

బ్యాంకింగ్, పరిశ్రమల యాజమాన్యం ఒకే చేతుల్లో ఉండే పద్ధతిని రద్దుచేసే ప్రైవేటు ఋణపరపతి వ్యవస్థను క్రమబద్ధంచేసి, వికేంద్రీకరించడం సాధ్యంకాదు అని శ్రీ హజారీ యీ నివేదికలో స్పష్టం చేశారు.

దేశంలోని 10, 15 పెద్ద పారిశ్రామిక సంపన్న కుటుంబాలను కొన్ని సాంప్రదాయిక నిర్దిష్టపరిశ్రమలలో విస్తరించనీయాలని ఇది ప్రభుత్వ విధానంగా రూపొందాలని ఆయన సిఫార్సు చేశారు. అలాంటివిధానంద్వారా ఆ ప్రముఖ పారిశ్రామిక వేత్తలు ఆయా పరిశ్రమల్లో తమ వాణిజ్య కార్యకలాపాలను మితిమీరి విస్తరించకుండా నిరోధించాలని ఆయన సూచించారు.

సాంప్రదాయకమైన పరిశ్రమలలో గుత్త పారిశ్రామికవేత్తల వాణిజ్యం విస్తరించకుండా మానేందుకు వారికి ముడిసరుకుల దిగుమతిని, ఆర్థిక సంస్థల నుండి ఋణ సహాయాన్ని నిరాకరించాలని ఆయన అన్నారు.

అయితే ఆ పారిశ్రామికవేత్తలకు కొత్త పారిశ్రామికరంగాలలో అభివృద్ధికి అవకాశం కల్పించాలని ఆయన పేర్కొన్నారు

అభివృద్ధికి, సామర్థ్యానికి పెద్దపెద్ద పారిశ్రామికవేత్తలే పట్టుగొమ్మలని, వారిపైనే ఆధారపడి వుండాలనే దురభిప్రాయాన్ని పోగొట్టుకోవాలని, చిన్నచిన్న పరిశ్రమలు, మధ్యరకం పారిశ్రామిక వేత్తలు అత్యంత సమర్థవంతంగా వ్యవహరించగలరన్న విషయాన్ని గుర్తించాలని ఆయన పేర్కొన్నారు.

పరిశ్రమల్లో కొంతమేరకు గుత్తాధిపత్యం తప్పదని, అయితే వ్యాప్తిగా గుత్త వ్యతిరేకత, చర్య పోయినప్పటికీ, లైసెన్సింగ్ తదితర పద్ధతులపైఆధారపడి గుత్త వ్యతిరేక విధానాలను అనుసరించాలని ఆయన పేర్కొన్నారు.



వివిధ ప్రాంతాలలో వైద్యోద్యోగుల నిరసన ప్రదర్శనలు

నల్గొండ, నవంబరు 15

ఆంధ్రప్రదేశ్ వైద్య ఉద్యోగుల యూనియన్ ఆదేశానుసారం నేడు ఇక్కడ వైద్య ఉద్యోగులు పెద్ద ఊరేగింపు తీశారు. యూనియన్ అధ్యక్షులు అడ్వొకేట్ శ్రీ రంగారావు, ఉపాధ్యక్షులు శ్రీ ధర్మభిక్షం, కార్యదర్శులు శ్రీయుతులు ఎ. రంగయ్య, అబ్దుల్ ఖాదర్, సైదులు ఊరేగింపుకు నాయకత్వం వహించారు.

తమ ఐక్యకార్యాచరణ సమితి ఆమోదించిన ఐదు అంశాల తీర్మాన పత్రాన్ని జిల్లా సహాయ వైద్యాధికారికి అందజేశారు.

వీరు రిట్రెంచ్‌మెంటును ఆపు చేయాలనీ సిబ్బందికి గృహవసతి కల్పించాలనీ, తాలూకా ఆసుపత్రులలో పని చేసే సిబ్బందికి పెంపు సౌకర్యాలు కల్పించాలనీ, ప్రమాదకరమైన వైద్య విభాగాల్లో పనిచేస్తున్నవారికి అదనపు అలవెన్సు ఇవ్వాలనీ తమ తీర్మాన పత్రంలో పేర్కొన్నారు.

జిల్లా వైద్యశాఖాధికారి విజ్ఞాపన పత్రాన్ని తీసుకుంటాననీ, తీరా ప్రదర్శకులు కార్యాలయాన్ని చేరేవరకు ఆఫీసులో లేకుండా పోయారు. ప్రదర్శకులు అరగంటసేపు ఆఫీసుముందు ధర్నా చేశారు. తత్ఫలితంగా సహాయ వైద్య అధికారి కోర్కెల పత్రాన్ని తీసుకున్నారు. ఈపత్రంలో అపరిష్కృతంగా వున్న స్థానిక దాయీ, అంజమ్మ [illegible] సమస్యను కూడా పేర్కొన్నారు

ఖమ్మంలో

ఖమ్మం, నవంబరు 16

ఆంధ్రప్రదేశ్ వైద్యోద్యోగుల సంఘం ఖమ్మం శాఖవారి ఆధ్వర్యాన నిన్న ఇక్కడ జిల్లా వైద్యశాల ముందు ఉదయం 7 గంటలకు నిరసన ప్రదర్శన జరిగింది.

వైద్యోద్యోగుల ప్రస్తుత సమస్యలు, ఇక్కడున్న ముఖ్యమైన వాటిని గూర్చి రాష్ట్ర కార్యదర్శి శ్రీ కె. పిచ్చయ్య వివరించారు. వైద్యాధికారులు సంఘ కార్యకర్తలపై జరిపే దురాగతాలను అరికట్టాలని, ప్రభుత్వం తక్షణ చర్యలు అనుసరించకపోతే నవంబరు 28, 29, 30 తేదీలలో రాష్ట్ర వ్యాపితంగా జరిగే నిరాహార దీక్షలలో ఇక్కడకూడా ఇద్దరు కార్యకర్తలు నిరసన దీక్షను పూనాలనీ తీర్మానాలను ప్రకటించారు.

నర్సీపట్నంలో

నర్సీపట్నం, నవంబరు 15

ప్రదేశ్ వైద్య ఉద్యోగుల సంఘం ఆదేశానుసారం విశాఖజిల్లా నర్సీపట్నం వైద్య ఉద్యోగులు ఈ రోజు ఇక్కడి ఆసుపత్రి ఎదుట నిరసన ప్రదర్శనలు జరిపారు.

తమ కనీస కోర్కెలు ఆమోదించాలనీ, ప్రభుత్వం తన మొండి వైఖరిని విడనాడనిచో ఎట్టి త్యాగానికైనా సిద్ధపడుతామనీ, తరువాత ఏర్పడు విషమ పరిస్థితులకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వుంటుందనీ వారు తెలిపారు.

తూర్పుగోదావరి జిల్లాలో వ్యవసాయ కార్మికుల సమ్మె

ఎక్కువ కూలికై

ముమ్మిడివరం, నవంబరు 17

వ్యవసాయ కార్మికులు, ప్రతిరోజు 6 శేర్ల ధాన్యం కూలీగా ఇవ్వాలని చేస్తున్న సమ్మె ఇక్కడ జయప్రదంగా కొనసాగుతోంది. ఈ సమ్మె కమ్యూనిస్టుపార్టీ, వ్యవసాయ కార్మికసంఘ నాయకత్వాన నడుస్తోంది. రిపబ్లిక్ పార్టీ బలపరుస్తోంది.

6 శేర్లు కూలి ఇచ్చిన చోటనే పనిచేస్తామని వీరు తీర్మానించారు. సంవత్సర కూలీలు కూడా వీరితో సమ్మెలో పాల్గొంటున్నారు.

కాకినాడలో కౌన్సిలర్ పై దౌర్జన్యం

శ్రీ సి. వి. కె. రావు ప్రకటన

కాకినాడ, నవంబరు 16

నేటి ఉదయం కాకినాడలో పీపుల్స్ ఫ్రంట్‌కు చెందిన మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ ఎ. సత్తిరాజును ప్రతికక్షులు తీవ్రంగా గాయపర్చారని తెలియజేస్తూ, శాసనసభ్యులు శ్రీ సి.వి.కె.రావు ఒక పత్రికాప్రకటన చేశారు.

ఈ కౌన్సిలరు, గత మున్సిపల్ ఎన్నికల్లో ఆయనతో పోటీచేసి ఓడిపోయిన వర్గం చేతుల్లో ప్రాణానికి ప్రమాదం ఏర్పడే పరిస్థితి ఉన్నట్లు తాను పక్షం దినాల క్రిందటే పోలీసులకు తెలియజేశాననీ, అయినప్పటికీ ఈ కౌన్సిలర్ రక్షణకు పోలీసులు ఎటువంటి చర్యలు గైకొనలేదని శ్రీ సి. వి. కె రావు తన ప్రకటనలో పేర్కొన్నారు.

గాయపడిన కౌన్సిలర్ ఇప్పుడు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడని, దుండగులెవరో పోలీసులకు, ఇతరులందరికీ తెలిసే వున్నప్పటికీ, వారిపై పోలీసు అధికారులు ఇంతవరకు ఎట్టి చర్యలు గైకొనలేదని ఆ ప్రకటనలో తెల్పారు.

రాజకీయగుండాశక్తుల విజృంభణను అరికట్టలేని ఈ పరిస్థితి అత్యంత శోచనీయమైనదని ఈ ఘటనపై వెంటనే దర్యాప్తు జరిపి పీపుల్స్ ఫ్రంటు కౌన్సిలర్లకు తగిన రక్షణ కల్పించాలని శ్రీ సి. వి. కె. రావు తన ప్రకటనలో కోరారు.

గోవాలో విశాల ఎరువుల ఫ్యాక్టరీ

పనాజీ, నవంబరు 16

45 కోట్ల రూపాయల వ్యయంతో గోవాలో ప్రైవేటు రంగంలో నిర్మించే ఎరువుల ఫ్యాక్టరీ 1970 లో ఉత్పత్తి ప్రారంభించగలదని తెలియవస్తున్నది.

ఈ ఫ్యాక్టరీని అమెరికా వాణిజ్య సంస్థ బిర్లా వ్యాపార సంస్థ ఉమ్మడిగా నెలకొల్పుతున్నాయి. ఈ ఫ్యాక్టరీలో ప్రతి యేటా 3 లక్షల 40 వేల టన్నుల యూరియా ఉత్పత్తి కాగలదని అంచనా వేస్తున్నారు.

పెదనందిపాడు ప్రజల దురవస్థ

నల్లమడవాగు వంతెన పునర్నిర్మాణం లేనికారణంగా

గుంటూరు, నవంబరు 15

పెదనందిపాడునుండి పర్చూరు వైపుగా పాత మద్రాసు రోడ్డు పై నల్లమడవాగు పై కట్టిన వంతెన 1966 నవంబరులో కూలిపోయింది. కాని ఇంతవరకూ [illegible] వంతెన పునర్నిర్మించేందుకు ప్రయత్నించక దాని మానాన దాన్ని వదలేశారు. ముఖ్యంగా పెదనందిపాడు రైతుల పొలాలు ఎక్కువ భాగం వంతెన అవలి వైపునే ఉన్నవి. ప్రస్తుతం మనుషుల రాకపోకలకు కూలిపోయిన వంతెనపై కొయ్యలువేసి ప్రజలు రాకపోకలు కొనసాగిస్తున్నారు. అది కూడా నేడో రేపో కూలిపోవుటకు సిద్ధంగా వున్నది. రాకపోకలకు ప్రజలు అనేక బాధలకు గురవుతున్నారు. కనుక వెంటనే నల్లమడ వాగుపై వంతెనను పునర్నిర్మాణానికి పూనుకొనుట ప్రభుత్వ తక్షణ కర్తవ్యం.

వంతెనవున్నప్పుడు గుంటూరునుండి పర్చూరుకు పెదనందిపాడుమీదుగా బస్సులు నడిచేవి. వంతెన కూలిపోయినందువల్ల ఆ బస్సు మార్గానికి ఆటంకం యేర్పడింది. ఆర్. టి. సి. అధికార్లు నల్లమడ వంతెన అవలి నుండి ఒక బస్సును మాత్రం ప్రజల ప్రయాణాలకు వినియోగిస్తున్నారు. ప్రజలు బస్సులో స్థలం లేక, సమయానికి బస్సులు దొరక్క అనేక రకాల అవస్థలకు గురిఅవుతున్నారు.

నల్లమడ వంతెన పునర్నిర్మించునంతవరకు ఆర్. టి. సి. అధికార్లు అదనం రెండు, మూడు బస్సులైనా త్రిప్పుట అత్యవసరం.

ఉత్తరప్రదేశ్ కమ్యూనిస్టు సమితి సమావేశం

మంత్రివర్గం నుండి వైదొలగే సమస్యపై చర్చ

లక్నో నవంబర్ 15

కార్మికోద్యమ కార్యకలాపాలకు సంబంధించిన వారిపై ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం ప్రయోగించ గూడదనీ, యీ చట్టం క్రింద రాజకీయ కార్యకర్తలపై మోపబడిన కేసులను రద్దు చేయాలన్న డిమాండ్‌లను అంగీకరించకపోతే మంత్రివర్గంనుండి వైదొలగాలని ఉత్తరప్రదేశ్ కమ్యూనిస్టు సమితి ఏకగ్రీవంగా అభిప్రాయ పడుతున్నదని పార్టీ ప్రతినిధి ఒకరు నేడు పత్రికల వారితో ప్రసంగిస్తూ చెప్పారు.

మంత్రివర్గ సమావేశం అనంతరం రాష్ట్ర సమితి సమావేశమై యీ సమస్యను చర్చించింది. అయితే యింకా యేలాంటి నిర్ణయం చేయలేదు

వ్యాన్ ప్రమాదంలో 16 మంది సైనికుల దుర్మరణం

కలకత్తా, నవంబరు 16

గౌహతికి 30 మైళ్ళదూరంలో రంగియా - కామరూప్ మధ్య రోడ్డుమీద ఒక పెట్రోల్ టాంకరుతో సైనికులను తీసుకొని వెళ్తున్న ఒక వ్యాన్ ఢీకొన్న ఫలితంగా, వ్యాన్‌లోని 16 మంది సైనికులు మరణించారు. 23 గురు గాయపడ్డారు. వారిలో కొందరికి తీవ్రమైన గాయాలు తగిలాయి. ఏడుగురు సైనికులు అక్కడికక్కడే మరణించారు. మరో 9 మంది ప్రమాద ప్రదేశానికి 18 మైళ్ళ దూరంలోవున్న టంగ్‌సారి సైనిక ఆస్పత్రిలో చేర్చిన అనంతరం చనిపోయారు. గాయపడిన 23 గురూ ఇప్పుడు ఆస్పత్రిలో ఉన్నారు.

పరెడ్డిగూడెం హత్య కేసు

నేరస్థులకు జామీనుపై విడుదలకు తిరస్కృతి

హైదరాబాద్, నవంబరు 16

హుజూర్‌నగర్ తాలూకా పరెడ్డిగూడెం కమ్యూనిస్టుశాఖ కార్యదర్శి శ్రీ కె. పాండును హత్యచేసిన దుండగులను కేసునుండి తప్పించుటకు ప్రయత్నించిన పోలీసు అధికారుల వైఖరిని కనిపెట్టి జిల్లా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ అవుల రామచంద్రారెడ్డి జిల్లా పోలీసు అధికారికి తెలుపగా ఈ కేసును వారు హైదరాబాద్ నేరవిచారణ శాఖకు అప్పగించారు. క్రైమ్‌బ్రాంచ్ సర్కిల్ ఇనస్పెక్టరు శ్రీ కృష్ణమూర్తి, డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీ జామిన్ అలీ కేసును విచారించి నిందితులైనవారిని న్యాయస్థానానికి అప్పగించారు.

జామీనుపై విడుదలకై నేరస్థులు పెట్టుకొన్న దరఖాస్తును జిల్లా సెషన్ జడ్జి త్రోసిపుచ్చారు. హుజూర్‌నగర్ మున్సిఫ్ కోర్టు కేసును ఈ నెల 18వ తేదీన జిల్లాకోర్టుకు పంపింది.

వియత్నాంపట్ల సోవియట్ కార్మిక వర్గం శ్రద్ధాసక్తులు

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుని వెల్లడి

మాస్కో, నవంబర్ 15

అమెరికన్ ముష్కర సామ్రాజ్యవాదంతో వీరోచితంగా పోరాడుతున్న వియత్నాం ప్రజల సైనిక తదితర అవసరాల సరఫరాకు సోవియట్ పరిశ్రమలు పెద్ద ప్రాధాన్యత యిస్తున్నవి. అని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు, ట్రేడ్‌యూనియన్ ఉద్యమ నాయకులు అయిన అలెగ్జాండర్ షెలెపిన్ నేడిక్కడ దక్షిణ వియత్నాం విముక్తి సంఘటన ప్రతినిధి వర్గంతో చెప్పినట్లు టాస్ తెలియజేసింది

వియత్నాంకు వెళ్ళే సరఫరాలకు సోవియట్ కార్మికులు, తమ కర్మాగారాల్లో అత్యంత ప్రాధాన్యత యిస్తున్నారు. అనేక సందర్భాలలో గడువుకు ముందే వియత్నాం ఆర్డర్లను పూర్తి చేస్తున్నారు అనికూడా షెలెపిన్ చెప్పారు.

చైనా 'వెన్నుపోటు'

ఈ వారం న్యూటైమ్స్ పత్రికలో వియత్నాం వ్యవహారాల గురించి ఒకవ్యాసం రాస్తూ, డిమిట్రీ వోలెస్కీ అనే రాజకీయ వ్యాఖ్యాత, చైనా నాయకులు వియత్నాంను వెన్నుపోటుపొడుస్తున్నారనీ, మావోసేటుంగ్ ఆయన బృందంవారూ, తమ చర్యంద్వారా అమెరికన్ సామ్రాజ్యవాదుల చర్యలకు పరోక్షంగా తోడ్పడుతున్నారని కూడా ఆయన తన వ్యాసంలో విమర్శించారు.

బోనిన్ దీవి జపాన్‌కు అప్పగింత

అమెరికా అంగీకారం

వాషింగ్టన్, నవంబరు 16

ద్వితీయ ప్రపంచ యుద్ధంలో జపాన్ ఓటమి దరిమిలా అమెరికా స్వాధీనం చేసుకున్న బోనిన్ అనే దీవిని తిరిగి జపాన్‌కు అప్పగించడానికి అమెరికా అంగీకరించింది

అమెరికా అధ్యక్షుడు జాన్సన్‌తో జపాన్ ప్రధాని ఇసాకు సాటో రెండు రోజుల మంతనాల అనంతరం 15వ తేదీ రాత్రి విడుదలైన సంయుక్త ప్రకటనలో యీ విషయం వుంది.

ఈ దీవి పరిపాలనం పలానా తేదీ నాటికి జరుగుతుందని ఆ ప్రకటనలో స్పష్టంగా ఏమీ లేదు. అయితే యీకార్యక్రమం సుమారు ఒక సంవత్సరం వ్యవధిలో పూర్తి అవుతుందని ఉభయ దేశాల అధికార వర్గాలవారు చెబుతున్నారు.

అయితే, కీలకమైన అమెరికా యుద్ధ స్థావరాలున్న రైక్యూ ద్వీప సమూహాన్ని ఎప్పటికి తిరిగి జపాన్‌కు అప్పగిస్తారో, ఆ విషయం మాత్రం యీ ప్రకటనలో ఏమీ లేదు.

అరబ్ ప్రజల పట్ల సంఘీభావం

పశ్చిమ దేశంలో అంతర్జాతీయ సభకై ఏర్పాటు

న్యూఢిల్లీ, నవంబరు 15

ప్రపంచ అభిప్రాయాన్ని అరబ్ ప్రజల న్యాయమైన హక్కులకు అనుకూలంగా ఏర్పరచుటకు అంతర్జాతీయ సమావేశాన్ని పశ్చిమ దేశంలోని ఏదో ఒక రాజధాని నగరంలో వచ్చే జనవరిలో ఏర్పాటు చేస్తామని ఐక్య అరబ్ రిపబ్లిక్ ప్రతినిధి నేడు ఢిల్లీ నగరంలో తెలిపారు.

ప్రతినిధివర్గ నాయకుడు [illegible] విలేకరులతో మాట్లాడుతూ గత 20 సంవత్సరములనుండి ప్రపంచానికి ఇజ్రాయిల్ తప్పుడు అవగాహన కల్పించి తనస్వార్థాలను పొందిందని అన్నారు.

అరబ్ భూభాగాలను ఇజ్రాయిల్ వదలటమే కాకుండా పాలస్తీనాను వదలి అరబ్ ప్రవాసీయులకు రక్షణ ఏర్పాటు కల్పించవలెనని [illegible].

గత జూన్ నెలలో జరిగిన యుద్ధంలో అరబ్ దేశాలు అపజయం పొందుటకు కారణం రక్షణ నాటకం పటిష్టవంతంగా లేకపోవటం కాదనీ, జాన్సన్ కోరికను గౌరవించటం వల్ల కల్గిన పరాభవమని ఆయన అన్నారు.

మరియొక ప్రశ్నకు సమాధానంగా అరబ్ భూభాగాలను తిరిగిపొందే వరకు కొనేంత వరకు 30 మిలియన్ల అరబ్బులు పోరాటం సాగిస్తూనే వుంటారని, ఇజ్రాయిల్‌ను తమ ప్రభుత్వం గుర్తించే సమస్యేలేదని ఆయన అన్నారు.

బెంగాల్ గవర్నర్ చర్యలకు చావన్ సమర్థన

న్యూఢిల్లీ నవంబర్ 16

ఐక్య సంఘటన ప్రభుత్వానికి వ్యతిరేకంగా బెంగాల్‌రాష్ట్ర గవర్నర్ అనుసరిస్తున్న అక్రమ ధోరణులను సమర్థిస్తూ కేంద్రహోం మంత్రి శ్రీ చావన్ నేడు లోక్‌సభలో ఒక ప్రకటన చేశారు.

రాష్ట్ర శాసన సభలో ముఖ్యమంత్రికి మెజారిటీ వున్నదా లేదా పరిశీలిస్తూ వుండటం రాష్ట్ర గవర్నర్ బాధ్యత అని శ్రీ చావన్ అన్నారు. శాసనసభలో ముఖ్యమంత్రికి గల మెజారిటీ విషయమై సందేహాలు వ్యక్తమైతే రాష్ట్ర గవర్నర్ ఆ విషయాన్ని పరిష్కరించుకోవలసి వున్నదని ఆయన చెప్పారు.

శాసనసభను సమావేశపరచే హక్కు అలాగే వాయిదా వేసే హక్కు ఆ రాష్ట్ర గవర్నరుకు కలదని, అయితే శాసనసభను త్వరలో సమావేశపరచి తనకు గల మెజారిటీవిషయంలో పొడసూపిన సందేహాలను తొలగించుకోవలసిందిగా ముఖ్యమంత్రిని కోరవచ్చునని ఆయన అన్నారు. సరిగ్గా ఇదే పశ్చిమబెంగాల్ రాష్ట్ర గవర్నర్ చేశారని హోంమంత్రి శ్రీ చావన్ సమర్థించారు.

బీహార్ గవర్నర్‌గా శ్రీ నిత్యానంద కనుంగో నియామకాన్ని ఉపసంహరించే సమస్యలేదని శ్రీ చావన్ మొండిగా ప్రకటించారు. బీహార్ ముఖ్యమంత్రితో శ్రీ కనుంగోను గవర్నర్‌గా నియమించే విషయంలో సంప్రదించామని, ఆ చర్చల సమయంలో బీహార్ ముఖ్యమంత్రి ఎన్నడూ అభ్యంతరం చెప్పలేదని అన్నారు.

కొత్త గవర్నర్ పదవీ స్వీకారం చేసినప్పుడు, ఆయనతో సహకరించకుండా, రాజ్యాంగ పరమైన ప్రతిష్టంభన సృష్టించదలచినట్లు ముందుగా హెచ్చరిస్తున్నారని శ్రీచావన్ అన్నారు.

రాష్ట్ర గవర్నర్ల నియామకంలో కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తనపార్టీ ప్రయోజనాల సాధనకు దృష్టిలో వుంచుకొని వ్యవహరిస్తున్నదని స్పష్టంచేస్తూ, అట్టి చర్యలను నిరసించాలనికోరుతూ శ్రీ నాథ్ పాయ్ ప్రతిపాదించిన తీర్మానంపై జరుగుతున్న చర్చలో జోక్యం కలుగజేసుకొని శ్రీ చావన్ పైవిధంగా ప్రకటన చేశారు.

రాష్ట్ర గవర్నర్ల బాధ్యతల వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వ నాయకులు జోక్యం కల్గించుకొనే ప్రశ్నలేదని, రాష్ట్ర గవర్నర్లకు ఆదేశాలిచ్చే అధికారం కేంద్ర ప్రభుత్వానికి లేదని అన్నారు.

నాథ్ పాయ్ తీర్మానం ఓటమి

న్యూఢిల్లీ, నవంబరు 16

కేంద్రంలో అధికారంలోవున్న కాంగ్రెస్ ప్రభుత్వం గవర్నర్ల నియామకాన్ని, తమ పార్టీ ప్రయోజనాలకు అనుగుణంగా ఉపయోగిస్తున్నదని అలాంటి చర్యను ఖండించాలని కోరుతూ ఎస్ పి సభ్యులు శ్రీ నాథ్‌పాయ్ ప్రతిపాదించిన తీర్మానాన్ని నేడు లోక్‌సభ 87-139 ఓట్లతో తిరస్కరించింది.

మండల్ ప్రకటన సందర్భంగా లోక్‌సభలో గందరగోళం

న్యూఢిల్లీ, నవంబరు 16

మొన్న మొన్నటివరకు బీహార్ ఐక్య సంఘటన ప్రభుత్వంలో మంత్రిగా వుండి, ఆ తర్వాత కాంగ్రెస్ నాయకులు చూపిన ఆశలకు లొంగి, ఐక్య సంఘటనను వీడి శోషిత్‌దళ్ అనే కొత్తపార్టీని పెట్టి పదవి వున్నంతకాలం, శాసనసభలోవుండని వారైనే లోక్‌సభ సభ్యునిగా లోక్‌సభలో ప్రవేశించిన మాజీ ఎస్. ఎస్. పి సభ్యుడు శ్రీ బి. పి. మండల్ నేడు లోక్‌సభలో ఒక ప్రకటన చేసేందుకు లేవగానే సభలో గందరగోళం బయలుదేరింది.

ఎస్. ఎస్. పి. నాయకుడు శ్రీ మధులిమాయే నిన్న ప్రసంగిస్తూ చేసిన కొన్ని వ్యాఖ్యలకు శ్రీ మండల్ అభ్యంతరం లేవదీశారు.

తాను లోక్‌సభకు ఎన్నికైనప్పటికీ తాను రాష్ట్ర మంత్రిగా నియమించబడ్డానని మంత్రి పదవికి రాజీనామా ఇచ్చి లోక్‌సభలో ప్రవేశించాలని తాను అభిలషించినప్పటికీ తనను రాష్ట్రంలోనే వుండిపోవలసిందిగా ప్రజలు కోరితే నేనేమి చేయగలను? అని శ్రీ మండల్ అనగానే ప్రతిపక్ష సభ్యులు [illegible], చప్పట్లతో. ఆయన ప్రకటనను "స్వాగతం" వెలిబుచ్చారు.

తన శోషిత్‌దళ్ పార్టీ తరపున, బీహార్ శాసనసభలో మెజారిటీ కలిగివున్నాయని ఆయన ప్రకటించగా, కాంగ్రెస్ సభ్యులు హర్షధ్వానాలు చేసి, చప్పట్లు చరిచారు.

శ్రీ మండల్ అసలింతకూ ఏమి మాట్లాడదలచుకున్నారని పెక్కుమంది ప్రతిపక్ష సభ్యులు ప్రశ్నించారు.

కమ్యూనిస్టు సభ్యులు శ్రీ భోగేంద్ర ఝా (బీహార్) పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవదీస్తూ శ్రీ మండల్ లోక్‌సభ సభ్యుడై వుండి 9 మాసాలపాటు సభకు హాజరు కాకుండా వున్నారేమో తాను తెల్సుకోగోరుతున్నానని అన్నారు.

కమ్యూనిస్టు సభ్యులు శ్రీ యోగేంద్రశర్మ (బీహార్) లేచి, ఒకే సమయంలో ఒకవ్యక్తి అటు లోక్‌సభ సభ్యుడుగానూ, ఇటు రాష్ట్ర శాసనసభ సభ్యునిగానూ ఎంతకాలం ఉండవచ్చునో తెల్సుకోగోరుతున్నానని అన్నారు

స్పీకర్ సమాధానం చెప్పేలోగానే, శ్రీ మండల్ అలా సభలో నిలబడివుండగానే కాంగ్రెస్ సభ్యులు, ప్రతిపక్ష సభ్యులు కేకలు వేసుకుంటూ, బెంచీలు కొట్టటంతో, సభలో గందరగోళం ఏర్పడింది.

హత్యను ఆత్మహత్యగా మార్చిన పోలీసులు

అసిఫాబాదు తాలూకాలో జరిగిన ఉదంతం

హైదరాబాదు, నవంబరు 16

గత సెప్టెంబరు నెల 10వ తేదీన అసిఫాబాదు తాలూకా గుండి గ్రామ సర్పంచ్ శ్రీ మల్యాల ఆశయ్య తన భార్య శ్రీమతి విమలాబాయిని చంపి, ఆత్మహత్య చేసుకుందని తనను తాను తప్పించుకునే యత్నానికి అండగొంది పోలీసులు. కొందరు స్థానిక కాంగ్రెస్ వాదులు సహాయపడుతున్నారు.

పోలీసులు శవ పంచాయితీ చేసినప్పుడు ఏవో రెండుమూడు శరీరం పై చిన్న చిన్న గాయాలు మాత్రమే వున్నాయి.

శవ పరీక్ష చేసిన డాక్టరు కూడా [illegible] అగ్నిప్రమాదం వల్లనే శరీరమంతా కాలి చచ్చిపోయిందని సర్టిఫికెట్ ఇచ్చాడు.

శ్రీమతి విమలాబాయి సోదరుడు ఈ విషయం జిల్లా పోలీసు అధికారికి తెలియజేశారు.

నదీజలాల వివాద పరిష్కారం సాధ్యం

లోక్‌సభలో కేంద్రమంత్రి ఆశాభావం

న్యూఢిల్లీ, నవంబరు 16

గోదావరి, కృష్ణానది జలాల పంపిణీ విషయంలో ఆంధ్ర, మైసూరు, మహారాష్ట్ర మధ్య వివాదాన్ని చర్చల మూలంగా ఒక ఒప్పందానికి తీసుకువచ్చి పరిష్కరించాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఇరిగేషన్ శాఖ మంత్రి డాక్టర్ కె ఎల్. రావు, నేడిక్కడ లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయంలో తెలిపారు. ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులను కలుసుకొన్నారనీ ఈ సమస్య ఒక పరిష్కారానికి వస్తుందని ఆశించడం జరుగుతోందనీ చర్చలు సఫలమైతే రాజ్యాంగ చట్టంలోని నిబంధనలను పరిశీలించటం జరుగుతుందనీ శ్రీ రావు తెలిపారు. ఇప్పటికే ప్రధాని ఆ రాష్ట్రాల ముఖ్యమంత్రులతో రెండు సమావేశాలు జరిపారనీ మూడవది త్వరలో జరుగగలదనీ ఆయన అన్నారు.

చిలకలూరిపేటలో విశాలాంధ్రకు 42 చందాలు

చిలకలూరిపేట, నవంబరు 15

శ్రీయుతులు యం. పిచ్చయ్య, గాత్రం నాగయ్య, మాతేటి వెంకటేశ్వర్లు కరణం నరసింహారావులు ప్రత్యేకమైన కృషి చేసి గుంటూరుజిల్లా చిలకలూరిపేటలో విశాలాంధ్ర పత్రికకు 42 అదనపు చందాలను చేర్పించారు

వీటిలో 7 సంవత్సర చందాలు 12 అర్ధ సంవత్సర చందాలు 23 మూడు మాసాల చందాలు వున్నాయి.

1917-1967

50 సోవియట్ విప్లవ వార్షికోత్సవ సందర్భంలో

సాహిత్య వారోత్సవం

కరీంనగర్ జిల్లా సిరిసిల్లలో 13 వ తేదీవరకు 300 రూపాయల సాహిత్యాన్ని విక్రయించారు. శాసనసభ్యులు శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు ఒక్కరే విలాసాగర్ లోనే రు. 180 సాహిత్యాన్ని అమ్మించారు.

యువజననాయకులు శ్రీ ఆదెపు పెంటయ్య సుమారు రు. 1000 సాహిత్యాన్ని తీసుకుపోయి 13 వ తేదీవరకు రు. 300 సాహిత్యాన్ని అమ్మారు. సిరిసిల్ల బస్ స్టాండ్ వద్ద సాహిత్య వారోత్సవ సంబంధమైన పోస్టర్లు అంటించారు. బ్యానర్లు కట్టారు. ఇక్కడ సాహిత్యం విక్రయించారు. ప్రతిరోజూ అనేక గ్రామాలు తిరిగి సాహిత్యం ప్రజలకు అందించడానికి కృషి చేస్తున్నారు.

నెల్లూరుజిల్లా కావలికి 15 వ తేదీ సాయంత్రం నెల్లూరునుండి సాహిత్యం తీసుకువచ్చారు. వచ్చిన మూడుగంటలలో నాల్గువందల రూపాయల సాహిత్యం విక్రయం జరిగింది. సోవియట్ సైన్సు పుస్తకాలను విద్యార్థులు ఎక్కువగా కొంటున్నారు. నెల్లూరునుండి శ్రీ రామచంద్రయ్య ఈశ్వరరెడ్డి ఇక్కడికి వచ్చారు. ఇక్కడి కార్యదర్శి శ్రీ వి. నరసింహాచార్యులు, వాణీకాలేజీ ప్రిన్సిపాల్ ఆర్. సుందరరావు, గోవిందరావు సాహిత్యాన్ని విక్రయించారు.

గూడూరు విశాలాంధ్ర ఏజెంటు శ్రీ కె. నారాయణ రు. 200 సాహిత్యాన్ని విక్రయించారు, మరో రు. 200 సాహిత్యాన్ని తీసుకు వెళ్ళారు.

ఆంధ్ర ప్రదేశ్ అంతటికీ సోవియట్ పత్రికలకు

చందాదార్లను చేర్పించడానికి సాధికారసంస్థ

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్

1967-68 సంవత్సరపు 'సోవియట్ భూమి' చందాలు చేర్పించటానికి గడువు

చందాలు చేర్పించే ఉద్యమం 1967 నవంబరు 15 వ తేదీ ప్రారంభమై 1968 మార్చి 31 వ తేదీకి ముగుస్తుంది. ఈ గడువు పొడిగించబడదు.

ఈ మధ్యకాలంలో చందా రేట్లు

	సంవత్సర చందా	3 సంవత్సరచందా
సోవియట్ లాండు (ఇంగ్లీషు)	రు. 7—00	రు. 14—00
సోవియట్ భూమి (తెలుగు)	రు. 6—00	రు. 12—00

సంవత్సరము లోపు చందాగానీ, రెండు సంవత్సరముల చందాగానీ, మూడేళ్ళకు మించిన చందాగానీ ఆమోదించబడవు.

చందాలు పునరుద్ధరణకు ప్రత్యేక తగ్గింపు

ఈ ఉద్యమం సాగే సంవత్సరంలో తమ చందాలను పునరుద్ధరించుకొనే వారికి ప్రత్యేక తగ్గింపురేటు అవకాశము కల్పించబడినది. ఈ ఉద్యమము ప్రారంభమయ్యే నాటికి ప్రస్తుత చందా ముగియువారి విషయంలో మాత్రమే ఈ ప్రత్యేక తగ్గింపు సౌకర్యం వస్తుంది. చందాదారులవద్దనుండి ఈనెల నోటీసు అందిన తరువాత ఏజెంట్లు దానిని జతపరచి పంపాలి. ఈ నిబంధనను పాటించని యెడల ఈ ప్రత్యేక తగ్గింపు రేట్లపై పునరుద్ధరించబడు చందాలు ఆమోదింపబడవు.

ఈ తగ్గింపురేట్ల వివరములు

	ఒక సంవత్సరంపు	3 సంవత్సరముల చందా
సోవియట్ లాండు (ఇంగ్లీషు)	రు 6—00	రు 13—00
సోవియట్ భూమి (తెలుగు)	రు 5....00	రు 11—00

చందాదారులకు బహుమతి

ఈ చందాలు చేర్పించే ఉద్యమకాలంలో, డబ్బు చెల్లించినవారికి అక్కడక్కడే 13 పేజీల బహువర్ణపు 1968 వ సంవత్సరము క్యాలెండరు బహూకరించబడును. "సోవియట్ లాండ్", "సోవియట్ భూమి" తదితర భాషలలో కూడా వెలువడును. చందాదారులకు బహుమతిగా ఈ క్యాలెండరు మాత్రమే యివ్వబడుతుంది. "సోవియట్ లాండు" ఆఫీసునుండి వెలువడుచున్న యితర పత్రికల చందాదారులకు ఈ క్యాలెండరు యివ్వబడదు ఈ విషయం గమనించండి.

"సోవియట్‌లాండు" ఆఫీసునుండి వెలువడుచున్న ఇతర పత్రికల చందా వివరాలు

ఈ పత్రికల చందాలు ఒక సంవత్సరానికి మాత్రమే స్వీకరించబడుతాయి. ఈ పత్రికల చందాదారులకు ఈ పత్రికల ప్రచురణ కర్తలనుండిగాని మానుండిగాని ఎలాంటి బహుమతులు పొందరు. ఈ పత్రికలపై మా ఏజెంట్లకు మంచి కమీషన్ అనుమతిస్తాం

చందా వివరాలు

సోవియట్ రెవ్యూ (ఇంగ్లీషు పక్షపత్రిక) రు. 8-00

సోవియట్ రెవ్యూ (తెలుగు, ఇతరభాషలలో) రు 4-00

(తెలుగు, హిందీ, పంజాబీ, మరాఠీ, గుజరాతీ, ఉర్దూ, బెంగాలీ, తమిళం, మళయాళం భాషలలోకూడా ఇవి వెలువడుచున్నవి)

	ఇంగ్లీషు	హిందీ
యూత్ రెవ్యూ సంవత్సరానికి	రు 4-00	రు 4-00
స్పుత్నిక్ జూనియర్ సంవత్సరానికి	రు 5-00	రు 5-00

రష్యన్ లాంగ్వేజ్ మంత్లీ

(అ) ఈ పత్రిక మొదటిసంచికనుండి తెప్పించుకొనగోరు కొత్తచందాదారులకు సంవత్సరానికి రూ. 8/.

(ఆ) పాత చందాదారులు కొత్తసంవత్సరం 1968 చందా కట్టగోరినప్పుడు రూ 4 00

సోవియట్ పనోరమా (ఇంగ్లీషు) వారపత్రిక

సంవత్సరానికి రు 10—00

శాంపిల్ కాపీలు

ఈ పత్రికల శాంపిల్ కాపీలు ప్రస్తుతము మావద్ద లేవు. ఈ పత్రికల ప్రచురణ కర్తలు ఈ శాంపిల్ కాపీలను ఎప్పుడు పంపితే అప్పుడు వాటిని మీకు అందజేస్తాము.

గమనిక: మనియార్డర్ద్వారా డబ్బుచెల్లించి లేక వి. పి.పి. ద్వారా చందాదార్లుగా చేరవచ్చు. సబ్ ఏజెంట్లకు మంచి కమిషన్ ఇవ్వబడుతుంది.

వివరాలకు:

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్

ఏలూరురోడ్ :: విజయవాడ - 2

గుంటూరు, బాపట్ల మెట్ట ప్రాంతాల్లో తీవ్ర వర్షాభావం

పంటలకు నష్టం : పశువులకూ, మనుషులకూ త్రాగేందుకైనా నీరులేని దుస్థితి

(విశాలాంధ్ర విలేకరి)

గుంటూరు, నవంబర్ 15

బాపట్ల, గుంటూరు తాలూకాల్లో వర్షాభావం కారణంగా మొదటి పంటలైన జొన్న వరిగ, మెట్ట జొన్న, మున్నగు పంటలు పూర్తిగా ఎండిపోయినవి వ్యాపార పంటలైన పుగాకు మిరప మున్నగుపంటలు కూడా పండుతాయన్న ఆశ లేకుండా పోతున్నది ప్రజలకు త్రాగే నీటికీ. పశువుల మేతకు కూడా కరువు ఏర్పడి ప్రజలు అలమటించిపోతున్నారు.

బాపట్ల తాలూకా పొన్నూరు సమీపంలోని కావంకోను, కట్రపాడు, కొమ్మూరు, నందిపాడు మొదలైన గ్రామాల్లోను [illegible] పర్చూరు, [illegible] దాసుపల్లె అన్నంభొట్లవారి పాలెం వీర్నపాలెం మొదలైన గ్రామాల్లోను, గుంటూరు తాలూకా ప్రత్తిపాడు, గోగులమూడి, [illegible] గుంటవారి పాలెం, రావిపాడు [illegible] పాలెంలలో ఈ సంవత్సరం వర్షాలు లేనందున మొదటిపంటగా వేసిన వరిగ జొన్న, మెట్ట జొన్న మున్నగు పంటలు పూర్తిగా ఎండిపోయినవి. రెండవ దఫా వేసిన పైరును మిరప మొదలైన వ్యాపార పంటల పరిస్థితి కూడ నమ్మకంలేకుండా వున్నది. మరొక పదిహేను రోజులలో వర్షాలు లేకపోతే ఈ పంటలు కూడ పండే ఆశలేదని రైతులు పేద ప్రజలు తల్లడిల్లిపోతున్నారు. ఈ ప్రాంతాల ప్రజలు వాగునీటిపై ఆధారపడి వ్యవసాయం చేస్తుంటారు. ఈ సంవత్సరం వర్షాలు లేనందున వాగుల్లోను కాలువల్లోను, గుంటల్లోను నీరు ఎండిపోయినవి. [illegible] చెరువుల్లో నీరు కూడ [illegible] వచ్చింది. [illegible] రైతులు తప్పు [illegible] కవీనం [illegible] జరిగి పెట్టిన తప్పన్ను రాబట్టుకోవాలని ఈ గ్రామాల్లో [illegible] వినియోగించ కష్టపడుతున్నారు.

నీటికై ప్రజల అవస్థలు

నీటి కొరకు ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారు. లారీలు, ట్రాక్టర్లు, బండ్లపై నీళ్ళు 2 3 మైళ్ళ దూరంనుండి కొనుక్కొని వచ్చి పొదుపుగా వాడుకుంటున్నారు.

స్త్రీలు, వృద్ధులు, పిల్లలు సైతం పర్చూరు మున్నగు ప్రాంతాల్లో [illegible] మైళ్ళ దూరం వెళ్ళి మంచినీళ్ళు తెచ్చుకొని అపురూపంగా వాడుకుంటున్నారు

పశువుల మేతకు కరువు

మెట్ట పంటలైన జొన్న. మెట్ట జొన్న మొదలైన పంటలు పూర్తిగా మాడి పశువుల మేతకు కరువు ఏర్పడింది. ప్రత్తిపాడు చుట్టుపక్కల గల గోగులమూడి, [illegible] బాపట్ల తాలూకాలోని కాకుమాను, కట్రపాడు, పర్చూరు మున్నగు గ్రామాల్లో ప్రజల పరిస్థితి మరింత దయనీయంగాను దుఃఖకరంగాను వున్నది. పర్చూరు [illegible] సుమారు 25 [illegible] తవ్వించింది. కాని బాగుపడి కావాలంటే అరగంటకుపైగా తంటాలు పడవలసి వస్తున్నది. ఈ నీరుకూడ వారంరోజులకన్నా సరిపోదు.

ఈనెల 7వ తేదీన పర్చూరు పంచాయతీ వ్యవసాయశాఖ సమితీ సభ్యులు జిల్లాకలెక్టరుకు సత్వర చర్యలు తీసుకోవాలని కోరుతూ మెమొరాండం సమర్పించారు. బాపట్ల పంచాయితీ సమితి ఈ నెల పదకొండవ తేదీన సమావేశం జరిపి బాపట్ల తాలూకాలో 30 గ్రామాల్లో పంటలు ఎండక వర్షాలులేక ప్రజలు అనేక బాధలకు గురవుతున్నారని శిస్తురెమిషన్ ఇచ్చి, బాకీవసూళ్లు నిలపాలని కోరుతూ తీర్మానించింది.

ప్రభుత్వానికి విజ్ఞప్తి

ప్రభుత్వం ఈ ప్రాంతాల్లో ప్రజలు పడుతున్న బాధలను సానుభూతితో పరిశీలించి సత్వర నివారణకు వెంటనే శిస్తురెమిషన్ ప్రకటించాల్సి వుంది.

నీటి కొరత తీర్చుటకుగాను నర్సరావుపేట తాలూకా, కొమ్మాలపాడు ఫిర్కాలోని కెనాల్ వారి పాలెం వద్ద ప్రవహించే నాగార్జునసాగర్ కాల్వను కొత్తపాలెం వరకు (2 మైళ్ళు) అదనంగా త్రవ్వించి పర్చూరు వాగులోనికి సాగర్ నీటిని వదిలితే కనీసం [illegible] గ్రామాల ప్రజలకు నీటి కొరత [illegible] నల్లమడ వాగు నీటిని [illegible] ఏర్పాటు చేయాలి.

గ్రామాల్లో చౌక డిపోలు ఏర్పరచి పేద ప్రజలకు, వ్యవసాయ కూలీలకు చౌక రేట్లకు నిత్యావసరవస్తువులు సరఫరా చేయాలి

పంటలుపోయి పనులులేక అవస్థపడుతున్న వ్యవసాయ కార్మికులు పేద ప్రజలకు పనులు కల్పించుటకై రోడ్లు వేయించుట కాల్వలు త్రవ్వించుట మున్నగు కార్యక్రమాలు చేపట్టుట తక్షణ అవసరం ప్రభుత్వాధికారులు "[illegible]" అనే మాటలతో కాలయాపనకు ప్రయత్నించక తక్షణం ఈ కార్యక్రమాన్ని చేపట్టకపోతే ప్రజలు ఆకలి మంటలతో [illegible] నైతిక బాధ్యత ప్రభుత్వానిదే అవుతుంది.

విశాలాంధ్ర

ఆటోమేషన్

కార్మికుల శ్రమశక్తిని అధికంగా దోపిడీచేసేందుకు పెట్టుబడిదారులవలంబించే పద్ధతులలో ఆధునిక యంత్రాలను ప్రవేశపెట్టటం ఒకటి. ఇప్పుడు మరొక అడుగుముందుకు వెళ్ళి భారత దేశ పెట్టుబడిదారులు, ప్రభుత్వం కార్మికులతో అసలు నిమిత్తమే లేకుండా ఆటోమేషన్ పద్ధతులను ప్రవేశపెట్టజూస్తున్నారు.

ఈ విధంగా నిరుద్యోగులయ్యే కార్మికులకు ప్రత్యామ్నాయ వసతులను కల్పించగలిగితే ఆధునికీకరణకు అభ్యంతరం ఉండదు దశాబ్దాల తరబడి ఉద్యోగాలు చేస్తున్న కార్మికుల పొట్టగొట్టి బజారు పాల్జేస్తున్నందుననే ఆటోమేషన్ పద్ధతికి దేశంలో తీవ్ర వ్యతిరేకత ఏర్పడుతున్నది.

పెట్టుబడిదారీ విధానంలో ఉన్నతస్థాయి నందుకొన్న అమెరికాలో సైతం ఆటోమేషన్ పద్ధతి ఫలితంగా నిరుద్యోగుల సంఖ్య పెరుగుతున్నది. అలాంటి పద్ధతులను భారత దేశంలో ప్రవేశపెట్టడానికి ప్రభుత్వమూ, పెట్టుబడిదారులూ ప్రయత్నించటం కేవలం దారుణం. యల్ ఐ సిలో ఎలక్ట్రానిక్ కంప్యూటర్స్ ప్రవేశం పట్ల ఇదివరకే తీవ్రఆందోళన జరిగింది ఇప్పుడు రైల్వేలలో ఈ ప్రమాదం ఏర్పడ్డది ఇప్పటికే ఆటోమేషన్ ఫలితంగా 13 వేలమంది తొలగించబడ్డారని, 8 వేలమంది ఉద్యోగుల హోదా తగ్గించబడిందని తెలుస్తున్నది.

నిరుద్యోగుల సంఖ్య ఇప్పటికే అపారంగా పెరిగివుంది. ప్రణాళిక బుట్టదాఖలు కావటం. భారీ ప్రాజెక్టులకు స్వస్తి చెప్పటం మొదలైన చర్యల ఫలితంగా ఇంజనీర్లు సాంకేతిక నిపుణులు వేల సంఖ్యలో నిరుద్యోగానికి గురైనారు వీరికితోడు ఆటోమేషన్ ఫలితంగా మరికొన్ని వేల మందిని నిరుద్యోగ రాశికి గురిచేయ చూడటం. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానానికి తార్కాణం మాత్రమే.

కనుకనే ఈ ధోరణికి వ్యతిరేకంగా ఆందోళన చేయవలసిందిగా రైల్వే కార్మిక సమాఖ్య పిలుపిచ్చింది.

పెట్టుబడిదారీ దోపిడి లాభతృష్ణలేని సోషలిస్టు సమాజంలో, ప్రతి ఆధునిక యంత్రమూ మానవుని శ్రమను తగ్గించి విశ్రాంతి కాలాన్ని పెంచి. సమాజాభ్యుదయానికి తోడ్పడుతుంది తద్వ్యతిరేకంగా పెట్టుబడిదారీ సమాజంలో, ఆధునిక యంత్రాల ప్రవేశం. నిరుద్యోగాన్ని పెంచటానికి మాత్రమే తోడ్పడుతుంది

ఆధునిక యంత్రాల ప్రవేశానికి సిద్ధాంత రీత్యా కార్మికవర్గం వ్యతిరేకంకాదు ఆ యంత్రాల సాకుతో తమను నిరుద్యోగం పాల్జేస్తున్న పెట్టుబడిదారీ ఆర్థిక సంబంధాలకు వ్యతిరేకంగా జరుగుతున్న ప్రతిఘటన మాత్రమే ఇది

అత్యాధునిక యంత్రాలన్నిటినీ మానవ శ్రేయస్సుకై వాడుకునే శుభసమయం రావాలనీ సోషలిస్టు వ్యవస్థ ఏర్పడినప్పుడే అది సాధ్యమనే గుర్తింపుతో జరుగుతున్న ఆందోళన ఇది. కనుకనే ప్రజాతంత్ర శక్తులన్నీ ఈ ఆందోళనను బలపరచవలసి ఉంది.

నరరూప రాక్షసులు

వేల టన్నుల పప్పు ధాన్యాలు హౌరా స్టేషన్‌లో వాగన్లలో పడిఉన్నాయి వాటికై ముందుగా ఆర్డరిచ్చిన వ్యాపారస్తులు ఆ పప్పు ధాన్యాలను స్వాధీనం చేసుకో నిరాకరిస్తున్నారు.

పప్పుధాన్యాలు లేక ఒకవైపున ప్రజలు అలమటిస్తున్నారు. మరికొంత కాలం ఆగితే. ప్రజల ఆరాటం ఇంకా పెరిగి. ఎంతధర పెట్టి కొనటానికైనా సిద్ధపడతారనే స్వార్థ దృష్టితో వ్యాపార వర్గాలు కావాలని ఆలస్యం చేస్తున్నాయి

ఇదంతా కేంద్ర ఆహార మంత్రి జగ్‌జీవన్‌రాం లోక్‌సభలో వెల్లడి చేసిన విషయం వ్యాపారస్తులమీద వత్తిడి తెచ్చి. వారిచే పప్పు ధాన్యాలను ఎలా విడుదల చేయించవలెనా అని ప్రభుత్వం యిప్పుడు మీమాంస చేస్తున్నది.

జీవితావసర వస్తువుల వ్యాపారం ప్రైవేటు వర్గాల చేతులలో ఉన్నందున ఇలాంటి వైపరీత్యాలు నిత్యమూ జరుగుతున్నాయి సరకు గోదాములలోనో, వాగన్లలోనో మూలుగుతుంటుంది. ఒక్కొక్కసారి ముక్కి పురుగుపట్టి చెడిపోతూ ఉంటుంది బైట ప్రజలు తిండిలేక మాడుతూఉంటారు. ఐనాసరే తాము ఆశించినలాభాలు వచ్చేటంతవరకూ ప్రైవేటు వ్యాపారవర్గాలు సరుకును విడుదల చేయరు కృత్రిమ క్షామాన్ని కల్పిస్తూ ఉంటారు

దొంగ నిల్వదార్లను లాంతరు స్తంభాలకు ఉరితీయాలని ఒకప్పుడు నెహ్రూగారు ప్రసంగించిన రోజులున్నాయి. ఆయన వారసులిప్పుడు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న లాభాపేక్షపరులైన వ్యాపారస్తులను ఏమి చేయాలా అని దిక్కులు చూస్తున్నారు.

ప్రభుత్వమే టోకుధాన్య వ్యాపారం నిర్వహించటం. ప్రభుత్వ యంత్రాంగాన్ని ప్రజాక్షేమ దృష్టిగల ఉద్యోగ బృందంతో పునర్వ్యవస్థీకరించటం జరిగితేగాని. ఇలాంటి వైపరీత్యాలు తొలగి ప్రజల అవసరాలు తీరవు

పేరుకు ప్రభుత్వ ఆహార కార్పొరేషన్ ఒకటి ఉంది. కాని ప్రైవేటు వ్యాపారస్తుల మోసాలను అరికట్టగలశక్తి దీనికిలేదు ఈ సంస్థ కార్యకలాపాలను మరింత విస్తరింపచేయాలనే ప్రతిపాదనలను కాంగ్రెసు నాయకత్వం త్రోసిపుచ్చుతున్నది

పోనీ పశ్చిమ బెంగాల్‌వంటి వామపక్ష ప్రభుత్వాలు, తమ రాష్ట్రంలోనైనా టోకు ధాన్య వ్యాపారాన్ని జాతీయం చేద్దామంటే అందుకవసరమైన ధనసహాయాన్ని చేయకుండా కేంద్రం బిగపడుతున్నది. ఆహార సరఫరాలను బిగబట్టటంద్వారా కాంగ్రెసేతర వామపక్షమంత్రివర్గాలపై వత్తిడి తెచ్చే దుష్ట విధానాన్ని కేంద్రం అనుసరిస్తున్నది,

ఈ అన్ని కారణాలవలన దొంగనిల్వదారులు నేడు దేశంలో కృత్రిమ క్షామం కల్పించగలుగుతున్నారు. బెంగాల్ వ్యాపారస్తుల ప్రవర్తన ఇందుకొక తార్కాణం.

మతవాద, మితవాద శక్తుల విజృంభణకు అవకాశమిస్తున్న ప్రాంతీయ అసమాన విప్లవద్ధి

(నిన్నటి తరువాయి)

వివిధ రాష్ట్రాలు ఆర్జించుతున్న విదేశీద్రవ్యం ఆయారాష్ట్రాలకుతిరిగి కేటాయించుతున్న విదేశీద్రవ్యం విషయంలో కూడా చాలా అన్యాయం జరుగుతోంది. పారిశ్రామికంగా వెనుకబడిన రాష్ట్రాలకు నూతన పరిశ్రమల స్థాపన నిమిత్తంగాని, లేక అత్యవసర ముడిసరకుల దిగుమతి నిమిత్తంగాని తగు విదేశీ ద్రవ్యాన్ని కేటాయించకుండా పారిశ్రామికంగా ముందున్న రాష్ట్రాలకే యించుమించు అంతా అర్పించడం జరుగుతూంది.

ఎక్కడ ఎక్కువ పరిశ్రమలుంటే అక్కడే విదేశీ మారకద్రవ్యం అవసరాలు ఎక్కువ వుంటాయి కనుక అక్కడికే ఎక్కువ కేటాయించాలి అన్న వాదాన్ని మాత్రమే పరిగణనలోకి తీసుకుంటే మరి వెనుకబడిన రాష్ట్రాల గతేంగాను? ఆ రాష్ట్రాలకు ఎప్పుడూ కష్టం కేనా?

అంతేగాదు. ఏ రాష్ట్రం ఎంత విదేశీ ద్రవ్యాన్ని ఆర్జిస్తున్నదో దానినైనా దృష్టిలో పెట్టుకొని ఈ కేటాయింపు జరపాలి

విదేశీ మారకం కేటాయింపులో అన్యాయం

కాని ఈ విషయంలోకూడా కాంగ్రెసు ప్రభుత్వం సరియైన విధానం అవలంబించలేదు.

1965-66లో దేశం మొత్తంమీద సంపాదించినది. 583 కోట్ల 40 లక్షలు విదేశీ ద్రవ్యార్జనలో మొదటిస్థానం పశ్చిమబెంగాల్‌ది ఆతరువాత స్థానం కేరళ, అస్సాం, మద్రాసు, మహారాష్ట్ర ఆంధ్రప్రదేశ్ వరుస స్థానాలలో ఉంటాయి మిగిలిన రాష్ట్రాలు సంపాదించిన విదేశీ ద్రవ్యం స్వల్పం మాత్రం.

ఈ విదేశీ ద్రవ్యాన్ని మహారాష్ట్ర, పశ్చిమబెంగాల్ ఢిల్లీ గుజరాత్, మద్రాసు, ఉత్తరప్రదేశ్ బీహారు రాష్ట్రాలకే ఎక్కువ దఫాలు ఇవటం పరిపాటిగా జరిగిపోతూంది. కాని ఇందులో పశ్చిమబెంగాల్ మినహా మిగిలిన రాష్ట్రాలు సంపాదించుతున్న విదేశీమారక ద్రవ్యం అంతంత మాత్రమే. అదే విధంగా పారిశ్రామిక ముడి సరకులు రబ్బరు. ప్రత్తి మొదలైనవి. వినిమయ సరకులు తేయాకు, కాఫీ, కొబ్బరి, పొగాకు మున్నగు సరకులద్వారా అస్సాం, కేరళ మైసూరు మున్నగు రాష్ట్రాలు సంపాదించే విదేశీ ద్రవ్యాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి పొందిన రాష్ట్రాలు కాజేస్తున్నాయి

ఇదే విధంగా అత్యవసర సరకుల కేటాయింపులో కూడా వెనుకబడిన ప్రాంతాలను కడపంక్తిగా చూచే బెడుతున్నారు. ఉదాహరణకు ఉక్కు, ఇనుము కేటాయింపుల సంగతి చూస్తే ఈ విషయం బోధపడుతుంది (వివరాలు నిన్న యిచ్చాం.)

అభివృద్ధి పొందిన రాష్ట్రాలకు మార్కెట్లు వెనుకబడిన ప్రాంతాలే!

అభివృద్ధిపొందిన రాష్ట్రాలు తమ రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే సరకు నంతా తామే వినిమయం చేసుకోలేవు. పారిశ్రామికంగా వెనుకబడిన ప్రాంతాలలోనే ఎక్కువ సరకువిడుదలచేసుకోగలవు అయితే దేశం విశాలమైనదైనా ఆర్థిక పురోభివృద్ధి తక్కువ అవడంవలన, పేదరికంలో నేవలనపడి వుండటం మన దేశప్రజల కొనుగోలు శక్తి అభివృద్ధి కాలేదు. అందుకే మనదేశంలో నెలకొల్పబడిన ఆధునిక పరిశ్రమలకు తగినంత మార్కెట్ మన దేశంలో ఇంకా అభివృద్ధి చెందలేదు బొంబాయి యూనివర్సిటీకి చెందిన డాక్టర్ ఆర్ హెచ్ పాటిల్ చేసిన అధ్యయనాన్నిబట్టి తూర్పు దేశాలలోని వర్ధమాన దేశాలన్నింటికి భారతదేశం పెద్దది అయినప్పటికీ భారతదేశంలో మార్కెట్లు. ఆ దేశంలోని పరిశ్రమల గరిష్ఠ ఉత్పత్తి ప్రమాణాలను అందుకోటానికి తగినవిధంగా అభివృద్ధి లేదు.

1975-76 నాటికి మన దేశంలో 3 లక్షల స్కూటర్లు, 1 లక్ష కార్లు 2 లక్షల జీపులు, ఇతర మోటారు వాహనాలు అవసరమౌతాయని అంచనా. అయితే వీటిని లాభసాటిగా ఉత్పత్తి చేయాలంటే సంవత్సరానికి కనీసం 7 లక్షల స్కూటర్లు 10 లక్షల కారు పదిలక్షల మోటారు వాహనాలు ఉత్పత్తిచేయాలి ఇంత పెద్దయెత్తున తయారు చేసినప్పుడే అవి గిట్టుబాటు అవుతాయి కాని మన మార్కెట్లు అంత అభివృద్ధి చెందలేదు

1970-71 నాటికి మన దేశంలో 60 వేల ట్రాక్టర్లు అవసరము అంతా కాని ట్రాక్టర్ల ఫ్యాక్టరీ సంవత్సరానికి కనీసం 90 వేల ట్రాక్టర్లనైనా తయారు చేస్తే తప్ప లాభసాటిగా ఉండదు.

మన దేశంలో ప్రజల కొనుగోలు శక్తి తగినంత పెరగని కారణంగా మార్కెట్లు వికసించక పోవడం ఆ కారణం వలన పరిశ్రమల ఉత్పత్తి లాభసాటిగా ఉండే స్థాయి నందుకోలేక పోవడం జరుగుతూంది.

పత్తి బట్టలు ఉత్పత్తి, వినిమయం

	1965 లో 10 లక్షలమీటర్లలో	
రాష్ట్రాలు	ఉత్పత్తి	వినిమయం
ఆంధ్రా	34.3	570
అస్సాం	—	196
బీహారు	1.6	748
గుజరాత్	1377.6	333
జమ్మూకాశ్మీర్	—	55
కేరళ	19.1	274
మధ్యప్రదేశ్	330.2	521
మద్రాసు	151.9	523
మహారాష్ట్ర	1565.4	644
మైసూరు	94.4	330
ఒరిస్సా	35.8	231
పంజాబ్	76.2	333
రాజస్థాన్	68.4	333
ఉత్తరప్రదేశ్	328.1	1183
పశ్చిమబెంగాల్	243.[illegible]	572

అందుచే అభివృద్ధి పొందిన రాష్ట్రాలలో పరిశ్రమలు కూడా లాభసాటిగా నడవాలంటే వెనుకబడిన రాష్ట్రాలలో ప్రజల కొనుగోలు శక్తి పెరగాలి అంటే వెనుకబడిన రాష్ట్రాలు కూడా ఆర్థిక పారిశ్రామికాభివృద్ధి పొందితే తప్ప ముందున్న రాష్ట్రాలుకూడా ఒక పరిమితిని మించి అభివృద్ధి చెందలేవన్నమాట

పోనీ ఈ సరకులను విదేశాలకు ఎగుమతి చేయవచ్చును గదా అంటే విదేశీ మార్కెట్లలో పోటీ చేసేటంత నాణ్యం కిఫాయితీ ధర మన సరకులకు లేదు. నాణ్యమైన విదేశీ సరకులను మనదేశం తెచ్చి చౌకగా అమ్మడానికి వీలుంది. కాని ఆవిధంగా చేస్తే మన పరిశ్రమలు ఎన్నటికీ అభివృద్ధి చెందవు. బ్రిటిషు పరిపాలనాకాలంలో ఇంగ్లండు సరకులకు మనదేశాన్ని మార్కెట్టుచేసి దోపిడీ చేయబట్టే మన పరిశ్రమలు తలెత్తలేదు. అందుచేత నేడు దేశీయ పరిశ్రమల సరకులు విదేశీసరకులంత నాణ్యం కాకపోయినా ఎక్కువ [illegible]. టారిఫ్‌లద్వారా విదేశీ సరకులను అరికట్టి దేశీయ పరిశ్రమలను రక్షించుకోవడం జరుగుతూంది, మన సరకుల ధరలు ఎక్కువ కిట్టినా మన దేశ ప్రయోజనాలకోసం వాటినే వాడుకుంటున్నాము

ఏతావాతా చెప్పవచ్చేదేమంటే, పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన రాష్ట్రాలు తమ సరకుల మార్కెట్లకు వెనుకబడిన రాష్ట్రాలమీదనే ఆధారపడుతున్నాయనీ ఈ రాష్ట్రాలు ఆర్థికంగా అభివృద్ధిచెందకపోతే ఇక తమ అభివృద్ధికూడా ఆగిపోతుందనీ గుర్తించాలి.

ఉదాహరణకు గుజరాత్, మహారాష్ట్రలలో బట్టల మిల్లులు తయారుచేసే బట్టలలో నూటికి 60 వంతులు అమ్మేది ఇతర రాష్ట్రాలలోనే.

మందుల పరిశ్రమ మహారాష్ట్ర, బెంగాల్, గుజరాత్‌లలో కేంద్రీకరించబడివుంది. ఇది వరుసగా రు. 48 కోట్లు రు. 12 కోట్లు రు. 10 కోట్లు విలువ మేరకు ఉన్నది. కాని ఈ మందులు ఆ రాష్ట్రాలలోనే విడుదలకావు. యావత్తు దేశంలో వినిమయం జరుగుతుంది. అదే విధంగా ఇంజనీరింగ్ పరిశ్రమ, రసాయనిక పరిశ్రమ బెంగాల్, బొంబాయి, గుజరాత్, మద్రాసులలో ఎక్కువగా కేంద్రీకరింపబడి ఉంది. వనస్పతి, సబ్బులు, అలంకరణ ద్రవ్యాలు బ్రెష్షు, ట్యూబులు, ప్లాస్టిక్ వస్తువులు పాదరక్షలు మున్నగు పరిశ్రమలన్నిటి విషయంలో ఉత్పత్తి చేసే రాష్ట్రాలే వినిమయం చేసుకోలేవు. దేశమంతా వినిమయం కావాలి.

అందుచే అభివృద్ధిపొందిన రాష్ట్రాలు, వెనుకబడిన రాష్ట్రాలమీద ఆధారపడి ఉన్నాయనీ, ఉభయులూ పరస్పరం ఆధారపడి ఉన్నామనీ గుర్తించాలి.

ప్రభుత్వరంగంలో పరిశ్రమలు ముఖ్యంగా భారీ, కీలక పరిశ్రమలు దేశంలోని వివిధ ప్రాంతాలలోను నెలకొల్పి, వెనుకబడిన ప్రాంతాలను శీఘ్రగతిని అభివృద్ధి చేయవలసిన అవసరాన్ని గుర్తించాలి అప్పుడే దేశంలో దారిద్ర్యాన్ని నిరుద్యోగాన్ని పారద్రోలడానికి ప్రజలకొనుగోలు శక్తిని పెంచడానికి సాధ్యమవుతుంది.

పరస్పర వైషమ్యాలకు విద్వేషాలకు మూలం

ఈ ఆర్థిక పారిశ్రామికాభివృద్ధిలో అసమానత్వం ఇలాగే కొనసాగటం దేశానికి విపత్కరం.

అభివృద్ధి పొందిన ప్రాంతాలు లేదా రాష్ట్రాలు వెనుకబడిన రాష్ట్రాలను అభివృద్ధి కానీయకుండా తొక్కి పెడుతున్నాయనే ద్వేషం ప్రబలుతూంది. పలుకుబడి గల్గిన రాష్ట్రాలు వాస్తవానికి కేంద్రంపై ఎక్కువ వత్తిడిని తీసుకొనివచ్చి తమకే ఎక్కువ కేటాయింపులు జరిగేటట్లు చేసుకుంటున్న మాటకూడా వాస్తవం. ఇందువల్ల సరిహద్దు తగవులు. నదీజలాల సంబంధాల విషయంలో తగవులు ఇంకా అనేకం బయలుదేరుతాయి

ఉదాహరణకు ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం ఉక్కు ఫ్యాక్టరీ ఎన్నుకొనటానికి అన్ని విధాలా తగినదని నిపుణులసంఘం నిర్ణయిస్తే దానిని రాకుండా చేయడానికి కేంద్రంలో పలుకుబడి గల్గిన కొందరు చేయవలసినదంతా చేశారు. ఇందువలన ఆంధ్ర ప్రజలు తీవ్ర నిరసన తెలియజేయవలసిన పరిస్థితి 30 మంది తెలుగు బిడ్డలను బలికావలసిన పరిస్థితి ఏర్పడింది ఆ యినప్పటికీ ఆంధ్రకు ఉక్కు ఫ్యాక్టరీ రాలేదు. అసలు నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయితే దేశానికంతకూ ఆహారాన్ని అందించగలదు. కాని ఈ ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా కేంద్రం తీసుకోకపోవడానికి కారణం ఏమిటి? కేంద్రంలో తిష్టవేసిన రాష్ట్రీయ దురభిమానులే. అదే విధంగా రాజమండ్రి రైలు-రోడ్డు వంతెన విషయంలోకూడా చివరికంటా పేచీ పెట్టి ఎట్టకేలకు అంగీకరించారు. రైల్వేమండలం ఏర్పాటుకు కూడా అడుగడుగునా అడ్డంకులు కల్గించారు.

ఆంధ్రపట్ల వివక్ష ప్రదర్శించుతున్నట్లుగానే అనేక యితర రాష్ట్రాల విషయంలో, అనేక విషయాలలో వివక్షలు చూపడం జరుగుతూంది ఇవన్నీ ప్రాంతీయ అసమానత్వాలను కొనసాగించాలనే దురహంకార శక్తుల ధోరణి. విధానాలే

మతవాద, మితవాద శక్తులకు కల్గుతున్న అవకాశం

ప్రభుత్వ స్థాయిలో ఈనాటికీ ఇటువంటి వివక్ష జరుగుతూంటే ఇక ప్రజాజీవితంలో మితవాద మతవాద శక్తులు ఈఅసమానాభివృద్ధిని తమ స్వార్థ ప్రయోజనాలను కాపాడుకోవడంకోసం వినియోగించుకుంటున్నాయి.

పారిశ్రామిక కేంద్రాలైన బొంబాయి అహ్మదాబాదు, కలకత్తా తదితర మహానగరాలకు దేశమంతటినుండీ కార్మికులు మధ్యతరగతి ఉద్యోగులు. వ్యాపారస్తులు ఆకర్షింపబడి అక్కడ ఫ్యాక్టరీల్లో, కార్యాలయాలలో పని చేస్తూ తమ జీవనాన్ని గడుపుతున్నారు,

మహారాష్ట్రలోను, బొంబాయి నగరంలోను ఇటీవల వచ్చిన పారిశ్రామిక మాంద్యం వలనగాని, లేదా భారత ఆర్థిక వ్యవస్థలో మొత్తంగా వచ్చిన తిరోగమన పరిస్థితి వలనగాని మహారాష్ట్ర యువకులలో నిరుద్యోగం హెచ్చింది దీనిని అవకాశంగా తీసుకొని మహారాష్ట్ర యువకులలో దాక్షిణాత్యులపై విద్వేషం రగుల్కొల్పడానికి జనసంఘ్, ఆర్.ఎస్.ఎస్, కాంగ్రెస్ మితవాద అభ్యుదయవిరోధకశక్తులు పూనుకొన్నాయి. సాధారణఎన్నికల సందర్భంలోకృష్ణమీనన్, తదితరవామపక్షఅభ్యర్థులను ఓడించడానికి వీరు పెద్ద యెత్తున జనబలాన్ని, ధన బలాన్ని ప్రయోగించారు. అప్పటినుండే శివసేనను ఒక పెద్దభూతంగా విజృంభించుతూంది.

అభివృద్ధికర ఉద్యమాలకు వేరు పురుగులు

బొంబాయిలో శివసేన వెనుక గుజరాతీ, మరాఠీ పెట్టుబడి దారులందరూ ఉన్నారు. కావలసినంత ద్రవ్యం కుమ్మరిస్తున్నారు. శివసేన నేడు మహారాష్ట్ర - మహారాష్ట్రేతర విద్వేషాలద్వారా కార్మిక, కర్షకుల పోరాటాలను కూడా ధ్వంసం చేయడానికి సాధనగా ఉపయోగపడుతూంది.

కార్మికులలో మహారాష్ట్ర మహారాష్ట్రేతర తత్వం ఉత్తర - దక్షిణ ప్రాంతీయ తత్వాలు రెచ్చగొట్టి కార్మికుల ఐక్యతను దెబ్బతీస్తున్నారు, సమ్మెలను భగ్నం చేస్తున్నారు.

బెంగాల్‌లో ఐక్యసంఘటన ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి బెంగాలీ - బెంగాలీయేతర ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టి కొట్లాటలు సృష్టించుచున్నారు. పంజాబీల వ్యతిరేకంగా కలకత్తాలో జరిగిన కొట్లాట వెనుక వున్నది ఈ విచ్ఛిన్నకశక్తులే.

జాతి విద్వేషాలు వైరుధ్యాలను ఉపయోగించుకొని మతవాద, మితవాద శక్తులు నేడు ఎన్నడూ లేనంతగా సంఘటిత మౌతున్నాయి. ఆ మేరకు అభివృద్ధికర శక్తులను విచ్ఛిన్నం చేయడానికి అభ్యుదయ ఉద్యమాలను చిందరవందర చేయడానికి ప్రయత్నిస్తున్నాయి

నాల్గవ సాధారణ ఎన్నికలలో అత్యధిక రాష్ట్రాలలో కాంగ్రెస్ ఓడిపోయింది కాంగ్రెసేతర ఐక్యసంఘటన ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చాయి. ఈ ఐక్యసంఘటన ప్రభుత్వాలను కూలద్రోయడానికి కాంగ్రెస్ నాయకులు కూడా ఈ ప్రాంతీయ ద్వేషాలను తమ సాధనలుగా వాడుకున్నారు.

తాము, తమ అనుయాయులూ అధికారంలో ఉండటానికి నానా గడ్డి తిని మత విద్వేషాలు ఉన్మాదాన్ని రేకెత్తిస్తున్నారు. ఇటీవల అనేకచోట్ల హిందూ-ముస్లిమ్ కొట్లాటలు జరగడానికి కారణం ఈ దుష్టశక్తులే.

జనసంఘ్ తాము అధికారంలో ఉన్న రాష్ట్రాలలో తమ పదవులను, తమ పలుకుబడిని మతోన్మాదాన్ని వ్యాపింపచేయడానికి వినియోగించుకుంటూంది.

అందుచే దేశానికి నేడు ఈ ప్రాంతీయ విద్వేషాల బెడద వదిలిపోవాలంటే దేశంలో ఈనాటి అవిద్య, దారిద్ర్యం అజ్ఞానం పోగొట్టాలి. అందరికీ ఉద్యోగాలు, తిండి బట్ట, యిల్లు పుష్కలంగా లభ్యమయ్యేట్లు చేయాలి.

వెనుకబడిన ప్రాంతాల ఆర్థిక, పారిశ్రామిక అభివృద్ధికి సత్వర చర్యలు తీసుకోవడం ఒక్కటే దీనికి మార్గం.

— అంకెల వివరాలు ట్రిబ్యూన్ నుండి

వ్యాఖ్యలు-విమర్శలు

కాంగ్రెసు అధ్యక్ష పదవికి సుందోపసుందుల కుస్తీ

కొత్త అధ్యక్షుడుగా ఎవరిని వరించాలన్న తర్జనభర్జనలు కాంగ్రెసునాయకమ్మన్యుల మధ్య కొంతకాలంగా జరుగుతున్నాయి కామరాజును ఆ పదవిలో కొనసాగించాలని యస్. కె. పాటిల్‌వర్గం ప్రారంభంలో ప్రచారం చేసింది. ప్రధాని ఇందిరాగాంధి అందుకు సుముఖం కాదని ఏనాడో తెలిసిపోయింది

నెహ్రూ అనంతరం కేంద్ర ప్రభుత్వాధినేతలను ఎంచుకోవడంలో కామరాజ్ కీలక పాత్ర వహించారు. ఇందిరాగాంధి ప్రధాని కావడానికి సైతం కామరాజ్ తోడ్పాటే ప్రధాన కారణమనడంలో సందేహం లేదు.

ఇందిరాగాంధి ప్రధానిగా వచ్చాక ఆమె చుట్టూ స్తోత్ర పాఠకులు, వందిమాగధులు పరిపూర్ణంగానే చేరారు. ఆమె ప్రధాని మంత్రిత్వానికి కామరాజే పోటీ అన్నట్టుగా జనరల్ ఎన్నికల ముందే వాతావరణం సృష్టించారు. ఎన్నికల ఫలితాలను, రాష్ట్రపతి ఎన్నికలో ప్రధాని అభ్యర్థి గెలుపొందడాన్ని ఆధారంగా చేసుకొని ఈ ప్రచారాన్ని మరింత రెచ్చగొట్టారు. ప్రధానికి ఎవరూ సాటి లేరనీ. మట్టిని బంగారం చేయగల శక్తి సామర్థ్యాలు ఆమె కున్నాయని. మునగచెట్టెక్కించారు.

జబల్‌పూర్ సమావేశంలో అభిప్రాయ సేకరణ పేరుతో వివిధ గ్రూపుల మధ్య మంతనాలు జరిగాయి. ఈ విషయాన్ని ముఖాముఖీ చర్చించే నిజాయితీ అగ్రనాయకులకు లేదు. తాబేదారుల ద్వారా ప్రచారం సాగింది ఏకగ్రీవంగా తన్ను వరించితేనే అధ్యక్షపదవిలో వుంటాననీ. పోటీకి నిలబడనని కామరాజు ఆత్మీయులతో చెప్పారని వదంతులు వినిపించాయి.

ఏ కొండని పోటీ పెట్టినా కామరాజ్ బెదిరి వదిలిపోతుందనే విశ్వాసంతో ప్రధాని తాబేదారులు. మాజీ హోం మంత్రి నందా పేరును ప్రచారంలో పెట్టారు. తన రొట్టె విరిగి నేతిలో పడిందన్న చందంగా గుల్జారీలాల్ నందా ఎగిరి గంతేశారు. కాంగ్రెసు నాయకుల్లో హెచ్చుమంది, ఈ ప్రతిపాదనకు సుముఖులుగా వున్నట్లు ప్రధాని తాబేదార్ల కట్టుకథ జబల్పూర్‌లోనే ప్రారంభమైంది.

కాని ఇల్లలకగానే పండుగకాదు గదా! అలాగే నందా కాంగ్రెసు అధ్యక్షుడు కావడం పశ్చిమ బెంగాల్ కాంగ్రెసు నాయకుడు అతుల్యఘోష్‌కు గిట్టదు ఐక్య సంఘటన మంత్రివర్గాన్ని కూలదోసే మిషతో రాష్ట్ర కాంగ్రెసు జమీనుండి తనను తిలోదకాలిచ్చేందుకు, కాంగ్రెసు కమిటీని రద్దుచేయడంలో నందా పాత్రను ఘోష్ ఎన్నడూ మరచిపోలేదు. ఎగతిట్టుకునేందుకు ఎదురు చూస్తున్నాడు మాజీ రైల్వే మంత్రి యస్. కె. పాటిల్‌ను కాంగ్రెసు అధ్యక్షపదవికి పోటీచేయవలసిందిగా ప్రోత్సహించాడు.

పాటిల్, నందాలు, ఉభయులూ తమ మిత్రుల వాంఛల ప్రకారం అధ్యక్ష పదవికి పోటీ చేయబోతున్నామని ప్రస్తుత అధ్యక్షుడు కామరాజ్‌కు తెలిపారని 15వ తేదీ వార్తలు తెలుపుతున్నాయి. నందా అభ్యర్థిత్వానికి చాల మంది విముఖులుగా వున్నారని ప్రధాని ఇందిరా గాంధీ గాభరా పడుతున్నట్లుకూడా వార్తలు వచ్చాయి.

అందుచేత రాజీబేరాలు తిరిగి ప్రారంభమౌతాయని తెలుస్తోంది. రామ్ సుభగ్‌సింగ్ (తంతి పోస్టల్‌మంత్రి) వంటివారిని ప్రధాని అంగీకరించితే పాటిల్, మురార్జీ వర్గీయులు ఆమోదించుతారని అంటున్నారు.

కాంగ్రెసు అధ్యక్షుని ఎన్నిక ఆ పార్టీ అంతరంగిక వ్యవహారమే కావచ్చు. అధ్యక్షులుగా సూచింపబడుతున్న పేర్లను రాజీ బేరాలను చూస్తే కాంగ్రెసులోని ముఠాలకు రాజకీయ నిజాయితీ పూర్తిగా కొరవడిందని మాత్రం బోధపడుతుంది

మాజీ రైల్వేమంత్రి పాటిల్ దేశీయ గుత్త వ్యాపారులకు, అమెరికన్ సామ్రాజ్యవాదులకు తాబేదారుగా ప్రఖ్యాతి వహించిన పెద్దమనిషి. ఎన్నో కుంభకోణాలను గడచి గట్టెక్కిన రాబందు. ఒక ఉప్పెనలో మారినట్లు గతసారి జనరల్ ఎన్నికల్లో సంయుక్త సోషలిస్టు నాయకుడు జార్జి ఫెర్నాండెజ్ చేతుల్లో పరాజయం పొందాడు. బ్యాంకుల జాతీయకరణను, దశసూత్ర ప్రణాళికను బాహాటంగా వ్యతిరేకించినవ్యక్తి ఇతడు.

మాజీ హోం మంత్రి నందా, గుత్త వ్యాపారి బిర్లాలకు కనుసన్నల్లో మెలిగే వ్యక్తి అని జగమెరిగినది. బెంగాల్‌కాంగ్రెసు మంత్రివర్గంతో 1965లో తగాదాపడి. "తలకాయలెగురుతాయని" బిర్లా బెదిరించినపుడు కేంద్ర హోం మంత్రిగా నందా కలకత్తా పరుగెత్తి బిర్లాను బలపరచి, మంత్రివర్గాన్ని సాష్టాంగం చేయించాడు. మళ్ళీ క్రిందటి నెలలో ఐక్యసంఘటన మంత్రివర్గాన్ని కూలదోసే కుట్రలో బిర్లాబంటుగా వ్యవహరించాడు.

రాంసుభగ్‌సింగ్ రాజకీయంగా పాటిల్ కోవకు చెందినవాడే. పార్లమెంటు కాంగ్రెసు పార్టీ నాయకత్వ ఎన్నికల్లో మురార్జీ కొమ్ము కాశాడు. జబల్పూర్ సమావేశంలో దశసూత్ర కార్యక్రమాన్ని వ్యతిరేకించినవాడే.

కాంగ్రెస్ అధ్యక్ష పదవికి పోటీచేయాలనుకుంటున్న అభ్యర్థులూ, రాజీ అభ్యర్థి కూడా ఒకే రాజకీయ కోవకు చెందినవారు కావడమే విచిత్రం. కాంగ్రెసు నాయకత్వానికి తాము చెప్పే సోషలిజం కబుర్లపై గాని కనీస కార్యక్రమం అమలుగాని ఈ మాత్రం నిజాయితీ లేదని పదవీ వ్యామోహమే ప్రధానమని ఈ తగాదా మరోసారి స్పష్టంగా అర్థమౌతుంది.

నవంబరు 21, 22 తేదీలలో భువనగిరి తాలూకా పార్టీ మహాసభ

భువనగిరి నవంబరు 13

నల్గొండజిల్లా భువనగిరి తాలూకా కమ్యూనిస్టు సమితి సమావేశం రేసుకుంట గ్రామంలో వి కిష్టారెడ్డి అధ్యక్షతన ఇటీవల జరిగింది తొలుత ఆయన పతాకాన్ని ఎగురవేశారు. జెండా ప్రాముఖ్యతపై శ్రీ ఎ. చెన్నారెడ్డి మాట్లాడారు.

ఈనెల నవంబరు 21, 22 తేదీలలో నవమ తాలూకా మహాసభ రాజాపేట గ్రామంలో జరుపుటకు నిర్ణయించారు.

మహాసభ నిర్వహణకు కమిటీని ఏర్పరిచారు.

వ్యవసాయ కార్మిక సంఘానికి 5 వేల సభ్యత్వం చేర్పించి 5 వందల కూలిచందాను హైదరాబాద్ పంపాలని నిర్ణయించారు.

అదే రాత్రి శ్రీ వి. కిష్టారెడ్డి అధ్యక్షతన రష్యన్ అక్టోబరు మహా విప్లవ స్వర్ణోత్సవ బహిరంగసభ జరిగింది. సభలో తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఎ. చెన్నారెడ్డి. తాలూకా రైతుసంఘ కార్యదర్శి శ్రీ కె. వీరారెడ్డి కె. సులోచన మాట్లాడారు.

సభానంతరం బేగంపేట బుర్రకథ దళంతో కథ చెప్పబడినది.

బందరులో ఇస్కస్ శాఖ ప్రారంభం

బందరు, నవంబరు 13

బందరు పుర మందిరంలో సుప్రసిద్ధ దేశ భక్తులు, వైద్య నిపుణులు డాక్టర్ కుప్పా వెంకటరామశాస్త్రి అధ్యక్షతను బందరు పట్టణ ఇస్కస్‌శాఖ (ఇండో - సోవియట్) సాంస్కృతికసంఘం సర్వ సభ్య సమావేశము ఇటీవల జరిగింది. సభను ఆంధ్ర ప్రదేశ్ ఇస్కస్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. రామకోటేశ్వరరావు ప్రారంభించారు. శ్రీ కోకా నారాయణస్వామినాయుడు. శ్రీ సూరపనేని వెంకటేశ్వరరావు. శ్రీ యస్. డి. యల్. నరసింహమూర్తి, శ్రీవాసిలాల గోపాలరాజు భారత సోవియట్ దేశాల సన్నిహిత సంబంధాల గురించి చెప్పారు. వాణిజ్య, వ్యాపారాల రీత్యాఅనేక రకాలుగాసోవియట్ భారతదేశాన్ని సోదరత్వంతో ఆదుకుంటున్న దేశమనీ. అనేక తరాలుగావస్తున్న మిత్రత్వమే నేటి ప్రపంచ శాంతికిమార్గదర్శి కావునని, ఇలాంటిదేశంతో మిత్రత్వంతో ఇస్కస్ శాఖ పని చేయుటకు అనేక అవకాశాలు ఉన్నాయని. భారత దేశంలో యీ శాఖలు పని చేస్తున్న తీరుతెన్నులు గురించి వివరించారు. నిజమైన స్నేహితుడుగా సోవియట్ రష్యా మన భారత దేశము అన్ని రంగాల్లో ముందంజవేసి. దేశపురోభివృద్ధినిసాధించాలని ఆకాంక్షిస్తున్నదని వక్కాణించారు.

తదనంతరము డాక్టర్ కుప్పా వెంకటరామశాస్త్రి అధ్యక్షులుగానూ. శ్రీ కోకా నారాయణస్వామి. శ్రీ సూరపనేని వెంకటేశ్వరరావు. శ్రీ. ఎ. గున్నయ్య శెట్టి. శ్రీ జి. వి. వి. సుబ్బరాయశాస్త్రి ఉపాధ్యక్షులుగా. శ్రీ కుందేటి సుబ్బారావు ప్రధాన కార్యదర్శిగానూ, శ్రీ గోవాతనిరీక్షణ రావు (మున్సిపల్ కౌన్సిలర్). శ్రీ రేకపల్లి రంగారావు. శ్రీ చదలవాడ చంద్రశేఖరరావు సహాయ కార్యదర్శులుగానూ. శ్రీ వాసిలాల గోపాలరాజు, శ్రీ చింతా ఏడుకొండలు, డాక్టరు దాలిపర్తి సుబ్బారావు. డాక్టరు యం. ఎ. పద్మనాభరావు, శ్రీ యార్లగడ్డ జగదీశ్ ప్రసాద్ (బాబు). శ్రీ పేర్ని కృష్ణమూర్తి (మున్సిపల్ కౌన్సిలర్), శ్రీ తియ్యలశెట్టి భద్రాచలపతిరావు.శ్రీ మోటమర్రిశ్రీహరిరావు కార్యనిర్వాహక వర్గంగా ఎన్నుకొనబడినారు. శ్రీ గోపాత నిరీక్షణరావు వందనసమర్పణతో సభ ముగిసింది.

మచిలీపట్నం, నవంబరు 13

బందరు హిందూకాలేజి విద్యార్థి యూనియన్ ఎన్నికలు ఇటీవల జరిగినవి.

ప్రెసిడెంటుగా కె విశ్వేశ్వరరావు; వైస్ ప్రెసిడెంటుగా వేములపల్లి సీతారామయ్య; సెక్రటరీగా ప్రభాకరరావు. జాయింట్ సెక్రటరీగా కె. వి. సుబ్బారావు ఎన్నికైనారు.

కోడిగుడ్లపాడులో వ్యవసాయ కార్మిక సంఘం నిర్మాణం

కోడిగుడ్లపాడు, నవంబరు 13

కడపజిల్లా బద్వేలు తాలూకా, కోడిగుడ్లపాడు గ్రామ కమ్యూనిస్టుపార్టీ సభ్యుల సామూహికసభాసమావేశం శ్రీ ఎదుమలగిరిరెడ్డి అధ్యక్షతన గత నెల 31న జరిగినది. జిల్లా సమితి సభ్యులు శ్రీ జి అబ్దుల్ ఖాదర్ హాజరైనారు.

పెదవడ్లపూడి గ్రామంలో జరిగిన రాష్ట్ర వ్యవసాయ కూలీ మహాసభ ముఖ్య ఉద్దేశ్యాలను నిర్ణయాలను వివరించి, యిక్కడకూడా బలమైన వ్యవసాయ కార్మిక సంఘం నిర్మించి తద్వారా బంజర్లను సాధించుకొనుటకు పోరాటం సాగించాలని, నిరుపేద వర్గాలు సాగించే పోరాటాలను కమ్యూనిస్టు పార్టీ బలపరుస్తుందని అబ్దుల్ ఖాదర్ తెలియజేసినారు అప్పటి కప్పుడే వ్యవసాయ కార్మిక సంఘంలో 25 మంది సభ్యులుగా చేరినారు.

ఆళ్లగడ్డలో శ్మశానం రాస్తాతగదా పైతీర్పు

ఆళ్ళగడ్డ నవంబరు 13

కర్నూలుజిల్లా ఆళ్ళగడ్డలో చాలా సంవత్సరాలుగా శ్మశానానికిపోవు రాస్తాపై 1961వ సంలో శ్రీలక్ష్మీనరసింహా ఆయిల్ కంపెనీ వారు అడ్డుగోడ కట్టడం. వల్ల శవాలు ఆరాస్తాన పోక పట్టణ ప్రజలు నానా ఇబ్బందులకు గురి కావడం జరిగింది. 1961వ సం॥ స్థానిక రెవెన్యూవారు, పట్టణ పంచాయతీవారు అడ్డుగోడను తొలగించారు. దానిపై కంపెనీవారు కోర్టులో దావా వేయటం జరిగింది. ఆళ్ళగడ్డ మున్సిఫ్ కోర్టు ఈనెల 7న పంచాయితీకి అనుకూలంగా తీర్పుయిచ్చింది. పంచాయితీకి అయినఖర్చులు పై కంపెనీవారే భరించాలని కూడా కోర్టు తీర్పులో వుంది. పట్టణ పంచాయతీ తరఫున వకీలు శ్యామారావు వాదించారు.

సత్తెనపల్లి తాలూకా ఎన్.జి.వో సంఘ కార్యవర్గ ఎన్నిక

సత్తెనపల్లి నవంబరు 13

గుంటూరుజిల్లా సత్తెనపల్లితాలూకా ఎన్.జి.వో.అసోసియేషన్ సర్వసభ్యసమావేశం ఈ నెల 9న జిల్లా సంఘ కార్యదర్శి శ్రీ యం. దక్షిణామూర్తి అధ్యక్షతన ఇక్కడ సంఘ కార్యాలయంలో జరిగింది.

ఈ సమావేశంలో నూతన కార్యనిర్వాహక వర్గం ఎన్నికైంది.

అధ్యక్షులుగా శ్రీ ఎ. కొండయ్య, ఉపాధ్యక్షులుగా శ్రీ ఎ యస్. పున్నయ్య, కార్యదర్శిగా శ్రీ గోళ్ళమూడి వసంతరావు, సంయుక్త కార్యదర్శులుగా శ్రీయుతులు కె. పిచ్చయ్య. ఎ. అప్పారావు. సి. హెచ్. శామ్యూల్. కోశాధికారిగా శ్రీ లక్ష్మీనారాయణ. మరో 12 మందితో కార్యవర్గం ఎన్నికైంది.

ఏలూరు మున్సిపల్ ఛైర్మన్‌కు సన్మానం

ఏలూరు, అక్టోబరు 13

ఏలూరు లయన్సు క్లబ్ వారు ఇటీవల ఏలూరు మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైన శ్రీ ఎఫ్. ఇ. బర్దర్‌కు సన్మాన సభ ఏర్పాటు చేశారు.

శ్రీ బర్దర్ లయన్సు క్లబ్ కార్యదర్శి కావడంచేత లయన్సుక్లబ్‌వారు ఈ అభినందన సభను ఏర్పాటుచేయడం జరిగింది.

సభకు లయన్సుక్లబ్ ప్రెసిడెంట్ డా॥ వి. పరాత్పరరావు అధ్యక్షత వహించారు. సభకు మున్సిపల్ వైస్‌ఛైర్మన్ శ్రీ మోతే కృష్ణారావు మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, పురప్రముఖులు హాజరయ్యారు.

ఈ సందర్భంలో సన్మానింపబడిన శ్రీ బర్దర్‌లయన్సు క్లబ్‌కు రు 116/- విరాళాన్ని అందజేశారు. శ్రీ బర్దర్ తనకు జరిగిన సన్మానానికి కృతజ్ఞత తెలుపుతూ, ప్రజావసరాలు తీర్చుటకు పురపాలక సంఘం ద్వారా శక్తివంచన లేకుండా కృషి సల్పుతానని తెలియజేశారు. (వి. వి.)

ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉద్యోగాలు

ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో మొత్తం 1968 మార్చి ఆఖరుకు 1 కోటి 54 లక్షల 60 వేలు. ఇందులో పశ్చిమ బెంగాల్ 22 లక్షల 60 వేలు. మహారాష్ట్ర 22 లక్షలు. ఉత్తరప్రదేశ్ 16 లక్షల 50 వేలు; మద్రాసు 13 లక్షలు; బీహారు 11 లక్షల 80 వేలు; ఆంధ్రప్రదేశ్ 9 లక్షల 90 వేలు. గుజరాత్ 8 లక్షల 40 వేలు; అస్సాం 7 లక్షల 40 వేలు ఢిల్లీ 5 లక్షలు. మిగిలినవి ఇతర రాష్ట్రాలు (నిన్నటి సంచికలో అంకెలలో పొరపాట్లు దొర్లాయి. పాఠకులు గమనింప గోర్తాం.)

రేడియో

శనివారం నవంబరు 18
శక 1889 * కార్తిక 27

విజయవాడ

357.1 మీ. (840 కిలో సై)

ఉదయం 6.00 వందేమాతరం. భక్తిరంజని, ప్రసారవిశేషాలు: 6.10 భక్తిరంజని: 6.40 ఆం. వా 6.45 సూక్తి ముక్తావళి: 6.50 జానపదగేయాలు: 6.55 విరామ సంగీతం: 7.00 తె. వా: 7.15 సంగీత శిక్షణ - సినీ యుగళాలు: 7.30 పాలవెల్లి: 8.00 ఆం వా: 8.15 హిం. వా: 8.30 వాద్య బృందము: 9.00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమం: 1.00 తరుణ భారతి: 1.30 ఆం. వా: 1.40 హిం. వా: 1.50 తె. వా: 2.00 వాతావరణసూచన - ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 స్థానిక ప్రకటనలు: 5.35 లలిత సంగీతం - రంగస్థల గేయాలు: 6.00 ఆం. వా: 6.05 ప్రాం. వా: 6.15 వాద్య బృందం: 6.25 ప్రకటించబడును: 6.30 పంట సీమలు: 7.00 తె. వా: 7.15 హైదరాబాద్ వార్త: 7.30 సంగీత సభ: 7.45 'భర్త తప్పిపోయాడు' - నాటిక: 8.00 కర్ణాటక - కోరిన పాటలు: 8.30 న్యూస్ రీల్: 8.40 లలిత సంగీతం: 8.45 ఢిల్లీ నుండి రిలే: 8.50 విరామ సంగీతము: 9.00 ఆం. వా: 9.15 ఢిల్లీ నుండి రిలే: 9.30 అఖిల భారత సంగీత కార్యక్రమము: 11.00 ఆం. వా: 11.05 జనగణమన - ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - (ఎ)

405.4 మీ. (740 కిలో సై.)

ఉదయం 6.00 వందేమాతరం, మంగళధ్వని - కార్యక్రమ వివరణ: 6.10 భక్తిరంజని: 6.40 ఆం. వా: 6.45 సూక్తి ముక్తావళి: 6.50 వాద్య గోష్ఠి: 7.00 తె. వా: 7.15 సంగీత శిక్షణ: 7.30 గానసుధ: 7.35 సుగమ సంగీత్: 8.00 ఆం. వా: 8.15 హిం. వా: 8.30 విజయవాడ రిలే. 9.00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.00 ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు: 12.25 విరామ సంగీతం: 12.30 కార్మికుల కార్యక్రమం: 1.00 తరుణభారతి యువజనుల కార్యక్రమం: 1.30 ఆం. వా: 1.40 చిత్రసీమ: 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన - చిత్రసీమ: 2.30 ఎస్. ఎస్. శ్రీనివాస్ - వేణువు: 3.30 బాలానందం: 4.00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 స్థానిక ప్రకటనలు: 5.35 వి. రిలే: 6.00 ఆం. వా: 6.05 ప్రాం. వా: 6.15 (ప్రా. వా. ఉర్దూ (హైదరాబాద్ - కడప మాత్రమే) 6.25 ముఖ్య ప్రకటనలు: 6.30 వ్యావసాయిక విషయాలు: 7.00 తె. వా: 7.15 సైనిక దినోత్సవం: 7.30 స్నేహితా స్మృతులు: 7.45 వి. రిలే: 8.00 పరిచయ వృత్తం: 8.10 వాద్య సంగీతం, 8.30 న్యూస్‌రీల్: 8.40 అఖిల భారత పోష్టు అండ్ టెలిగ్రాఫ్ వారోత్సవం: 8.50 చిత్రసీమ: 9.00 ఆం. వా: 9.15 ఢిల్లీ నుండి రిలే: 9.30 అఖిల భారత సంగీత కార్యక్రమం, ఏ.యు. రామచరావు. వేణువు. 11.00 ఆం. వా: 11.05 హిం. వా: 11.10 జనగణమన - ప్రసార సమాప్తి.

కడప

333.3 మీ. (900 కిలో సై)
పొ॥ 5.30 నుండి రాత్రి 10.40 వరకు
శనివారములు మాత్రం
పొ॥ 5.30 నుండి రా॥ 11.10 వరకు

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో సై)
పొ॥ 5.30 నుండి రా॥ 11.10 వరకు

హైదరాబాద్ - (బి)

288 మీ (1060 కిలో సై)

మధ్యాహ్నం: 2.00 చిక్ సే: 2.10 ఉ. వా: 2.20 సుగం సంగీత్ 2.30 అంజాన్ అప్నే-ఖయాల్: 3.00 ప్రసారసమాప్తి

రాత్రి. 8.00 ఎమ్. వి. రావు - సరస్వతి వీణ: 9.00 గజల్. నాట్: 9.15 ఉ. వా: 9.30 ఉర్దూలో కార్యక్రమం: 10.00 జనగణమన - ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలో సై.)

ఉదయం 6.27 వందేమాతరం, మంగళధ్వని: 6.30 నేటి కార్యక్రమ వివరణ: 6.40 ఆం. వా: 6.45 సంగీతామృతం: 7.00 తె. వా: 7.15 సంగీత మంజరి: 7.30 గౌరీ రత్నం - గాత్రం: 8.00 ఆం. వా 8.15 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11.55 ప్రాంతీయ శెయిదిగళ్: 1.00 ఆంగ్లమున: 1.30 ఆం. వా 1.40 హిం. వా 1.50 తె. వా 2.01 ప్రసార సమాప్తి.

(211.3 మీ (1420 కిలో సై)
[పొ॥ 5.30 నుండి 6 05 వరకు]
60.98 మీటర్లపై గూడా)

సాయంత్రము 5.30 అంగ్లం: 6.00 ఆం. వా: 6.05 ప్రాంతీయ శెయిదిగళ్ 6.30 రవముల - సాహిత్య కార్యక్రమం: 6.10 లలిత సంగీతం: 7.00 తె. వా: 7.15 పామాలై: 7.30 చిత్రగానం: 8.00 కోయిటేర్ జానకి - గాత్రం: 8.30 న్యూస్ రీల్: 8.40 విరామ సంగీతం: 8.45 పోష్టు అండ్ టెలిగ్రాఫ్ వారోత్సవం: 9.00 ఆం. వా: 9.15 ఢిల్లీ నుండి రిలే: 9.30 పాశ్చాత్య సంగీతం: 11.00 ఆం. వా: 10.35 జనగణమన - ప్రసార సమాప్తి.

రాష్ట్రంలో ప్రజాసంఘాల నిర్మాణ పటిష్టతకు కమ్యూనిస్టు శాఖా మహాసభల నిర్ణయం

విజయవాడ నవంబరు 15

రాష్ట్రంలో ప్రజాసంఘాల నిర్మాణాన్ని పటిష్టవంతం చేయాలని కమ్యూనిస్టు శాఖల మహాసభలు కార్యక్రమం గైకొన్నాయి తాలూకా, జిల్లా మహాసభలకు కార్యకర్తలు సన్నద్ధం అవుతున్నారు

నల్గొండజిల్లా రామన్నపేట తాలూకా మోత్కూరు గ్రామ శాఖా మహాసభ నవంబరు 1న శ్రీ దోర్నాల వెంకటనారాయణ అధ్యక్షతన జరిగింది. 30 మంది సభ్యులు హాజరయ్యారు. శ్రీ దోర్నాల యాదగిరి (తాలూకా కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి) రాజకీయ నివేదిక యిచ్చారు.

శాఖా కార్యదర్శిగా శ్రీ బయ్యని శేషయ్య సహాయ కార్యదర్శిగా శ్రీ బి సోమాలు ఎన్నికయ్యారు.

నేల్వలపల్లి

నల్లగొండజిల్లా దేవరకొండ తాలూకా నేల్వలపల్లి గ్రామశాఖా మహాసభ ఈనెల 7న జరిగింది: 17 మంది సభ్యులు హాజరయ్యారు

తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ బి రామశర్మ. వి. నారాయణరావులు రాజకీయ రిపోర్టు యిచ్చారు తరువాత శాఖా కార్యదర్శిగా శ్రీ గజ్జల బుచ్చిరాంరెడ్డిని సహాయ కార్యదర్శిగా బి. వీరయ్యను ఎన్నుకున్నారు.

పర్యాల

దేవరకొండ తాలూకా మరియగౌరవరం. పర్యాల గ్రామ శాఖల మహాసభ నవంబరు 8న శ్రీ వి. నరసింహారావు అధ్యక్షతన జరిగింది. శ్రీ ఎల్లా సత్యంరెడ్డి రాజకీయ పరిణామాలను వివరించారు. 9 మందితో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

కార్యదర్శిగా శ్రీ ఆయునగల వెంకట్రాములు. సహాయ కార్యదర్శిగా శ్రీ వి. నర్సింహారావును ఎన్నుకున్నారు.

పర్యాల గ్రామశాఖ కార్యదర్శిగా శ్రీ వారణి చిన్నరాములును ఎన్నుకున్నారు.

యింజమూరు

దేవరకొండతాలూకా యింజమూరు శాఖా మహాసభ శ్రీ నర్సింహం అధ్యక్షతన నవంబరు 9 న జరిగింది.

గ్రామశాఖా నిర్మాణ సమస్యలను చర్చించిన అనంతరం 7 గురు సభ్యులతో కమిటీని ఎన్నుకున్నారు కార్యదర్శిగా శ్రీ కర్నాటి వెంకటయ్య, సహాయ కార్యదర్శిగా శ్రీ భండా నర్సయ్యలు ఎన్నుకొనబడినారు.

మోదుగులపల్లి

దేవరకొండతాలూకా మోదుగులపల్లి, మల్లెపల్లి కిష్టరాయణపల్లి తక్కెళ్ళపల్లి గ్రామ శాఖా మహాసభలు శ్రీ డి. మోహన్‌రెడ్డి అధ్యక్షతన జరిగాయి. శ్రీయుతులు బి రామశర్మ, సత్యంరెడ్డి వి. నారాయణరావు, రాజకీయ పరిస్థితులు, పార్టీ నిర్మాణాన్ని గురించి వివరించారు.

మోదుగులపల్లి శాఖా కార్యదర్శిగా చేపూరు రామయ్య, సహాయ కార్యదర్శిగా శ్రీ లక్ష్మీ నరసింహారెడ్డి ఎన్నుకొనబడినారు మల్లెపల్లి శాఖా కార్యదర్శిగా శ్రీ నారిమళ్ళరాములు సహాయకార్యదర్శిగా రామచంద్ర కిష్టరాయణపల్లి శాఖా కార్యదర్శిగా శ్రీ డి. మోహనరెడ్డి. సహాయకార్యదర్శిగా శ్రీటి నరసింహారావు తక్కెళ్ళపల్లి శాఖా కార్యదర్శిగా శ్రీ గుండ్లపల్లి నరసింహారెడ్డి సహాయ కార్యదర్శిగా వనిరిష్టి రామచంద్రుడు ఎన్నుకొనబడ్డారు.

కామేపల్లి

నల్గొండజిల్లా దేవరకొండతాలూకా కామేపల్లిశాఖ మహాసభ గత నెల 27న శ్రీ బి నారాయణరావు అధ్యక్షతన జరిగింది. 48 మంది సభ్యులు హాజరయ్యారు. తరువాత 11 మందితో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

కార్యదర్శిగా శ్రీ యం. రఘుపతిరావు ఎన్నికయ్యారు.

పోలెపల్లి

దేవరకొండ తాలూకా పోలేపల్లి, గన్నెరపల్లి శాఖా మహాసభలు శ్రీ కె నారాయణరెడ్డి అధ్యక్షతన గత నెల 29న జరిగింది. మొత్తం 79 మంది సభ్యులు హాజరయ్యారు.

కార్యదర్శి నివేదికను చర్చించిన అనంతరం కార్యవర్గం ఎన్నుకోబడింది

పోలెపల్లిశాఖా కార్యదర్శిగా శ్రీ పల్లా వెంకటరెడ్డి. సహాయకార్యదర్శిగా శ్రీ యస్. ముత్తలింగాచారి. గన్నెరపల్లి శాఖా కార్యదర్శిగా శ్రీ పల్లా లక్ష్మారెడ్డి. సహాయ కార్యదర్శిగా శ్రీ ఎల్లా రంగారెడ్డి ఎన్నుకోబడ్డారు.

గుంటపల్లి శాఖా కార్యదర్శిగా శ్రీ బి. రాములు. మైనంపల్లి శాఖా కార్యదర్శిగా శ్రీ మోహనయ్య ఎన్నికయ్యారు.

మూడుదండ్ల

దేవరకొండ తాలూకా మూడుదండ్ల శాఖా సమావేశం గత నెల 30 న జరిగింది. 25 మంది సభ్యులు హాజరయ్యారు 11 మందితో కార్యవర్గం ఎన్నుకోబడింది.

శాఖా కార్యదర్శిగా శ్రీ నారాయణరెడ్డి, సహాయ కార్యదర్శిగా శ్రీపి. చిన్న జంగారెడ్డి ఎన్నుకోబడినారు.

ఈ శాఖా మహాసభలు మేళ్ళచెర్వు గండి తక్షణమే పూడ్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ తీర్మానించాయి.

కేతవీరుని పాడు

కృష్ణాజిల్లా నందిగామ తాలూకా కేతవీరునిపాడు శాఖామహాసభ శ్రీ కె. వెంకయ్య అధ్యక్షతన ఇటీవల జరిగింది. 42 మంది సభ్యులు హాజరయ్యారు.

వివిధ సమస్యలను చర్చించి తీర్మానించిన అనంతరం శాఖాకార్యదర్శిగా శ్రీ గోనెల విశ్వనాథరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు

వడ్లమాను

నూజివీడు తాలూకా వడమాను గ్రామ శాఖా మహాసభ శ్రీ జలసూత్రం వెంకటస్వామి అధ్యక్షతన ఇటీవల జరిగింది 12 మంది సభ్యులు హాజరయ్యారు తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ వలివాని జగన్నాథరావు హాజరై దేశ రాజకీయ, పార్టీ నిర్మాణ ప్రణాళికలను వివరించారు.

శాఖా కార్యదర్శిగా శ్రీ జలసూత్రం రాములు సహాయ కార్యదర్శిగా శ్రీ దాని మేకల కోటయ్యను ఎన్నుకున్నారు.

మొరుసుమల్లి

కృష్ణాజిల్లా మైలవరం సమితిలోని మొరుసుమల్లి గ్రామశాఖ మహాసభ శ్రీ యం. రామబ్రహ్మచారి అధ్యక్షతన జరిగింది

శాఖాకార్యదర్శిగా శ్రీ వి గోపాలరావును ఎన్నుకున్నారు 5 ప్రతులతో విశాలాంధ్ర ఏజన్సీని నెలకొల్పుటకు నిర్ణయించారు.

విజయవాడ 30 వ వార్డు

కృష్ణాజిల్లా విజయవాడ పట్టణంలోని 30 వ వార్డు - కృష్ణలంక శాఖా మహాసభ శ్రీ కె శేషయ్య అధ్యక్షతను జరిగింది. 62 మంది పార్టీసభ్యులు హాజరయ్యారు.

పట్టణ కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ టి వెంకటేశ్వరరావు రాజకీయ పరిస్థితులపై నివేదిక యిచ్చారు

తరువాత వార్డు శాఖా కార్యదర్శి శ్రీ కె. సాంబిరెడ్డి వార్డు పరిస్థితిని, శాఖా కార్యకలాపాలను వివరిస్తూ మాట్లాడారు. శ్రీ కాటగడ్డ రాజగోపాలరావు పార్టీ సందేశమిచ్చారు. అనంతరం 9 మందితో కార్యవర్గం ఎన్నుకున్నారు. పట్టణపార్టీ మహాసభకు 31మంది ప్రతినిధులను ఎన్నుకున్నారు

కావలి

నెల్లూరుజిల్లా కావలి తాలూకా కావలి పట్టణ కమ్యూనిస్టుశాఖ మహాసభ గతనెల 31 న జరిగింది 17 మంది సభ్యులు పాల్గొన్నారు. శ్రీజి హజరతురెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీ వి. వి. నరసింహారావు రాజకీయ నివేదిక యిచ్చారు

కార్యదర్శి నివేదికను చర్చించి ఆమోదించారు. క్రొత్తగా 10 విశాలాంధ్ర చందాలు చేర్పించుటకు నిర్ణయించారు. తరువాత కార్యదర్శిగా శ్రీ ఆర్. సుందరరావును ఎన్నుకున్నారు.

వేటపాలెం

గుంటూరుజిల్లా బాపట్ల తాలూకా వేటపాలెం గ్రామశాఖా మహాసభ ఈ నెల 6వ తేదీన శ్రీ నాయుడు తండారెడ్డి అధ్యక్షతన జరిగింది. తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ మెట్ల వెంకటసుబ్బారావు రాజకీయ నివేదిక యిచ్చారు.

చర్చల అనంతరం శాఖా కార్యదర్శిగా శ్రీ కట్టా గోపాలం. సహాయ కార్యదర్శిగా శ్రీ పింజల వెంకటేశ్వర్లను ఎన్నుకున్నారు.

ఇంకొల్లు

బాపట్ల తాలూకా ఇంకొల్లు గ్రామ శాఖా మహాసభ నవంబరు 9న శ్రీ జి పోలయ్య అధ్యక్షతన జరిగింది. శ్రీ మెట్ల వెంకటసుబ్బారావు రాజకీయ నివేదికను సమర్పించిన అనంతరం వివిధ అంశాలను చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు.

శాఖా కార్యదర్శిగా శ్రీ ముప్పరాజు బసవయ్యను ఎన్నుకున్నారు.

పందిళ్ళ

బాపట్ల తాలూకా పందిళ్ళ గ్రామ కమ్యూనిస్టుశాఖ మహాసభ ఈ నెల 10 వ తేదీన జరిగింది.

తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ మెట్ల వెంకటసుబ్బారావు దేశ రాజకీయ పరిస్థితులను పార్టీ నిర్మాణ సమస్యలను వివరించారు. శాఖా కార్యదర్శి శ్రీ సుబ్రహ్మణ్యం కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. చర్చించి నిర్ణయాలు తీసుకున్న అనంతరం ముగ్గురు సభ్యులతో కమిటీని ఎన్నుకున్నారు. శాఖా కార్యదర్శిగా శ్రీ డి సుబ్రహ్మణ్యంను తిరిగి ఎన్నుకున్నారు.

ఉప్పలపాడు

గుంటూరుజిల్లా ఉప్పలపాడు గ్రామశాఖ మహాసభ గతనెల 29న జరిగింది

శ్రీ బాలినేని సుబ్బారావు అధ్యక్షత వహించారు. శాఖా కార్యదర్శిగా శ్రీ మారెళ్ళ సత్యంను ఎన్నుకున్నారు.

కొమరాజులంక

తూర్పు గోదావరి జిల్లా కొత్తపేట తాలూకా కొమరాజులంక శాఖా మహాసభ శ్రీ బత్తుల వెంకటస్వామి అధ్యక్షతన నవంబరు 3 వ తేదీన జరిగింది. తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ సాధనాల నరసింహమూర్తి కమ్యూనిస్టు పార్టీ నిర్మాణ రాజకీయ పరిస్థితులపై రిపోర్టు ఇచ్చారు. విశాలాంధ్ర పత్రిక కూలిదండు ప్రాముఖ్యతను గురించి శ్రీ సత్యం సుబ్బారావు వివరించారు

తరువాత శ్రీ గుర్రాల సూర్యనారాయణను శాఖా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. విశాలాంధ్ర పత్రికకు చందా కట్టుటకు తీర్మానించి కార్యక్రమం తీసుకొన్నారు కూలిదండు యాత్రకు ఒక ప్రతినిధిని పంపుటకున్నూ 200 రూపాయలు సేకరించుటకున్నూ కార్యక్రమం గైకొన్నారు.

ముంగండ

తూర్పుగోదావరిజిల్లా కొత్తపేటతాలూకా ముంగండ గ్రామశాఖా సమావేశం నవంబరు 3 న డాక్టర్ పరస్వతుల సూర్యనారాయణ అధ్యక్షతన జరిగినది.

తాలూకా సమితి కార్యదర్శి వీరమంట గంగాధరరావు రాజకీయరిపోర్టు యిచ్చారు. తాలూకా కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ కుసుమే చిన వీరాస్వామి కూలిదండు ప్రాముఖ్యతను వివరించారు.

అనంతరం 3 విశాలాంధ్ర ప్రతులు పెంచాలనీ, 50 మందిని వ్యవసాయ కార్మికసంఘ సభ్యులుగా చేర్పించుటకున్నూ మహాజరుపై 200 సంతకాలు సేకరించి ఇద్దరికి తక్కువగాకుండా హైదరాబాద్ కూలిదండుకు ప్రతినిధులను పంపుటకున్నూ నిర్ణయాలు తీసుకున్న అనంతరం శాఖా కార్యదర్శిగా మహమ్మద్ ఇబ్రహీం సహాయ కార్యదర్శిగా శీలం వీరంశెట్టిని ఎన్నుకొన్నారు

యాడికి: కొట్టాలపల్లె

అనంతపురం జిల్లా తాడిపత్రి తాలూకా యాడికి కొట్టాలపల్లె శాఖా మహాసభ ఇటీవల జరిగింది. శ్రీ పి. నారాయణరెడ్డి అధ్యక్షత వహించారు.

శాఖా కార్యదర్శి శ్రీ అశ్వర్థరెడ్డి ప్రవేశపెట్టిన నివేదికను చర్చించి ఆమోదించారు తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పి. వెంగమనాయుడు రాజకీయ నివేదిక యిచ్చారు

తరువాత శాఖా కార్యదర్శిగా శ్రీ అశ్వర్థరెడ్డిని. సహాయ కార్యదర్శిగా శ్రీ పి నారాయణరెడ్డిని. ఎన్నుకున్నారు. ఈ శాఖా సభతో తాలూకాలోని శాఖా మహాసభలు పూర్తి అయినాయి రాత్రికి బహిరంగసభ జరిగింది.

కేశిరెడ్డిపల్లి

వరంగల్‌జిల్లా జనగామతాలూకా కేశిరెడ్డిపల్లి గ్రామశాఖ మహాసభ నవంబరు 1న శ్రీ సుజీసు రావు అధ్యక్షతన జరిగింది జిల్లాసమితి కార్యవర్గసభ్యులు శ్రీ దళ్వా నర్సింహారెడ్డి రాజకీయ, నిర్మాణ నివేదికను యిచ్చారు.

శాఖా కార్యదర్శిగా శ్రీ మజీసుహాబును సహాయకార్యదర్శిగా శ్రీదల్ల నారాయణరెడ్డిని ఎన్నుకున్నారు. తాలూకా మహాసభకు 13 మందిని పంపాలని కూలిదండుకు 13 మందిని పంపాలని, కూలిదండునిధికి 300 రూపాయలు చేర్చాలని నిర్ణయించారు.

పురుషోత్తపట్నం

ఖమ్మంజిల్లా భద్రాచలం తాలూకా పురుషోత్తపట్నం గ్రామ పార్టీ శాఖా మహాసభ నవంబరు 9 న శ్రీ కె బ్రహ్మయ్య అధ్యక్షతన జరిగింది.

శ్రీ పి నాగేశ్వరరావు జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులపై, స్థానిక పార్టీ కర్తవ్యాలపై ఉపన్యసించారు. అనంతరం శ్రీ పేరం రామకృష్ణమూర్తి కార్యదర్శిగా శ్రీ కె బ్రహ్మయ్య సహాయ కార్యదర్శిగా ఎన్నికైనారు

జిల్లా మహాసభకు 1 బస్తా ధాన్యం వసూలు చేయాలని. కూలిదండుకు 1 ప్రతినిధిని పంపాలని నిర్ణయించారు. శ్రీ యం. వెంకట్రావు కూడా హాజరయ్యారు.

భద్రాచలం

భద్రాచలం పట్టణ పార్టీ మహాసభ నవంబరు 4 న శ్రీ పాండరమణయ్య అధ్యక్షతన జరిగింది. 21 మంది సభ్యులు హాజరైనారు.

డివిజన్ పార్టీ కార్యదర్శి శ్రీ పి. నాగేశ్వరరావు రాజకీయ రిపోర్టునిచ్చి పార్టీ నిర్మాణాన్ని పటిష్టం చేయాలని కోరారు. శ్రీ పి. వి. కృష్ణంరాజుకూడా మాట్లాడేరు.

అనంతరం శ్రీ యం. కె నాగేశ్వరరావు కార్యదర్శిగా శ్రీ యం వెంకట్రావు సహాయ కార్యదర్శిగా మరో 5 గురుతో కమిటీ ఏర్పడింది.

జిల్లా మహాసభ భద్రాచలంలో జరపాలని. నిధి వసూలు చేయాలని నిర్ణయించారు. పార్టీపై రిజర్వులైన్న నరకాన్ని రద్దుచేయాలని కోరారు.

గొల్లపూడి

ఖమ్మంజిల్లా మధిరతాలూకా గొల్లపూడి శాఖా మహాసభ ఈనెల 6 వ తేదీన శ్రీ యలమంచిలి గంగాధరరావు అధ్యక్షతన జరిగింది

జిల్లాకమ్యూనిస్టుసమితి సభ్యులు శ్రీ టి గోవిందు రాజకీయ నివేదికను ఇచ్చారు.

శాఖా కార్యదర్శిగా శ్రీ యలమంచిలి గంగాధరరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శాఖాసభ్యుల సంఖ్య 13 మంది

అల్లీనగరం

మధిర తాలూకా అల్లీనగరం గ్రామశాఖ మహాసభ ఈ నెల 9 న జరిగింది. పార్టీ నిర్మాణం వ్యవసాయ కార్మిక రైతు సమస్యలను గురించి సుదీర్ఘంగా చర్చించారు.

శాఖ కార్యదర్శిగా శ్రీ సూర్యదేవర పుల్లయ్యను ఎన్నుకున్నారు.

మోటమర్రి

మధిర తాలూకా మోటమర్రి గ్రామశాఖ మహాసభ శ్రీ మేదా గోపాలకృష్ణయ్య అధ్యక్షతన నవంబరు 10 న జరిగింది

శ్రీటి గోవిందు రాజకీయ నివేదికను సమర్పించిన అనంతరం వివిధ సమస్యలపై తీర్మానాలు చేశారు

శాఖా సభ్యుల సంఖ్య 13 శాఖా కార్యదర్శిగా శ్రీ తుమ్మూరి సత్యం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

పెద్ద బీరవల్లి

మధిర తాలూకా పెద్దబీరవల్లి గ్రామశాఖ మహాసభ శ్రీ యనమద్ది రంగయ్య అధ్యక్షతన జరిగింది.

శ్రీ జి. రామదాసు వివిధ సమస్యలపై రాజకీయ నివేదికను ఇచ్చారు. అనంతరం కూలిదండు తదితర సమస్యలపై తీర్మానాలు చేశారు.

శాఖాకార్యదర్శిగా శ్రీ యనమద్ది రంగయ్యను ఎన్నుకున్నారు శాఖాసభ్యుల సంఖ్య 25/5 గురితో కమిటీని ఎన్నుకున్నారు.

చిన్నబీరవల్లి

మధిరతాలూకా చినబీరవల్లి గ్రామశాఖ మహాసభ నవంబరు 8న శ్రీ పొందు అధ్యక్షతను జరిగింది. ఈ సమావేశానికి కూడా శ్రీ జి. రామదాసు హాజరయ్యారు.

శాఖాసభ్యులసంఖ్య 11. కార్యదర్శిగా శ్రీ పి. పొందును ఎన్నుకున్నారు.

కూలిదండుకు నల్గొండ జిల్లా నుండి 3 వేల శ్రామికుల సమీకరణ

జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ కార్యకర్తల సమావేశం దీక్షా ధారణ

(విశాలాంధ్ర విలేకరి)

నల్గొండ నవంబరు 14

కూలిదండు మహాజరుపై లక్ష సంతకాలు సేకరించాలని శాసనసభ ఎదుట జరిగే కూలిదండు ప్రదర్శనలో పాల్గొనేందుకు 3 వేలమందిని సమీకరించాలని. వ్యవసాయ కార్మిక సంఘ సభ్యత్వం 16 వేలు చేర్పించాలని నల్గొండజిల్లా వ్యవసాయ కార్మిక సంఘ కార్యకర్తల సమావేశం దీక్షాధారణ చేసింది.

నల్గొండ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ కార్యకర్తల సమావేశం ఈ నెల 6వ తేదీన నల్గొండలో జిల్లా సంఘ అధ్యక్షుడు శ్రీ ధర్మభిక్షం అధ్యక్షతన జరిగినది. వివిధ తాలూకాల నుండి 28 మంది సంఘ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈ సమావేశానికి హాజరైన రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ గుజ్జుల యలమందారెడ్డి రాష్ట్రంలో వ్యవసాయ కార్మికుల స్థితిగతులను వారి సమస్యల పరిష్కారానికి సమరశీలోద్యమాలతో పురోగమిస్తున్న ఉద్యమ తీరును వివరించారు హైదరాబాద్ కూలిదండు ప్రాముఖ్యతను తెలియజేస్తూ ఈ జిల్లా నుంచి వేల సంఖ్యలో వ్యవసాయ కూలీలను దండులో కదిలించాలని విజ్ఞప్తి చేశారు.

జిల్లా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ ఆరుట్ల రామచంద్రారెడ్డి జిల్లా రైతుసంఘ కార్యదర్శి శ్రీ కటుకూరి రామచంద్రారెడ్డి సమావేశానికి ప్రత్యేకాహ్వానితులుగా హాజరై తమసందేశాలనిస్తూ, జిల్లావ్యవసాయ కార్మికులు తమ సమస్యల పరిష్కారానికి పటిష్టవంతమైన సంఘటిత శక్తిని అభివృద్ధి చేసుకోవాలని వ్యవసాయకూలీలు తమ కోర్కెల సాధనకు కొనసాగించే పోరాటాలకు జిల్లా కమ్యూనిస్టుపార్టీ, రైతుసంఘమూ అండగా నిలిచి సహకరిస్తవని అనిచెప్పి కార్యకర్తలను ఉత్సాహపరిచారు.

అనంతరం వివిధతాలూకాలనుండి వచ్చిన కార్యకర్తలు ఆయాతాలూకాలలోని వ్యవసాయ కూలీల సమస్యలను, వాటి పరిష్కారానికి సంఘ నిర్మాణానికి ఇప్పటివరకు జరిగిన కృషిని వివరిస్తూ మాట్లాడారు. కార్యకర్తలు చేసిన రిపోర్టుల ద్వారా జిల్లాలోని వివిధ తాలూకాలలో ఇప్పటికి దాదాపు 2000 సభ్యత్వం చేర్పించబడినట్లు: 8000 సభ్యత్వం గ్రామాలలో కార్యకర్తలకు అందజేయబడి చేర్పించుటకు కృషి సాగుతున్నట్లు: వ్యవసాయ కార్మిక సంఘ నిర్మాణావశ్యకతను, కూలిదండు ప్రాముఖ్యతను తెలియజేస్తూ 136 గ్రామాలలో కార్యకర్తల ద్వారా ప్రచారం కొనసాగినట్లు. హైదరాబాద్ కూలిదండులో పాల్గొనుటకు 978 మంది తమ సంసిద్ధతను తెలియజేసినట్లుగా లెక్కలు తేలినవి.

ఆ తరువాత భవిష్యత్ కార్యక్రమాన్ని గురించి అధ్యక్షులు శ్రీ ధర్మభిక్షం మాట్లాడుతూ జిల్లాలో వేలాది ఎకరాల బంజరు భూములను భూమిలేని వ్యవసాయ కార్మికులు సాగుచేస్తున్నారని. ఆభూములను సాగుదారులకు పట్టాలిప్పించడానికి, సాగుకు లాయకైన అడవి బంజర్ల మీదికి వ్యవసాయకూలీలను సమీకరించి సాగు చేయించుటకు, పాలేరు జీతాలను, దినకూలి పెంపుదలకు ఈ సంఘం ప్రధానంగా కేంద్రీకరించి పనిచేయాలని. అందుకు తగు కార్యక్రమాన్ని రూపొందించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

సమస్యలపై చర్చలు జరిగిన అనంతరం హైదరాబాద్ కూలిదండు నాటికి తక్షణ కర్తవ్యాలుగా సమావేశం ఈ క్రింది నిర్ణయాలను తీసుకున్నది.

దీపావళిలోగా జరగబోయే హైదరాబాద్ కూలిదండు నాటికి వ్యవసాయ కార్మికసంఘ ఆశయాలను వాటి సాధనకు కూలిదండు ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేసేందుకు జిల్లాలో 200 గ్రామాలలో కూలిదండు ప్రచారము, 200 గ్రామాలలో దళ్ ప్రచారమును కొనసాగించాలి.

ఇదే కాలంలో జిల్లా మొత్తంలో 16000 సంఘ సభ్యత్వమును చేర్పించి గ్రామ కమిటీలను ఏర్పరచాలి.

డిసెంబరులో అసెంబ్లీముందు జరగబోయే కూలిదండు ప్రదర్శనకు 3000 మందికి తగ్గకుండా సమీకరించాలి.

హైదరాబాద్‌కు కూలిదండు బయలుదేరు నాటికి 1000 రూపాయలు వసూలు చేయాలి. సమావేశం రోజే 500 రూపాయలు కార్యకర్తలకు పంపకం చేయబడినవి.

అసెంబ్లీకి కూలిదండు సమర్పించబోయే విజ్ఞాపనపత్రంపై ఒక లక్ష సంతకాలను సేకరించాలి.

బంజరు భూముల పట్టాలకు సాగుదార్లతో అన్ని గ్రామాల నుండి దరఖాస్తులు పెట్టించాలి.

ఇప్పటివరకు చేర్పించబడిన సంఘ సభ్యత్వం బాబతు రాష్ట్ర కోటా క్రింద రు 28/. ఈ సమావేశంలోనే శ్రీ యల్లమందారెడ్డికి చెల్లించబడినవి.

కందుకూరులో గోసంవర్ధన వారోత్సవం

కందుకూరు, నవంబరు 13

నెల్లూరు జిల్లా కందుకూరులో ఈ నెల 8 వ తేదీన పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యాన జిల్లా వెటర్నరీ ఆఫీసరు పర్యవేక్షణ క్రింద కొండపి దాసు అసిస్టెంటు ప్రజాసంబంధ శాఖాధికారి కృషితో గోసంవర్ధన వారోత్సవం బహువైభవముగా జరిగింది. కందుకూరు స్థానిక కళాశాల ప్రధానాచార్యులు శ్రీ టి. ఎస్. కృష్ణస్వామి అధ్యక్షత వహించారు.

ఈ సభలో గోసంవర్ధన వారోత్సవ ప్రాముఖ్యతనుగురించి తాలూకా రైతుసంఘ నాయకుడు శ్రీ సవరారెడ్డి ప్రసంగించిన అనంతరం ఉత్తమమైన పశువులకు బహుమతులు పంచబడ్డాయి. గేదెలలో మొదటి బహుమతి ఉవిటి నరసింహాము సనమాల నరసింహారావు. ఎనిమాల అంకమ్మకు చెందిన గేదెలకు లభించాయి.

ఆవులలో మొదటి బహుమతి శ్రీయుతుల దివి కోటయ్య, తొట్టెంపూడి తండయ్య, మద్దిపూడి కోటయ్యలకు చెందిన ఆవులు గెలుచుకున్నాయి

పెయ్యలలో మొదటి బహుమతి శ్రీయుతులు తాటికొండ చినకోటయ్య, యం. వెంకటసుబ్బయ్యకు చెందిన పశువులకు లభించాయి.

శ్రీయుతులు కె. లక్ష్మీకాంతయ్య, గుంటి చిన పోలయ్యకు చెందిన పెయ్యలకు ద్వితీయ బహుమతి లభించింది.

మేర మూలంగొ షేక్ కాలేషా. మెండ

(మిగతా 8 వ కాలంలో)

అపరిశుభ్రతకు మారుపేరు గుంటూరు పురవీధులు

మున్సిపల్ కౌన్సిల్‌లో సభ్యుల తీవ్ర విమర్శ

గుంటూరు నవంబరు 18

గుంటూరులో వీధులు చెత్త కుప్పలతోను. మలవిసర్జనలతోను నిండి దుర్గంధ భూయిష్టంగా మారుతున్నాయని. అధికారపార్టీ నగర పారిశుద్ధ్యం ఎడల తగినంత శ్రద్ధ చూపుటలేదని ఈ నెల 8 వ తేదీ సాయంత్రం జరిగిన మున్సిపల్‌కౌన్సిల్ సమావేశంలో అనేకమంది కౌన్సిలర్లు తీవ్రంగా విమర్శించారు.

మున్సిపల్ కౌన్సిల్ సమావేశం ఈ నెల 8 వ తేదీ సాయంత్రం కౌన్సిల్ హాలులో వైస్ ఛైర్మన్ శ్రీ కనక్యాలయం అంకమ్మ నాయుడు అధ్యక్షతను జరిగింది

ప్రతిపక్ష నాయకులు శ్రీ కోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అబ్దుల్ కరీం అను అధికార పార్టీ కౌన్సిలరు జి. టి. రోడ్డుపై "అలంకార్ హోటల్" ఎదురుగా భవనం నిర్మిస్తూ బుద్ధిపూర్వకంగా 5 అడుగుల రోడ్డు స్థలాన్ని ఆక్రమించుకున్నారని కౌన్సిల్ సభ్యుల దృష్టికి తెచ్చారు. శ్రీ అబ్దుల్ కరీం ఆవిధంగా రోడ్డు స్థలాన్ని ఆక్రమించుచుండగా చైర్మన్ శ్రీ చేబ్రోలు హనుమయ్య పరోక్షపు మద్దతు ఇస్తున్నారని కౌన్సిల్ సమావేశాల్లో మాత్రం ఎవరైనా ప్రశ్నిస్తే "మాకు తెలియదు, చర్య తీసుకుంటాము" అని అమాయకత్వంతో నటిస్తూ నంగనాచికబుర్లు చెబుతారని అతి తీవ్రంగా విమర్శించారు. దీనిపై ప్రతిపక్ష సభ్యులు శ్రీ కనపర్తి నాగయ్య, కాంగ్రెస్ కౌన్సిలర్ శ్రీ వై. శివరత్నయ్య మున్నగువారు చైర్మన్ విధానాన్ని అధికార పార్టీ కౌన్సిలర్ దుర్మార్గములను ఖండిస్తూ మాట్లాడారు.

పత్రికలకు అడ్వర్‌టైజ్‌మెంటు బిల్లులు చెల్లించు విషయం చర్చకు వచ్చిన సందర్భంలో శ్రీ కోటవెంకటేశ్వర్లు మున్సిపల్ అధికార్లపాలకవిధానాలను వివరిస్తూ షెడ్యూలున్నప్పటికీ, ఒక ఆంధ్రపత్రిక మున్నగు కొన్ని పత్రికలకు మినహా, తమ అభీష్టకర ధర్మాలను విమర్శిస్తున్నారని కక్షతో విశాలాంధ్ర మున్నగు పత్రికలకు అడ్వర్‌టైజ్‌మెంట్లు ఇచ్చుటలేదని విమర్శించారు.

తమకు అటువంటి దురుద్దేశం లేదని అధ్యక్షులు సమాధానమిస్తూ ఇకముందు వచ్చే అడ్వర్‌టైజ్‌మెంటులను ప్రత్యేకించి విశాలాంధ్ర పత్రికకుకూడ ఇచ్చునట్లు చూస్తామని వాగ్దానం చేశారు.

మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ రాచపూడి సుబ్బారావు రోడ్లపై చెత్తకుప్పలను ఎత్తే బండి 8 నెలల క్రితం చెడిపోతే స్పేరు పార్టులు లేవని మూలపడేసి వుంచారని. చెత్తకుప్పలతో రోడ్డులన్నీ పోతున్నవని ఈ పరిస్థితి బాగుపరచుటకు మున్సిపల్ అధికారులు ఎట్టి జాగ్రత్తలు గైకొంటున్నారని ప్రశ్నించారు.

అధ్యక్షులు శ్రీ కనక్యాలయం అంకమ్మ నాయుడు ఇకముందు జాగ్రత్త చూడాలని అధికార్లకు లాంఛనప్రాయంగా సూచన చేశారు.

ప్రతిపక్షసభ్యులు శ్రీ కె మల్లయ్యలింగం అధికారపార్టీ ధోరణిని తీవ్రంగా ఖండిస్తూ "ఎముకలగూడంగా మారిపోతున్న పట్టణ పరిస్థితిని వివరించారు. పారిశుద్ధ్య రక్షణ కొరకు కార్మికులు ఎంతశ్రద్ధవహించినప్పటికీ పరికరాలు లేనందున ప్రయోజనం వుండుటలేదని అంటూ. వేలరూపాయలు ఖర్చుచేసి మురుగు దొడ్లు నిర్మించినప్పటికీ వాటిని శుభ్రపరచుటకు తగినంతమంది కార్మికులను నియమించనందున మురుగునీరు దుర్గంధ భూయిష్టంగా వుంటున్నాయని అన్నారు. ఆ ప్రాంతాలప్రజలు కాలు మోపుటకుకూడా వీలులేనంతగా దుర్వాసన వస్తున్నదని వివరించారు.

మున్సిపల్ అధికారులు తగినన్ని మరుగుదొడ్లు నిర్మించనందున గాంధీపార్కుముందు కూరగాయలమార్కెట్ వద్ద స్థలాలు ప్రజల మరుగుదొడ్లయ్యాయని వివరించారు.

శ్రీ కనపర్తి నాగయ్య: అధికార పార్టీ నాయకులను వ్యంగ్యంగా విమర్శిస్తూ చైర్మన్ శ్రీ చేబ్రోలు హనుమయ్య శాసన సభ్యులు, ఆర్. టి. ఏ సభ్యులు ఆర్. పోతావులపై ఇంపెక్ట్ యాజమాన్యం మున్నగు తనపూనిక వను తీరికలేక పైన్ను ఇంటికి తెస్తుంటారని వంతపాడేవారు చేస్తున్నారని అన్నారు

ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుల నుండి సర్వశ్రీ అజానుషి క్రింద గాలం విర్యహాణ కొనసాగించి గాలం విశ్వేశ్వరరావు పోటీ చేసి హట్టుగా వారే బాధ్యత వహించునట్లు చేసే పరిస్థితి కొంత దాగునవస్తున్నదని ఆ విధంగా ఏర్పాటు చేయాలని సూచించారు.

(వి. వి.)

ఏలూరు తాలూకా కూలిదండు 150 మైళ్ళ పాదయాత్ర

45 గ్రామాల్లో 1 లక్షా 2 వేల ప్రజలలో విస్తృత ప్రచారం

[విశాలాంధ్ర విలేకరి]

ఏలూరు, నవంబరు 13

ఏలూరు తాలూకాలో ఈ నెల 3 వ తేదీన ప్రారంభించిన కూలిదండు 4 వ తేదీన గాలగూడెం నుండి బయలుదేరి. కొవ్వలి, దోసపాడు, జోగ, పోతునూరు, బోగాపురం గ్రామాల్లో గ్రూపు మీటింగుల ద్వారా ప్రచారంచేస్తూ రాత్రికి గుండుగొలను చేరింది. అక్కడ మువ్వా సోమయ్యగారి అధ్యక్షతన బహిరంగసభ జరుపబడింది.

సభలో శ్రీ నేతల పోతరాజు (తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి) పులవర్తి విజయసారధి (జిల్లావ్యవసాయకార్మిక సంఘ కార్యదర్శి) కొండ్రు సుబ్బారావు (రాష్ట్ర వ్యవసాయ కార్మికసంఘ ఉపాధ్యక్షులు) మాట్లాడారు.

5 వ తేదీన గొమిదేవపల్లి శీతంపేట గండేదారిగూడెం. సూరప్పగూడెం. లక్ష్మీపురం గ్రామాల్లో ప్రచారంచేసి రాత్రికి నాగులపల్లిలో శ్రీ చింతల సత్యంగారి అధ్యక్షతన బహిరంగసభ జరుపబడింది. సభలో శ్రీ పులవర్తి విజయసారధి నేతల పోతరాజు, కొండ్రు సుబ్బారావుగార్లు ప్రసంగించారు.

6 వ తేదీన, మసేవారిగూడెం సంగిగూడెం. పెసుగ్గూడెం. ఉల్లిదింతల పూడి. మలకపల్లి కండ్రిగలలో ప్రచారంచేసి రాత్రికి అగ్రహారంలో శ్రీ చొల్లారి కృష్ణయ్యగారి అధ్యక్షతన బహిరంగసభ జరుపబడింది. సభలో శ్రీ నేతల పోతరాజు కొండ్రు సుబ్బారావు పులవర్తి విజయసారధి గార్లు ప్రసంగించారు.

7 వ తేదీన శ్రీరామవరం. కంఠన గూడెం. అప్పారావుపాలెం. అడుగులగూడెంలో ప్రచారంచేసి రాత్రికి దెందులూరులో శ్రీ సంగంటి కృష్ణయ్యగారి అధ్యక్షతన బహిరంగసభ జరుపబడింది. సభలో శ్రీ నేతల పోతరాజు. కొండ్రు సుబ్బారావు పులవర్తి విజయసారధిగారు. యం. ఎ. యస్. కపర్దిగారు (జిల్లాకమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి) ప్రసంగించారు. సభకు ముందు 1 వ వార్డులో "రష్యా విప్లవ దినోత్సవం సందర్భంగా కొండ్రు సుబ్బారావు గారిచే జెండా ప్రతిష్టాపన గావించబడింది

8 వ తేదీన కొత్తూరు. తాళ్ళగూడెం. కొత్తముప్పర్రు, పాతముప్పర్రు. భాగీరధమ్మ పాకలు, వీరమ్మ కుంట వెంకటాపురంలో ప్రచారంచేసి రాత్రికి శ్రీ పులవర్తి విజయసారధిగారి అధ్యక్షతన పెదపాడు గ్రామంలో బహిరంగ సభ జరుపబడింది. సభలో శ్రీ నేతల పోతరాజుగారు, కొండ్రు సుబ్బారావుగారు. వంకా సత్యంగారు (రాష్ట్ర వ్యవసాయ కార్మికసంఘకార్యదర్శి) ప్రసంగించారు.

9 వ తేదీన నాయుడుగూడెం. పాత పెదపాడు. రాజుపేట, తోటగూడెంలో ప్రచారం చేసి రాత్రికి వసంతవాడలో శ్రీ అడ్డగర్ల రాఘవయ్యగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. సభలో శ్రీ నేతల పోతరాజుగారు, కొండ్రు సుబ్బారావుగారు ప్రసంగించారు. కూలిదండు యాత్ర సందర్భంలో తోటాను. కాఫీ ఏర్పాట్లు చేసినవారికి అభినందనలు తెల్పుతూ యాత్ర ముగించారు. ఈ కూలిదండు శ్రీ కొండ్రు సుబ్బారావు. నేతల పోతరాజు, పులవర్తి విజయసారధిగార్ల నాయకత్వమున శ్రీ కోటి రాములు, దోసగిరి పోతరాజు, కొరపాటి నాగేశ్వరరావు సంబూరి చెంచయ్య, వంబూరి వెంకయ్య, యర్ర దాలరాజు, యం. గంగాధరరావు, మున్న వెంకటేశ్వరరావు, మున్న అచ్యుతరామయ్య జూపుగు ఇస్సాకు భూషణం, సంగంకృష్ణ వెంటా రామమోహనరావు. అంబుజేమూల దళసభ్యులుగాను 45 గ్రామాల్లో 150 మైళ్ళు పాదయాత్ర చేసి. 110 గ్రూపు మీటింగులు జరిపి. 7 బహిరంగ సభలు పెట్టి 1 లక్ష 25 వేలమంది ప్రజలలో ప్రచారం చేయటం జరిగింది. ప్రతిగ్రామం నుండి పై గ్రామం వరకు ప్రజలు కూలిదండును సాగనంపారు.

కూలిదండు యాత్రలో కొండ్రు సుబ్బారావు, పులవర్తి విజయసారధి, నేతల పోతరాజుగారలు బలంగా మకార పెట్టుకొని "చలో హైదరాబాద్," "ఏలూరుతాలూకా కూలిదండు" అనేబేనరు ముందువాగుచున్న వనిపిస్తూ దళసభ్యులంతా జయించారు. దోపిడీదారులంది. హైదరాబాద్ కూలిదండు జయప్రదం కావాలి, రాష్ట్రవ్యవసాయ కార్మికసంఘం వర్ధిల్లాలి, కమ్యూనిస్టుపార్టీ జిందాబాద్. వ్యవసాయ కార్మికులంతా ఐక్యమవ్వాలి. బంజర్లభూముల పట్టాలివ్వాలి. అధికధరలు తగ్గించాలి. గ్రామాల్లో హౌసుసైటులు పెట్టాలి. సాంఘిక అవమానాలను తొలగించాలి. కూలిపట్టం చేయాలి. కోతలలో కనీసకూలి రు. 3.00 లు ఇవ్వాలి అనే నినాదాలు ఇస్తూ ప్రచారంచేస్తూ కూలిదండు సాగిపోతూంటే ప్రజలు ఆప్యాయతతో ఎదురువచ్చి ఆదరించటం జరిగింది.

కూలిదండు ప్రాముఖ్యతను వివరిస్తూ వ్యవసాయ కార్మికుల కోర్కెలను రైతులు బలపర్చాలని. రైతుకోర్కెలను వ్యవసాయ కార్మికులు బలపర్చాలని. వీరిద్దరికి అవినాభావ సంబంధంవున్నది. వ్యవసాయ కార్మికులకు రు 3.00 లు కూలి యివ్వనందువల్ల రైతులకు నష్టంరావటంలేదని. రైతులు ప్రధానంగా తర్వే నష్టం కాంగ్రెసు ప్రభుత్వం అనుసరించే విధానాలవల్ల వస్తుందని లెక్కలతో సహా వివరంగా బహిరంగసభలోను. గ్రూపు మీటింగులలోను వివరిస్తూ అన్ని రాజకీయ పార్టీల యొక్క కోర్కెలను బలపర్చాలని ప్రచారంచేయటం జరిగింది. కాన్పుచొప్ప కొంతమంది రైతులు రు 3.00 కూలియిచ్చే వ్యతిరేకించినా వారితో కూలియిచ్చినందువల్ల నష్టం రావటం లేదు. ప్రధానంగా ప్రభుత్వం ఇరుకుపెట్టడంవలన పరపతి సౌకర్యం, ఎరువులు. నేటి సరుకుల పండించిన ధాన్యానికి సరియైన ధర లేనందున పద్ధతిలో అనుసరించడంవల్ల ఎక్కువ నష్టం వస్తుందని లెక్కలతో వివరంగా చెప్పగా రైతులు వారి న్యాయాన్ని అర్థంచేసుకొని అంగీకరించుట జరిగింది.

కూలిదండు ప్రచార సందర్భంలో కాంగ్రెసు, స్వతంత్ర పార్టీవారు. వారి ప్రధానంగా ఎత్తకపోయినప్పటికీ, కూలిదండు ప్రచారాన్ని అడ్డుకోవాలనే ఉద్దేశ్యంతో కొంతమంది తయారైనారు. అన్నే వెంకటేశ్వరరావు గారి వాకిలి కెదురుగా వున్న గ్రామాల్లో బోధనా పెట్టినప్పటికీ దళంతో కలవరపడ్డారని. ఐతే వంటి అభిప్రాయం యువ్వకులు ఆ తర్వాత రాత్రంతా దండుకునుండుగా కార్యక్రమం సాగింది. కాని వారి ప్రయత్నం విఫలమగుటయేకాక ప్రజాపుష్యము చిద్విన్న ఖల అవమానం సార్థకం చేసుకున్నారు.

(7 వ కాలం తరువాయి)

అంకయ్యకు చెందిన పశువులు ప్రథమ బహుమతి గెలిచాయి పెయ్యదూడల్లో శ్రీయుతులు ద్రోణాదుల రమణయ్య. పెదం దొరయ్య. తన్నీరు చిన నరసింహంగార్లకు సంబంధించిన పశువులు గెలుపొందాయి.

కోడెదూడల్లో శ్రీ గుర్రం వెంకటసుబ్బయ్యకు చెందిన కోడెదూడ ప్రథమ బహుమతి సంపాదించింది.

నదీజలాల సమస్యపై ఆంధ్ర ప్రభుత్వానికి త్వరలో లీగల్ నోటీసు

మహారాష్ట్ర మంత్రి వెల్లడి

నాగపూర్, నవంబరు 16

కృష్ణా-గోదావరి జలాల వివాదానికి సంబంధించి మహారాష్ట్ర ప్రభుత్వం ఆంధ్ర ప్రభుత్వానికి త్వరలో లీగల్ నోటీసు ఇవ్వటానికి నిర్ణయించుకున్నటు మహారాష్ట్ర నీటి పారుదల, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ ఎస్. బి. చావన్ నేడు శాసన సభలో వెల్లడించారు.

నదీ జలాల వివాదంపై ఢిల్లీలో జరిగిన ముఖ్యమంత్రుల సమావేశ తర్వాత కలిగిన ఫలితాలను గురించి, ఆ విషయంలో మహారాష్ట్ర ప్రభుత్వ విధానాన్ని గురించి వివరించవలసిందిగా కోరుతూ కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఎస్. ఎం. పింటో ప్రతిపాదించిన కాల్ ఎటెన్షన్ తీర్మానానికి సమాధానమిస్తూ శ్రీ చావన్ పై విషయాన్ని వెల్లడించారు.

సభ్యులడిగిన అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ, మహారాష్ట్ర ప్రభుత్వం చాలా రోజుల క్రితమే ఆంధ్ర ప్రభుత్వానికి లీగల్ నోటీసు ఇవ్వటానికి నిర్ణయించుకున్నదని, ఈ విషయాన్ని గత శాసనసభ సమావేశంలో ప్రకటించామని, ఐతే ఈ వివాదంలో ప్రధాని జోక్యం తదితర పరిణామాల ఫలితంగా ఈ నిర్ణయం అమలు విషయంలో జాప్యం జరిగిందని మంత్రి శ్రీ చావన్ అన్నారు.

సమస్యను సామరస్య పూర్వకంగా పరిష్కరించటంలో కేంద్ర ప్రభుత్వ అసమర్థతను దృష్టిలో పెట్టుకొని, ఈ విషయంలో సాధ్యమైనంత త్వరలో ఆంధ్ర ప్రభుత్వానికి నోటీసు ఇవ్వటానికి నిర్ణయించుకున్నామని ఆయన పేర్కొన్నారు.

సోవియట్ స్వార్థత్వం, సుందరయ్య ప్రసంగం

కలకత్తా, నవంబరు 15

నక్సల్‌బరీ విప్లవాన్ని మార్క్సిస్టుపార్టీ అణచివేసిందన్న పెకింగ్ రేడియో ప్రసారాలను మార్క్సిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సుందరయ్య నిశితంగా విమర్శిస్తూ భారత శ్రామిక వర్గం చైనా నుండి గానీ మరో ఇతర దేశమ్నుండి గానీ పాఠాలు నేర్చుకొన నక్కరలేదన్నారు.

సోవియట్ అక్టోబర్ విప్లవ స్వర్ణోత్సవాల సందర్భంగా కలకత్తా మైదాన్‌లో బెంగాల్ మార్క్సిస్టుపార్టీ శాఖ యేర్పాటు చేసిన ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ భారతదేశంలో సాంఘిక, ఆర్థిక విప్లవాన్ని తేవడానికి అటుచైనా గానీ, ఇటు సోవియట్ యూనియన్ గానీ భారతదేశం ఆధారపడదని చెప్పారు.

లెనిన్, స్టాలిన్ నాయకత్వాన జరిగిన రష్యావిప్లవం నుండి ప్రజలు నేర్చుకొన్న పాఠాలు స్వార్థపర వర్గాల దోపిడిలేని సోషలిస్టు సమాజ నిర్మాణానికి యెంతగానో దోహదం చేయగలవని అన్నారు.

దేశంలో శ్రామిక ప్రజల రాజ్యం యేర్పడేంతవరకు తాము విశ్రమించబోమని అన్నారు.

సోవియట్ నాయకత్వంపై దుమారం

సోవియట్ నాయకత్వంపై ఆయన దూషణలు ప్రారంభిస్తూ రష్యా విప్లవ వారసత్వం అంతాతమదేనని కొంతమంది నాయకులు అనుకొంటే అది పొరపాటు అవుతుందని హెచ్చరించారు. "స్వార్థపర వర్గాల సహాయకులను" ప్రస్తుతించకుండా యీదేశంలోని కమ్యూనిస్టు ఉద్యమానికి హాని తలపెట్టకుండా వుంటే యీ నాయకులు చాలా మంచి చేసినవారవుతారని అన్నారు.

లెనిన్ నాయకత్వాన నడిచిన కమ్యూనిస్టు ఉద్యమాన్ని విమర్శించిన పార్టీకిచెందిన భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని రష్యా విప్లవ స్వర్ణోత్సవాలలో పాల్గొనవలసిందిగా సోవియట్ నాయకులు ఆహ్వానించడం విచిత్రంగా వుందని అన్నారు.

పశ్చిమ బెంగాల్ పరిస్థితిని ప్రస్తావిస్తూ ఆయన ఐక్య సంఘటన ప్రభుత్వాన్ని కూలద్రోసేందుకు జరిగేకుట్రలను ప్రతిఘటించడానికి, అప్రమత్తులై వుండి త్యాగాలు చేయడానికి రాష్ట్ర ప్రజలు, ప్రత్యేకంగా శ్రామిక వర్గం సన్నద్ధంగా వుండాలని అన్నారు.

నగరంలో నేటి సినిమాలు

దుర్గాకళామందిరం	పుణ్యవతి
అలంకార్	శీసీ మంజిల్
రాజకుమారి	రహస్యం
శేష్ మహల్	ఉపకార్
శ్రీనివాస	దూ కెలాస్
శ్రీ సరస్వతి	గొప్పవారి గోత్రాలు
విజయా	ఆరాధన
మారుతి	అమన్
ఈశ్వరమహల్	ప్రైవేటు మాస్టారు
వినోదా	అగ్గిదొర
రామా	పునర్జన్మ
జైహింద్	శ్రీకృష్ణావతారం
లక్ష్మి	ప్రేమలో ప్రమాదం
నవరంగ్	గోల్డెన్ సిప్లల్
లీలా	సర్కస్ సర్దార్
దుర్గామహల్ (పటమట)	విందు మనసులు

పశ్చిమాసియా సమస్యపై నిర్దిష్ట నిర్ధారణకు

భద్రతా సంఘానికి భారతదేశం నోటీసు

ఐరాస, నవంబరు 15

పశ్చిమాసియా సమస్యపై వచ్చే శుక్రవారం నాటికి భద్రతా సంఘం నిర్దిష్టమైన నిర్ధారణను చేయాలని భారతదేశం భద్రతా సంఘానికి ఒక నోటీసునిస్తూ నేడు తెలియచేసింది.

ఇష్టాగోష్ఠి సంప్రదింపులపై శుక్రవారం వరకూ భద్రతా చర్చలు వాయిదా వేయాలన్న బ్రిటన్ ప్రతిపాదనను భారత ప్రతినిధి శ్రీ పార్థసారథి అంగీకరిస్తూ యీ విషయాన్ని తెలియచేశారు.

భారత ప్రతినిధి శ్రీ పార్థసారథి బ్రిటన్ ప్రతినిధి లార్డ్‌కారడన్ సంప్రదింపులు జరిపారు. సంప్రదింపుల, భద్రతా సంఘంలో యేర్పడిన ప్రతిష్టంభనను పరిష్కారానికి మార్గం కలిగించవచ్చునని తానుఅభిప్రాయ పడుతున్నానని లార్డ్‌కారడన్ వెల్లడించారు.

శ్రీ పార్థసారథి ఇంకా యిలా అన్నారు: "నేను ఆయన్ని ప్రోత్సహించాను. ఆయన ప్రయత్నాలను వత్తిడి చేశాను. సత్వరమే యిది పరిష్కారం కావాలని ఆకాంక్షించాను. పశ్చిమాసియాలోని తీవ్ర పరిస్థితికి సంబంధించి శక్తివంతమైన కార్యాచరణ అనుసరించడానికి భద్రతా సంఘం ఇదివరకే జాప్యం చేసిన విషయం గుర్తించాలి. కాబట్టి శుక్రవారానికి నిర్దిష్ట నిర్ధారణ చేయాలి.

పశ్చిమాసియా సమస్యపై జరిగినచర్చలో అనవసరంగా కాశ్మీరు సమస్యను ప్రస్తావించినందుకు ఇజ్రాయిల్ విదేశాంగ మంత్రి ఇబ్బా భద్రతా సంఘానికి, భారత దేశానికి క్షమాపణ చెప్పారు.

అరబ్-ఇజ్రాయిల్ పరిస్థితిని, భారత్ ఉపఖండంలోని పరిస్థితితో పోల్చాలని తాను అనుకోలేదని, ఉభయుల మధ్య ఒప్పందం కుదరవలసిన అవశ్యకతను గురించి నొక్కి చెప్పానని అన్నారు.

శాశ్వతంగా శాంతి, యేర్పడితే తప్ప, అంగీకృత సరిహద్దులు యేర్పడితే తప్ప తమ సైన్యాలు, జూన్ 5 నుండి స్థావరాలకు వెళ్ళవని అన్నారు.

పశ్చిమాసియా సమస్యపై భద్రతా సంఘంలో యీ రోజు తాము ప్రతిపాదించవలసిన ముసాయిదా తీర్మానాన్ని అర్జెంటీనా, బ్రెజిల్ దేశాలు 48 గంటలపాటు వాయిదా వేసుకొన్నట్లు దక్షిణ అమెరికా దేశాల వర్గాల ద్వారా తెలుస్తున్నదని పి. టి. ఐ. విలేకరి రాఘవన్ వ్రాస్తున్నారు.

లోక్‌సభలో ప్రధాని విదేశ పర్యటనపై ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 16

భారత్‌పట్ల సోవియట్ విధానాల్లో ఎట్టి మార్పురాలేదనీ, తనకు అటువంటి దాఖలాలు ఏవీ కనబడలేదనీ భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ యిటీవల సోవియట్ విప్లవ స్వర్ణోత్సవాల సందర్భంగా జరిపిన సోవియట్ పర్యటనపై నేడు లోక్‌సభలో ప్రసంగిస్తూ చెప్పారు.

ఇందిరాగాంధీ ఇటీవల జరిపిన విదేశ పర్యటనపై లోక్‌సభలో ఒక ప్రకటన చేశారు.

పశ్చిమాసియా సమస్యకు పరిష్కార మార్గం, బలవంతంగా ఆక్రమించిన భూభాగాలను ఖాళీచెయ్యటమేనని తాను, ఐక్య అరబ్బు రిపబ్లిక్ అధ్యక్షుడు నాజర్‌తో జరిపిన సంప్రతింపుల్లో గుర్తించటం జరిగినట్లు ఆమె తెలియజేశారు.

వర్ధమానదేశాలకు, అభివృద్ధి పొందిన దేశాలకు మధ్యగల విస్తారమైన వ్యత్యాసాన్ని తొలగించడానికి అవసరమైన చర్యలను భారత సింహళాలు యితర దేశాలతో కలసి అమలు జరపడానికి, ఉభయ దేశాల మధ్య సహకారాన్ని మరింత ముందుకు తీసుకుపోవటానికి అంగీకారానికి వచ్చినట్లు ప్రధాని తెలియచేశారు.

భారత, సింహళ దేశాల అధికార్లు ఒక సంవత్సరం భారతదేశంలోను, మరో సంవత్సరం సింహళంలోను సంవత్సరానికి ఒకసారి సమావేశం కావటానికి నిర్ణయించడం జరిగిందని కూడా చెప్పారు.

తర్వాత పోలండు, రుమేనియా, బల్గేరియా, యుగోస్లావియా పర్యటనలను గురించి వివరించారు.

భారత్‌కు, పై అన్ని దేశాలకు మధ్య పరస్పర లాభం ప్రాతిపదికపై సంవత్సరాల తరబడిగా నెలకొన్న సహకారందృష్ట్యా పై దేశాలలో పర్యటించడం జరిగిందనీ, భవిష్యత్తులో వాటితో మనకు గల ఆర్థిక సంబంధాలను మరింత పటిష్ఠవంతం చేసుకోడానికి అవకాశాలను పరిశీలించడం జరిగిందనీ అన్నారు.

పై దేశాలలో తన పర్యటన ఫలితంగా, ఆ దేశాల నాయకులతో వ్యక్తిగతంగా చర్చలు జరపడానికి అవకాశం లభించిందనీ, అంతేకాక పరస్పర సద్భావం, అవగాహన నెలకొన్నాయనీ చెప్పారు.

తనకు, తన అనుయాయులకు ఆ దేశాలు చేసిన సత్కారాలకు, ప్రదర్శించిన మైత్రీ భావాలకు ఆమె భారత ప్రభుత్వం తరఫున, వ్యక్తిగతంగాను అభివందనలు తెలియచేశారు.

చర్చకు అవకాశం

ఇటీవల ప్రధాని జరిపిన విదేశీ పర్యటనపై చర్చకు ఒక తేదీని నిర్ణయిస్తానని లోక్‌సభలో స్పీకర్ శ్రీ సంజీవరెడ్డి నేడు తెలియచేశారు.

అదే రోజున తరుచూ సభ్యులు లేవనెత్తుతున్న విదేశాంగ వ్యవహారాలకు చెందిన సమస్యలపైన కూడా చర్చింపవచ్చునని అన్నారు.

ఆహార సమస్యపై అధికార తీర్మానంపైన, ప్రకాశ్ వీరశాస్త్రి కాశ్మీరు పరిస్థితిపై ప్రవేశపెట్టిన తీర్మానంపైన సభలో చర్చ జరుగుతుండగా పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి డాక్టర్ రామ్‌సుభగ్‌సింగ్ ప్రకటించారు.

కృష్ణానదిలో నీరు తగ్గుదల

(1 వ పేజీ తరువాయి)

1968 ఫిబ్రవరి 15 నుండి మే 25 వరకు నీరు యివ్వవచ్చునని భావించబడుతోంది. ఫిబ్రవరి 25 నుండే యీ రెండవ పంటకు నాట్లువేయుట జరుగుతుంది.

ఈ పంట మన రైతాంగానికి కొత్త. ఈ తరుణంలో విడిచిపెట్టే నీటిని రైతాంగం పూర్తిగా వినియోగించుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది.

ఈ తరుణంలో అనుకూలమైన వరి విత్తనం యస్. యస్. ఒ. 16. ఈ విత్తనాలను సమృద్ధిగా సప్లయి చేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్రం కోరింది.

మొదటి పంటకు నీరు సప్లయి, చేస్తున్నందువల్ల అలస్యంగా వేసే ఈ రెండవ పంటకు నీటి సప్లయి దెబ్బతినదు. ఏమైనప్పటికి మొదటి పంటకు నీటి సప్లయి ఒకటి రెండు వారాలు అలస్యం కావచ్చునని కూడా భావించబడుతోంది. నాగార్జున సాగర్ వద్ద నీటి మట్టం 410 అడుగుల వుంది.

తూర్పుగోదావరి జిల్లాలో విద్యార్థి రాజకీయ పాఠశాల

కాకినాడ, నవంబరు 16

తూర్పు గోదావరిజిల్లా విద్యార్థి ఫెడరేషన్ కార్యకర్తల కోసం ఈ నెల 21 నుండి 24 వ తేదీ వరకు కాకినాడలో రాజకీయ పాఠశాల నిర్వహించబడుతోందని తెలియజేస్తూ ఆ పాఠశాలకు జిల్లాలోని విద్యార్థుల అధికసంఖ్యలో హాజరుకావాలని కోరుతూ ప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ పి రాధాకృష్ణ ఒక పత్రికా ప్రకటన చేశారు.

శ్రీయుతులు మోహిత్‌సేన్, విజయకుమార్, పుచ్చల సత్యనారాయణ, అమృత సోమసుందర్ అధ్యాపకులుగా పాఠశాలకు హాజరు కాగలరని ఆయన తెల్పారు.

మార్మగోవా రేవు కార్మికుల సమ్మె విరమణ

పనాజి, నవంబరు 16

గత 16 రోజులుగా మార్మగోవా రేవులో సాగుతున్న సరుకుల ఎత్తే కార్మికుల సమ్మె విరమించబడినట్లు ఎ. ఐ. టి. యు. సి కి అనుబంధించబడిన గోవా డాక్ లేబర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ మోహన్ నాయర్ నేటి సాయంత్రం ఇక్కడ ప్రకటించారు.

కాశ్మీరులో పోలీసు చర్యలపై దర్యాప్తు

జమ్మూ, నవంబర్ 15

ఇటీవల కాశ్మీరులో జరిగిన పండితుల ఆందోళనపై పోలీసులు అత్యాచారాలు చేసినట్లు వచ్చిన ఆరోపణల విచారణకు కేంద్ర గూఢచారి శాఖ అధికారి శ్రీ డి. సి. కోష్లాని రాష్ట్రప్రభుత్వం నియమించింది.

సాధ్యమైనంత తక్కువ కాలంలో కోష్లా ప్రభుత్వానికి తన నివేదికను సమర్పిస్తారని కూడా తెలియవస్తోంది.

శివసేన చర్యలపై శ్రీ చావన్ వైఖరి

లోక్‌సభలో చర్చ

న్యూఢిల్లీ, నవంబరు 15

నేడు లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయంలో "శివసేన" వికృత చర్యల ప్రస్తావన తీవ్ర స్థాయినందుకుంది.

శ్రీ పి. సి. అదిత్యన్ ప్రశ్నకు దేశీయాంగమంత్రి శ్రీ చావన్ సమాధానమిస్తూ బొంబాయిలో నివసించే దక్షిణ దేశస్థులపై "శివసేన" జరుపుతున్న అఘాయిత్యాలపై ఏతూరీలు మాత్రమే వచ్చాయని తప్పదాటు వేశారు. బొంబాయి ప్రభుత్వం జరిపిన విచారణలో ఏ ఒక్క ఘటనలో కూడా శివసేన, దౌర్జన్యానికి పాల్పడినట్లు రుజువు కాలేదని శ్రీ చావన్ తెలిపారు

ఏ ఒక్క వ్యక్తిపై అన్యాయం జరుగకుండా రాష్ట్ర పోలీసులు గట్టి బందోబస్తు చేశారని, మహారాష్ట్ర తరుఫున బొంబాయి ముఖ్యమంత్రి తనకు గట్టిహామీ యిచ్చారని శ్రీ చావన్ తెలిపారు.

ఒరిస్సా తుపాను బాధితులకు కేంద్రం సహాయం

న్యూఢిల్లీ, నవంబరు 16

ఒరిస్సా తుపాను బాధితుల పునరావాసం కొరకు కేంద్ర ప్రభుత్వ వనరుల పరిధిలో చేయగలిగినంత సహాయం చేయగలమని ఉప ప్రధాని శ్రీ మురార్జీదేశాయ్ నేడు లోక్‌సభలో చెప్పారు.

శ్రీ యస్. యన్. ద్వివేది లేవనెత్తిన చర్చకు సమాధానమిస్తూ, పునరావాస కార్యక్రమానికి 1 కోటి 75 లక్షలు అవసరమని అంచనావేయబడిందని శ్రీ దేశాయ్ చెప్పారు. ఇంకా వ్యయం అధిగమించిందే మనం అనలేం అని అన్నారు

శ్రీ ద్వివేది తదితర ఒరిస్సా సభ్యులు తుపానుకు గురిఅయిన ప్రజల బాధలను వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అభ్యర్థన మేరకు కేంద్రం ప్రత్యేక సహాయం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

మహారాష్ట్రలో గ్రామీణ విద్యుదీకరణ కార్యక్రమాల స్తంభన: నిధులకొరత పర్యవసానం

నాగపూర్, నవంబరు 16

బడ్జెట్ అంచనాలలో తక్కువ మొత్తాలను కేటాయించిన ఫలితంగా మహారాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు తలపెట్టిన గ్రామీణ విద్యుద్దీకరణ కార్యక్రమం దాదాపు అన్ని జిల్లాలలోను స్తంభించిపోయింది.

నేటి శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో పరిశ్రమల డిప్యూటీమంత్రి శ్రీ వి. బి. హరే ఈ విషయం చెప్పారు.

గ్రామీణ విద్యుద్దీకరణకుగాను బడ్జెట్‌లో కేటాయించిన రు. 2, 20 కోట్లు ఖర్చు పెట్టబడిందని ఆయన చెప్పారు.

బోర్డు దగ్గర డబ్బు లేకపోవడంతో గత జూలై నుండి ఈ కార్యక్రమం స్తంభించిపోయిందని, ఈ వినియోగాలకొరకు నిధుల అభ్యర్థనవుతున్న దృష్ట్యా ఇప్పు డిప్పుడు ఆ కార్యక్రమం పునః ప్రారంభించబడుతున్నదని శ్రీ హరి చెప్పారు.

కేరళ కాంగ్రెస్ భారతీయ క్రాంతి దళ్‌లో చేరదు

జార్జి ప్రకటన

కొట్టాయం, నవంబరు 16

తమ పార్టీ రాష్ట్రపార్టీగానే కొనసాగుతుందని, నూతనంగా ఏర్పడిన భారతీయ క్రాంతిదళ్‌లో విలీనం కాదని కేరళ తిరుగుబాటుకాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. యం. జార్జి నేడు ఇక్కడ పి. టి. ఐ. విలేకరికి తెలిపారు.

తమ భవిష్యత్ సంబంధాలను గురించి తామింకా నిర్ణయించుకోలేదని, పరిణామాలను గమనిస్తున్నామని ఆయన చెప్పారు.

తాము క్రాంతిదళ్‌తో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నామని, సంస్థ పేరు, మరి కొన్ని ఇతర విషయాలు తమ విలీనానికి అవరోధంగా వున్నాయని శ్రీ జార్జి చెప్పారు.

రైల్వే కార్మిక ఆందోళనకు ఎల్.ఐ.సి. ఉద్యోగుల అండదండలు

హైదరాబాద్, నవంబరు 16

రైల్వే శాఖలో పెద్ద ఎత్తున ఆటోమేషన్ యంత్రాలను ప్రవేశపెట్టటం వల్ల తొలుత నుండి ఎల్. ఐ. సి. ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తూనే వున్నారని. ఆటోమేషన్ ద్వారా వేలాది కార్మికులను నిరుద్యోగుల గావించే ప్రభుత్వ తర్కం అత్యంత విచారకరమైనదని హైదరాబాద్ డివిజన్ ఇన్సూరెన్స్‌కోఆపరేటివ్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ వై. కృష్ణమూర్తి నేడిక్కడ ఒక పత్రికా ప్రకటన విడుదలచేస్తూ పేర్కొన్నారు.

రైల్వేకార్మికులు, ప్రదర్శనలద్వారానూ, నిరశనదీక్షల ద్వారానూ, ఆటోమేషన్‌కు తమ వ్యతిరేకతను తెల్పినప్పటికీ, ప్రభుత్వం తన మొండిపట్టును వీడకపోవడం శోచనీయమని ఆయన తన ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాన్ని ఓడించేందుకు, ప్రత్యక్ష ఐక్య కార్యాచరణకు కార్మిక సంఘాలన్నీ సన్నద్ధం కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఆటోమేషన్‌కు వ్యతిరేకంగా, రైల్వే కార్మికులు రేపు జరుపనున్న 'ఆటోమేషన్ వ్యతిరేక దినం' పాటింపు సందర్భంగా వారికి ఎల్. ఐ. సి. ఉద్యోగుల పూర్తి సహాయ సహకారాలు అందివ్వగలరని శ్రీ కృష్ణమూర్తి తన ప్రకటనలో పేర్కొన్నారు.

డిసెంబరు10నవిశాఖపట్నం కోరమండల్ ఎరువుల ఫ్యాక్టరీకి మురార్జీదేశాయ్ ప్రారంభోత్సవం చేస్తారు.

బెంగాల్‌లో ప్రదర్శనలు

(1 వ పేజీ తరువాయి)

విధానా బలపరచవలసిందిగా బెంగాల్ రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సమన్వయకమిటీ పిలుపు యిచ్చింది. బియ్యం సేకరణ విధానానికి పూర్తిసహకారం యివ్వాలనీ ఐక్యసంఘటన ప్రభుత్వ సుస్థిరత్వం మనుగడ యీ కార్యక్రమ విజయం గావడంపై ఆధారపడి వుంటుందని తెలిపింది.

నవంబరు 5 న 12 న మార్క్సిస్టు పార్టీ, కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యాన జరిగిన బ్రహ్మాండమైన బహిరంగ సభలకు లక్షల మంది ప్రజలు హాజరై ఐక్యసంఘటన ప్రభుత్వానికి అండదండలు ప్రకటించారు.

నవంబర్ 22 న జరిగిన ప్రదర్శన చరిత్రాత్మకమైనది.

కాంగ్రెస్ గూడా ప్రదర్శనలు యేర్పాటు చేయాలని ప్రయత్నించుకున్నది. నవంబర్ 19న బహిరంగ సభలు యేర్పాటు చేయాలని అనుకొంటున్నారు. రెన్నగొట్టివర్గాలు ప్రారంభించి కేంద్రం జోక్యం చేసుకొనేందుకు ద్వారాలు తెరవాలన్న దుష్ట పథకం వేస్తున్నారు.

ఐక్యసంఘటన ప్రభుత్వం తన యిద్దరు కమ్మీషనర్లను ఢిల్లీకి పంపించింది. పార్లమెంటు సభ్యులు, అఖిల పక్ష నాయకులకు బెంగాల్ పరిస్థితి విశదీకరించి, ఐక్య సంఘటన ప్రభుత్వానికి సహాయం అందచేయవలసిందిగా విజ్ఞప్తిచేయాలని, ప్రత్యేకంగా కేంద్రంజోక్యం చేసుకొనేపరిస్థితిలో తమకుఅన్నిసహకారాలు అందచేయవలసిందిగాపంపింది. ముఖ్యమంత్రి అజయ్‌ముఖర్జీ, నీటి పారుదల మంత్రి విశ్వనాథ్‌ముఖర్జీ గూడా ఢిల్లీ వెళ్ళనున్నారు.

జ్యోతిబాసు హెచ్చరిక

కలకత్తా, నవంబరు 15

పశ్చిమ బెంగాల్‌లో ఐక్య సంఘటన ప్రభుత్వం కూలద్రోయబడితే సంభవించే ప్రజాఆందోళనను, సైనికులు గానీ, పోలీసులు గానీ అణచివేయలేరని బెంగాల్ ఉపముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబాసు నేడు హెచ్చరించారు. ఈ సందర్భంగాయేపరిస్థితినైనా యెదుర్కొనడానికి ప్రజలు సన్నద్ధంగా వుండాలి అని ఆయన విజ్ఞప్తి చేశారు.

నిరాయుధులైన ప్రజలకు వ్యతిరేకంగా యెన్ని తుపాకులు, టాంకులు వినియోగిస్తారో చూడాలి" అని సోవియట్ అక్టోబర్ విప్లవ స్వర్ణోత్సవాల సందర్భంగా మార్క్సిస్టుపార్టీ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ ఆయన అన్నారు.

ఐక్యసంఘటన ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి జరిపే కుట్రలో డా॥ పి. సి. ఘోష్, అటు కేంద్రంలోని ఇటు బెంగాల్‌లోని కాంగ్రెస్ దుష్టపాత్ర వహిస్తున్నారని అన్నారు.

అడ్వకేట్ జనరల్‌తో మంత్రివర్గంలోని ముఖ్యుల చర్చలు

కలకత్తా, నవంబరు 16

రాష్ట్ర గవర్నర్‌కు మంత్రివర్గంపై గల రాజ్యాంగబద్ధమైన హక్కులను తిరిగి అంచనా వేయడానికి పశ్చిమబెంగాల్ మంత్రివర్గంలోని ముఖ్యులు కొందరు అడ్వకేట్ జనరల్‌తో నేడు చర్చలు జరిపారు.

సమావేశానంతరం ఉప ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబాసు పత్రికలవారితో ప్రసంగిస్తూ యీ విషయమై రాజ్యాంగ రీత్యా గవర్నర్‌కు గల వాస్తవమైన అధికారాలేమిటో తన అభిప్రాయం తెలియచేయవలసిందిగా అడిగామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని గవర్నర్ బర్తరఫ్ చేయవచ్చునని కేంద్ర న్యాయశాఖ మంత్రి సలహా యిచ్చారన్న విషయంపై తన అభిప్రాయం వెల్లడించవలసిందిగా అలాంటి సలహా చెల్లుతుందో, లేదో తెలియచేయవలసిందిగా అడిగామని అన్నారు.

రాజ్యాంగంలోని 356 నిబంధన క్రింద గవర్నర్ రాష్ట్రప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయడానికి అధికారం వున్నదని తేలిందనీఅలాంటి నిర్ణయం గవర్నర్ చేస్తే దానిని సవాల్ చేయటానికి వీలులేదని తేలిందని అన్నారు.

అయితే, ఏదో తప్పుడు సాకుతో మాత్రమే గవర్నర్ ఈ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయగలరని శ్రీ జ్యోతిబాసు అన్నారు.

హాన్సేన్ హత్య

(1 వ పేజీ తరువాయి)

లైనవారి కొరకు రాత్రిపోలీసులు గాలించగా అందరూ పరారయినట్లుగా తెలుస్తోంది.

స్థానికంగా హాన్సేన్ చాలా ముఖ్యమైన పార్టీకార్యకర్తకావటంతో, స్థానికమార్క్సిస్టు ముఠా నాయకుడు అయిన రాముడు, స్థానిక సంఘ వ్యతిరేక కార్యకలాపాలు సాగించే నాంచారయ్యలు కలసి యీ ఘాతుకానికి దిగినట్లు అనుమానిస్తున్నారు. గతంలోపార్టీ కార్యకర్త వేమూరి కోటయ్యపై యీ మార్క్సిస్టు ముఠా దాడిచేసి, అతని కాళ్ళు విరగగొట్టి, శాశ్వతంగా అతనిని పనికిరాని వాడినిచేసిన సంగతి పాఠకులకు విదితమే.

ఈ వార్త తెలిసినప్పటినుండి భాస్కరరావుపేట, కృష్ణలంకల నుండి వందలాది స్త్రీ పురుషులు, యితర ప్రాంతాలనుండి పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులు హాన్సేన్ ఇంటికివచ్చి పరామర్శిస్తున్నారు.

శవ పరీక్ష మధ్యాహ్నం 1 గంటకు ముగిశాక, ప్రభుత్వ ఆసుపత్రి నుండి కామ్రేడ్ హాన్సేన్ భౌతిక కాయాన్ని బండిపై వుంచి, వందలాది సభ్యులు, సానుభూతిపరులు "గూండాయిజం నశించాలి", "కామ్రేడ్ హాన్సేన్ జోహార్లు" నినాదాలతో బీసెంట్ రోడ్, వెల్ల బజార్లగుండా భాస్కరరావుపేట హాన్సేన్ స్వగృహం చేరారు. పేటలోని ఆబాలగోపాలం వేలాది స్త్రీ, పురుషులు కంట తడిపెట్టుకుంటూ వుండగా, బండిపై నుండి భౌతిక కాయాన్ని దింపి మత రీత్యా చేయవలసిన విధులు ముస్లిం పెద్దలు నిర్వహించారు.

మృతుని సోదరుడు శ్రీ షాబ్బా
(కత్తిపోట్లకు గురై ఆసుపత్రిలో వున్నారు.

అక్కడ గుమిగూడిన వేలాది మందిని ఉద్దేశిస్తూ శ్రీయుతులు కాట్రగడ్డ రాజగోపాలరావు, టి. వెంకటేశ్వరరావు, వెల్లంకి ముప్పారావు, పి. ఆంజనేయులుగార్లు ఉపన్యసించారు. "కమ్యూనిస్టుపార్టీ ఆశయాల కొరకు చివరి నిముషం వరకు వీరోచితంగా పోరాడిన హాన్సేన్, ఈప్రాంతంలో పేదప్రజానీకానికి తలలో నాలుకగావుండేవాడు. పేద ప్రజలకు అవసరం కలిగినప్పుడల్లా వారి అండగా వుండి కృషిచేశాడు. అట్టి పార్టీ కార్యకర్తను అమానుషంగా, దొంగదెబ్బగా రాత్రిపూట ముష్టయి మందికి పైగా దాడిచేసి, కత్తులు, గొడ్డళ్ళతో నరికి ప్రాణాలు బలిగొన్న దుండగులకు తగిన శాస్తి జరిగి తీరుతుంది. కామ్రేడ్ హాన్సేన్ సేవలను ఇటు పార్టీగాని, అటు ప్రజానీకం గాని ఎన్నటికీ మరువలేరు అని ఉద్ఘాటించారు.

తర్వాత, పెట్టెలో వుంచబడిన కామ్రేడ్ హాన్సేన్ భౌతికకాయాన్ని వేలాది ప్రజలు వెంటరాగా, గవర్నరుపేటలోని మసీదుకు, తర్వాత అక్కడనుండి గోరీలదొడ్డికి తీసుకొనిపోయి, అంత్యక్రియలు చేశారు.

మీరు చదవవలసిన రాజకీయ సాహిత్య గ్రంథాలు

★

లెనిన్ గురించిన సంస్మృతులు	రు. 0—55
అజయ్ ఘోష్ వ్యాసాలు - ఉపన్యాసాలు	రు 3—00
స్వాతంత్ర్యానికి ముందు తర్వాత పార్టీలో అతివాద సంస్కరణవాద ధోరణులు —జి అధికారి	రు. 1—00
రూకవిలువ తగ్గింపు జాతికి తీరని ద్రోహం —యస్. జి. సర్దేశాయి	రు. 0—75
భా॥ క॥ పార్టీ తన పంథాను మార్చుకున్నదా? —మోహిత్ సేన్	రు 0—40
మార్క్సును - లెనినిస్టు సూత్రాలు సోషలిజం - కమ్యూనిజం	రు. 1—50
గతితార్కిక భౌతిక వాదం	రు. 1—50
చారిత్రక భౌతిక వాదం	రు 1—50
పెట్టుబడిదారీ విధానపు అర్థశాస్త్రము	రు 1—50
సోషలిజం - ఊహాజనితమూ - శాస్త్రీయం	రు 0—50

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్
ఏలూరు రోడ్ :: విజయవాడ — 2

హర్యానా కాంగ్రెస్ శాసన సభ్యురాలి ఎన్నిక చెల్లదని తీర్పు

చండీగర్, నవంబరు 16

హర్యానా మాజీ ఆర్థికమంత్రి, గత ఎన్నికల్లో కైతాల్ నియోజకవర్గంనుండి శాసనసభకు ఎన్నికైన శ్రీమతి ఓమ్ ప్రభా జైన్ (కాంగ్రెస్) ఎన్నిక చెల్లనేరదని హర్యానా హైకోర్టు నేడు తీర్పు యిచ్చింది.

శ్రీమతి ప్రభాజైన్ ఎన్నిక రద్దు చేస్తూ ఆమెతో ఎన్నికల్లో పోటీచేసి 1063 ఓట్ల తేడాతో ఓడిపోయిన అభ్యర్థి శ్రీ అవినాశ్ చందర్ రిట్ వేశారు.

ముఖ్యమంత్రిచే ఆహార, తదితర శాఖల నిర్వహణ

డా॥ పి. సి. ఘోష్ రాజీనామా ఫలితంగా ఆహార, సరఫరా, వ్యవసాయ శాఖలను ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌ముఖర్జీ తీసుకొన్నట్లు తెలుస్తున్నది.

జనరల్ మనెక్‌షా కలకత్తా రాక

తూర్పు మండల సైన్యాధిపతి లెఫ్టినెంటు జనరల్ యస్. హెచ్. యఫ్. జె. మనెక్‌షా యీ రోజు రాత్రి కలకత్తా చేరుకొన్నారు. షిల్లాంగ్‌లో తన కార్యక్రమాలను కొన్నిటిని ఉపసంహరించుకొని హడావిడిగా వచ్చారు. గవర్నర్ పంపిన అత్యవసర సందేశాన్ని పురస్కరించుకొని యిక్కడకు వచ్చినట్లు విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నది.

24 గంటల సార్వత్రిక సమ్మెకు ఐక్యసంఘటన సన్నద్ధం

జనరల్ మనెక్‌షా హడావిడి చూసిన తర్వాత, రాష్ట్రంలోరాష్ట్రపతి పాలన విధించే సూచనలు వున్నట్లుగా గోచరిస్తున్నాయని యిక్కడి వర్గాలు తెలుపుతున్నాయి.

శనివారంరాత్రి గనుక ఐక్యసంఘటన మంత్రి వర్గాన్ని గవర్నర్ బర్తరఫ్ చేస్తే సోమవారం 24 గంటలపాటు సార్వత్రిక సమ్మె జరుపాలనీ, రవాణా బంద్ చేయాలని పిలుపు యివ్వడానికి ఐక్య సంఘటన ప్రభుత్వం రాష్ట్రీయ సంగ్రామ సమితి నిశ్చయించింది.

బెంగాల్ గవర్నర్ ఢిల్లీ పయనం

కలకత్తా నవంబర్ 16

పశ్చిమ బెంగాల్ గవర్నర్ శ్రీ ధర్మవీరా యీ రోజు ఉదయం స్వంత పనిమీద అంటూ ఢిల్లీకి బయలుదేరి వెళ్ళారు.

త్వరలో పశ్చిమాసియాపై బ్రిటన్ తీర్మానం

ఐరాస నవంబరు 16

పశ్చిమాసియా సమస్యపై అందరికీ అంగీకార యోగ్యమైన ఒక రాజీ తీర్మానాన్ని నేటి రాత్రిభద్రతాసంఘ సమావేశంలోబ్రిటన్ ప్రతిపాదిస్తుందని బ్రిటిష్ ప్రతినిధి నేటి రాత్రి ప్రకటించనున్నారు.

ఉక్కుతో చేసిన
మడత కుర్చీలు,
బల్లలు మున్నగు సామగ్రి

CROMELITE

ఇచ్చే హామీ

- మేలిరకం ముడిపదార్థాలు.
- నిపుణుల పనితనం.
- బహు గట్టి, మన్నిక ఎక్కువ
- తుప్పు పట్టకుండా బాండ్ రైజ్‌డ్ చేయబడింది.
- అందమైన రంగుపూత.
- అన్నింటికి మించి తక్కువ ధర

తయారీదారులు:
క్రోమలైట్ (ఇండియా)
ప్రైవేట్ లిమిటెడ్, కలకత్తా

శ్రీ రామా కార్పొరేషన్
కోటగుమ్మం, రాజమండ్రి
బ్రాంచీలు: విజయవాడ, హైదరాబాద్

విజయవాడ మునిసిపాలిటీ ఋణం దరఖాస్తులు

నోటీసు

(1) నీటిసరఫరా మరియు మురుగుపారుదల పథకము. (2) అత్యవసరమైన రోడ్డు పనులు. (3) హోల్‌సేల్ క్లాత్‌మార్కెట్ నిర్మాణములకు ప్రభుత్వంనుంచి వరుసగా రు. 2.70, రు 2.50, రు 1.50 లక్షలు ఋణంగా తీసుకోడానికి విజయవాడ పురపాలక సంఘం ప్రతిపాదించింది. ఈ పథకాలకై ప్రభుత్వంనుంచి తీసుకొనుఋణం మొత్తంను గురించి విజయవాడ పౌరులలో ఎవరికైనను ఎట్టి ఆక్షేపణలున్నను తెలియచేయ వలసిందిగా కోరబడుతున్నారు. ఏవైనా అభ్యంతరాలు వున్నట్లయితే అవి ఈ నోటీసు ప్రచురితమైన వారంరోజుల వరకు పంపవచ్చును. ఆక్షేపణ లన్నియు విజయవాడ మునిసిపల్ సెక్రటరీ అండ్ స్పెషల్ ఆఫీసరు వారికి పంపవలెను. గడువుకాలం మించిన తరువాత చేరే అభ్యంతరాలు పరిశీలించబడవు.

ఋణం దరఖాస్తుల నమూనా జతపర్చబడినది.

మునిసిపల్ ఆఫీసు.
విజయవాడ.
8-11-67 తేదీ

కె. మాధవరావు,
కార్యదర్శి & ప్రత్యేకాధికారి,
విజయవాడ మునిసిపాలిటీ, విజయవాడ.

అపెండిక్సు

విజయవాడ మునిసిపాలిటీ ఋణం దరఖాస్తులు

1. ఋణం పొందడానికి కారణము	1. నీటి సరఫరా మరియు మురుగునివారణ 2. అత్యవసర రోడ్డు వేయు పనులకు 3. హోల్‌సేల్ క్లాత్‌మార్కెట్టు నిర్మాణం
2. ఋణం పొందిన మొత్తంనుంచి చేయుదలచిన పూర్తిపని లేక అందులోని భాగం అంచనా మొత్తం	1 ప్రస్తుతపు సంవత్సరం బడ్జెట్టులో కేటాయింపు రు. 13 25 లక్షలు. 2. అభివృద్ధిపనులకు మునిసిపాలిటీలకు అప్పులకింద కేటాయించినవి రు13.00లక్షలు 3. అంచనా మొత్తము రు. 28 491 లక్షలు
3. ప్రస్తుతం తీసుకోదలచిన ఋణం మొత్తము	1. రు. 2.70 లక్షలు 2 రు. 2.50 లక్షలు 3. రు. 1 50 లక్షలు
4. అప్పు తీసుకోడానికి భద్రతగా చూపబడే నిధి	జనరల్ ఫండ్స్
5. పై సమర్పించిన పనుల నిర్వహించుటకు పొందుటకు, పుంచుకొనుటకు గల పత్రం వివరాలు	1. DO NO. 3253/HI/67-4 M. A. Date 21—9—67. డిప్యూటీ సెక్రటరీనుంచి ప్రభుత్వానికి 2. 3 మునిసిపల్ ఎడ్. మినిస్ట్రేషన్ డైరెక్టరు ROC NO 44786/67. G4
6. డబ్బు ఋణముగా పొందడానికి గడువు తేదీ	31—3—1968

7. అప్పు తీసుకోడానికి ప్రతిపాదించిన సాధారణ షరతుల ప్రకారం బడిన వడ్డీరేటు

8. ఋణం పొందే కాలపరిమితి మరియు సాధారణ షరతుల ప్రకారం తిరిగి చెల్లించబడే పద్ధతి

9. లోకల్ అథారిటీ ఆర్థికస్థితి తెలిపే ఆర్థిక పద్దులు జతపరచ బడినవి. లెక్కల వివరాలు

మున్సిపల్ ఆఫీసు,
విజయవాడ,
తేదీ 8-11-1967

కె. మాధవరావు
సెక్రటరీ & స్పెషల్ ఆఫీసరు,
విజయవాడ మునిసిపాలిటీ.
విజయవాడ.

బీహార్ గవర్నర్ నియామకం

కాంగ్రెస్ శాసనసభ్యుని సమర్థన

పాట్నా, నవంబరు 14

బీహార్ గవర్నర్‌గా నిత్యానంద కనుంగో నియామకాన్ని ముఖ్యమంత్రి వ్యతిరేకిస్తున్న తరుణ కాంగ్రెస్ ప్రతిపక్ష శాసనసభ్యుడు శ్రీ మహేశ్ ప్రసాద్‌సిన్హా సమర్థించారు.

రాజ్యాంగ రీత్యా గవర్నర్ నియామకాన్ని గురించి చేసే ఆలోచన రాష్ట్ర అధికారాలకు మించిన పని అని ఆయన పేర్కొన్నారు.

అంధ్రప్రదేశ్ ప్రభుత్వము

అటవీ విభాగము

బహిరంగ వేలం

నోటీసు

కాకినాడ ఫారెస్టు డివిజన్‌లోని రంప. చోడవరం రేంజిలోని దేవరాపల్లి, కుండాడ. ప్రభుత్వముచే నరికించి రవాణా జరిపిన కూపులలో (1967 - 68) చెల్లచెదరి భాగములు వగైరా. కాకినాడ జిల్లా అటవీ అధికారిచే గాని, వారి అనుమతి పొందిన వేరొకరిచే గాని కాకినాడ (రామారావు పేట) లో నున్న వారి కార్యాలయము అవరణలో 30—11—1967 వ తేదీ మధ్యాహ్నం గం॥ 2.00 లకు బహిరంగవేలం వేయబడును.

ఇతర వివరములు వేలం వరకు వగైరా జిల్లా అటవీ అధికారి వారి కార్యాలయము నుండి స్వయముగా గాని, దరఖాస్తు (లిఖిత) మూలకముగా గాని పొందవచ్చును.

(సం.) సి. యన్. రావ్,

జిల్లా అటవీ అధికారి.

పంజాబ్ శాసనమండలి రద్దు కూడదట

శ్రీ రారేవాలా వాదన

చండీఘర్, నవంబరు 15

పంజాబ్ శాసన మండలిని రద్దు చెయ్యాలని పంజాబ్ ప్రభుత్వం తెచ్చిన ప్రతిపాదన రాజకీయోద్దేశంతో కూడినదని ఆరోపించి ప్రస్తుతానికి దాన్ని వాయిదా వెయ్యాలని ముఖ్యమంత్రి గుర్నాంసింగ్‌కు, కాంగ్రెసు శాసనసభా పార్టీ నాయకుడు రారేవాలా విజ్ఞప్తి చేశారు.

వేలం నోటీసు

కడప ఫారెస్టు డివిజన్‌కు సంబంధించిన ఒంటిమిట్ట రేంజిలోని సామూహ రిజర్వు నందు 'ప్లైటు కే' అందలి పనికి వచ్చు గని యందు మద్రాసు ఫ్యాక్టరీ కంపెనీ వారిచే యంతకు మునుపు సేకరించబడి, గవర్నమెంటు స్వాధీనము చేయబడిన సుమారు 71 (డెబ్బది ఒకటి) మెట్రిక్ టన్నుల 'ప్లైటు కే' అనబడు ఖనిజము కడప జిల్లా అటవీ శాఖాధికారి వారి కార్యాలయమునందు 4—12—1967 వ తేదీ ఉదయం 11 గంటలకు బహిరంగముగా కడప జిల్లా అటవీ శాఖాధికారి వారివలన గాని, వారిచే నియమించబడిన వారిచేగాని వేలం వేయబడును. ఇతర వివరములు కడప జిల్లా అటవీ శాఖాధికారి వారి కార్యాలయమునందు నేరుగా గాని, ఉత్తరద్వారా గాని విచారించి తెలిసికొనవచ్చును.

డి. రాజరత్నము,

జిల్లా అటవీ శాఖాధికారి,

కడప

'భరత్ కుమార్' పోటీలు ప్రారంభం

న్యూఢిల్లీ, నవంబరు 15

జాతీయ జూనియర్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ పోటీలు 'భరత్ కుమార్' (జూనియర్ భారత్) పోటీలు నవంబరు 16 నుండి ఇక్కడ కమ్యూనిటీ హాల్‌లో ప్రారంభమైనాయి. ఇవి మూడు రోజులపాటు జరుగుతాయి.

పోటీలో పాల్గొనేందుకు 150మంది అభ్యర్థుల నుండి ఎంట్రీలు వచ్చినవి. వీరిలో 115 మంది వెయిట్‌లిఫ్టర్లు 35 మంది బాడీ బిల్డర్లు ఉన్నారు.

12 రాష్ట్రాలకు చెందిన జట్లు, రైల్వే రక్షణ శాఖల జట్లు కూడా ఇందులో పాల్గొంటున్నారు.

విషాంబర్ కు 'సోవియట్ భూమి' ట్రోఫీ

న్యూఢిల్లీ, నవంబరు 15

ఇక్కడ జరిగిన 17 వ ప్రపంచ కుస్తీ పోటీలలో బాంటంవెయిట్ విభాగంలో రజత పతకాన్ని సాధించిన విషాంబర్‌సింగ్‌కు 'సోవియట్‌లాండ్' (ఇంగ్లీషు మాసపత్రిక) వారి ట్రోఫీ లభించింది. ఆ ట్రోఫీని సోవియట్ లాండ్ ప్రధానసంపాదకుడు జి. ఎల్. కొలొకోలోవ్ విషాంబర్‌సింగ్‌కు అందచేశారు.

ఆంధ్ర మద్రాసుమధ్య గుంటూరులో రంజీ క్రికెట్

నవంబరు 18 నుండి ప్రారంభం

గుంటూరు, నవంబరు 15

నవంబరు 18 నుండి ఇక్కడ ఆంధ్ర మద్రాసు జట్ల మధ్య దక్షిణ మండల రంజీ క్రికెట్ పోటీ బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో ప్రారంభమౌతుంది. గుంటూరు రిక్రియేషన్ క్లబ్ గుంటూరు స్టేడియం కమిటీలు ఈ పోటీని నిర్వహిస్తారు.

ఈ స్టేడియంలో ఇప్పటివరకు ఏ పోటీలు జరగలేదు. ఇదే మొదటిది.

విశ్వనాథ్‌కు బహూకృతులు

విజయవాడ, నవంబరు 15

ఇక్కడ ఆంధ్ర మైసూర్ల మధ్య జరిగిన రంజీ ట్రోఫీ క్రికెట్ పోటీలో సెంచరీ సాధించిన మైసూర్ క్రీడాకారుడు విశ్వనాథ్‌కు మైసూరు జట్టుచే ఒక బ్యాటు విజయవాడ క్రికెట్ క్లబ్‌చే రెండు ట్రోఫీలు బహూకరింపబడ్డాయి.

13 వ తేదిన ఆంధ్ర మైసూరు జట్ల గౌరవార్థం విజయవాడ క్రికెట్ క్లబ్ వారు ఏర్పాటు చేసిన సత్కార సభలో బహూకరణ జరిగింది.

భారత్ పాక్‌ల మధ్య ఫుట్‌బాల్ పోటీ డ్రా

రంగూన్, నవంబరు 15

నాల్గవ ఆసియాకప్ ద్వితీయ పశ్చిమ మండలపోటీలో భారత్ పాకిస్తాన్‌ల మధ్య 1-1 గోలులతో డ్రా అయింది.

ఆట సగం కాలానికి భారత్ 1-0 లో ఉన్నది. ఉభయ పక్షాలవారు పరస్పర విజయానికై పోరాడారు కాని ఆట డ్రా అయింది.

గుడివాడలో బాడ్మింటన్ పోటీలు

గుడివాడ, నవంబరు 16

13వ ఆంధ్ర బాల్ బాడ్మింటన్ పోటీలు గుడివాడలో డిసెంబరు 5 నుండి 10 వరకు గుడివాడ పట్టణ క్రీడా సంఘం వారి ఆధ్వర్యంలో జరుగుతాయి. ఈ పోటీల్లో 18 సంవత్సరముల లోపు స్త్రీ పురుషులు బాలుర పాల్గొనటానికి అర్హులు.

ఇందులో ఆంధ్రస్టేట్ జట్టుకు క్రీడాకారులను ఎన్నిక చేస్తారు. విన్నర్సు రన్నర్సుకు రోలింగ్ కప్పులు వ్యక్తిగత బహుమతులు ఇవ్వబడతాయి.

పోటీలో పాల్గొన గోరేవారు, నవంబరు 22 లోగా తమతమ ఎంట్రీలను శ్రీ ఏ. వి. రామారావు సెక్రటరీ. బాల్ బాడ్మింటన్ టోర్నమెంట్ ఆర్గనైజింగ్ కమిటీ శ్రీగంగా మహల్ గుడివాడకు పంపవచ్చు. ఇతర వివరాలనుగూడా రాసి పొందవచ్చును.

శ్రీశైలంలో ఆటల పోటీలు

శ్రీశైలం ప్రాజెక్టు, నవంబరు 16

కర్నూలుజిల్లా కంభం మండల ఆటల పోటీలు శ్రీశైలం ప్రాజెక్టు ఉన్నత పాఠశాల స్థలంలో నవంబరు 6 నుండి 12 వరకు జరిగాయి. ఛీఫ్ ఇంజనీరు శ్రీ శ్రీనివాసరావు అధ్యక్షతన సమావేశంలో బహుమతి ప్రదానోత్సవం జరిగింది.

శాసనసభ్యుల పార్టీల మార్పిడి

కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ కార్యవర్గం చర్చ

న్యూఢిల్లీ, నవంబరు 15

ఈరోజు ఇక్కడ జరిగిన కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గ సమావేశంలో శాసనసభ్యుల పార్టీల మార్పిడిని గురించి కాంగ్రెసుపార్టీ తీసుకోదగు చర్యలగురించి చర్చలు జరిపారు.

పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి శ్రీ సి. వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఇతర పార్టీలతో కలిసి ఈ విషయంపై సర్వసమ్మతమైన కార్యక్రమం రూపొందించాలని అన్నారు. ఈయన ఈ విషయమై లోక్‌సభలో ఒక అనధికార తీర్మానాన్ని ఇదివరలో ప్రతిపాదించారు.

ఈ విషయమై కాంగ్రెసు పార్టీ ఏమీ చెయ్యగూడదని కొంతమంది సభ్యులు వాదించారు. సభ్యులు సిద్ధాంతకారణాలపై పార్టీలను మార్చుతుంటే అది సమర్థనీయమైనదేనని. అయితే ప్రస్తుతం స్వార్థ ప్రయోజనాలకోసం పార్టీల మార్పిడి జరుగుతున్నదని, సమయం వచ్చినప్పుడు కాంగ్రెస్ పార్టీ ఈ విషయమై తగుచర్యలను తీసుకుంటుందని శ్రీమతి ఇందిరాగాంధి అన్నారు.

కాంగ్రెస్‌పార్టీ, ఈ విషయమై మిగతా పార్టీలతో సంప్రదింపులు జరపాలని కార్యవర్గం నిర్ణయించింది.

రాజమండ్రిలో ఆర్ట్‌సెంటర్ పోటీలు

రాజమండ్రి, నవంబరు 13

రాజమండ్రి కల్చరల్ ఆర్ట్‌సెంటర్ వారు డిసెంబరు 22 నుండి 14 వ నాటకసమాఖ్య పోటీ ఉత్సవాలు జరుపుతారు. ఉత్తమ నాటక ప్రదర్శనకు పద్మనాభం ట్రోఫీతో సహా 300 రూపాయల నగదు బహూకరించబడుతుంది.

ఈ విషయాన్ని ఆర్ట్‌సెంటర్ కార్యదర్శి శ్రీ దాశరథి వెంకట సుబ్బారావు ప్రకటించారు.

ప్రాథమిక పరిశీలనలు డిసెంబరు 1 నుండి 15 వరకు జరుగుతాయి.

దరఖాస్తులు పంపటానికి తదితర వివరాలకు శ్రీ డి. వి. సుబ్బారావు కార్యదర్శి, కల్చరల్ ఆర్ట్ సెంటర్ రాజమండ్రికి వ్రాయవచ్చును.

* * * *

సంగీత నాటక కళా పరిషత్ ఉత్సవాలు

ఏలూరులో

విజయవాడ, నవంబరు 13

ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యాన నాటక కళా పరిషత్ వారి సాంవత్సరిక నాటకోత్సవాలు నవంబరు 19 నుండి 22 వరకు ఏలూరులో జరుగుతాయి. ప్రముఖనటులు శ్రీ అద్దంకి శ్రీరామమూర్తి అధ్యక్షత వహిస్తారు. ఆయనకు నాటక కళాప్రపూర్ణ బిరుదం ఇవ్వబడుతుంది.

ఉత్సవాలను ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రారంభిస్తారు. ఉత్సవాంతమున ప్రసంగాన్ని మంత్రి శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీ చేస్తారు.

ఉత్సవాలలో 'లేపాక్షి' పూర్తి నాటకప్రదర్శన పోటీలు నాటకాలకు సంబంధించిన సమస్యలపై ప్రసంగాలు, నాటక, చలనచిత్ర కళాకారులకు సన్మానాలు, నిర్వహించబడతాయి. మరియు మద్రాసు టి. కె. ఎస్ అండ్ బ్రదర్స్‌చే రాజ రాజ చోళన్ తమిళ నాటక ప్రదర్శన. విజయవాడ ఆంధ్రా ఆర్ట్సు వారిచే కన్నులు (తెలుగుసాంఘికం): పుష్పాంజలి నృత్యకళా కేంద్రం, మద్రాసువారిచే పద్మావతీ శ్రీనివాస కళ్యాణం నృత్యనాటకం: సురభి శారద విజయనాట్య మండలి వారిచే మాయాబజార్ పౌరాణిక నాటకం ప్రదర్శింపబడతాయి.

పనాజి నవంబరు 15

నావికా యజమాన్యం, కార్మికుల మధ్య తగాదా పరిష్కార ప్రయత్నం గోవా కార్మిక మంత్రి నేడు తెలియజేశారు.

రేపటినుంచి కార్మికులు సమ్మె ప్రవేశిస్తారని డాక్ కార్మిక యూనియన్ నాయకులతో యాజమాన్యంతోను జరిపిన చర్చలు ఫలవంతమైనవని ఆయన అన్నారు.

ప్రపంచ ఆహార సంస్థ డైరెక్టరు పదవి

డాక్టర్ సేన్ అనర్హుడని జనరల్ అసెంబ్లీ ప్రకటన

రోమ్ నవంబరు 15

ప్రపంచ ఆహార వ్యవసాయ సంస్థ డైరెక్టరు పదవికి తిరిగి ఎన్నిక కావటానికి భారతకు చెందిన డాక్టర్ బి. ఆర్. సేన్ అనర్హులని ఆ సంఘం జనరల్ అసెంబ్లీ ఈరోజు ఇక్కడ ప్రకటించింది.

డాక్టర్ సేన్ ఈ పదవి కొనసాగించడానికి అర్హుడు కాదు అన్నదానికి 67 ఓట్లు అర్హుడు అన్న దానికి 41 వోట్లు వచ్చాయి ఒకరు హాజరు కాలేదు.

డాక్టర్ సేన్ ఈ పదవికి ప్రథమంగా 1956 లో ఎన్నికయ్యారు, తరువాత 8 సార్లు తిరిగి ఎన్నికయ్యారు. 1963 లో ఆఖరసారి ఎన్నికయినప్పుడు ఆయన 4 వ సారి తిరిగి నిలబడరాదని తీర్మానించటం జరిగింది. అయితే ఈ తీర్మానానికి వ్యతిరేకంగా భారత ప్రభుత్వం ఆయనను తిరిగి అభ్యర్థిగా నిలబెట్టింది.

కేంద్ర గూఢచారి శాఖ విభజన

న్యూఢిల్లీ, నవంబరు 15

ఇంతవరకు ఒకే శాఖగావుంటున్న గూఢచారిశాఖను అంతరంగిక, వైదేశిక గూఢచారి శాఖలుగా విభజించడానికి ఒక ప్రతిపాదన ఆలోచనలో వున్నట్లు హోంమంత్రి శ్రీ వై. బి. చావన్ నేడు లోక్‌సభలో చెప్పారు.

పూర్ణా — వైజాగ్


నేడే చూడండి
భర్తపట్ల భార్యకు విశ్వాసం ఉన్నంతకాలం తుఫాను వచ్చినా అతనికి చావులేదని జాలరుల నమ్మకం
ఆధారంగా నిర్మించబడి రాష్ట్రపతి బంగారు పతకం పొందిన బ్రహ్మాండమైన చిత్రరాజము
CHEMMEEN
EASTMANCOLOR
చెమ్మీన్
దర్శకత్వం: రాముకారియత్
సంగీతం: సలీల్ చౌదరి
ఈస్ట్‌మన్‌కలర్
SUVARNA

అతిత్వరలో విజయవాడ, గుంటూరు,

2 వ వారం నాజ్ లిటిల్ బిగ్ (ఎ. సి.) — గుంటూరు


నేడే అర్ధశతదినోత్సవం
విజయవాడ
శేష్‌మహల్
50 వ, రోజు
ఆశాపరేఖ్ మనోజ్‌కుమార్ ప్రాణ్, మదన్‌పురి in
కథ-దర్శకత్వం మనోజ్‌కుమార్
సంగీతం కళ్యాణ్‌జీ ఆనంద్‌జీ
ఫొటోగ్రఫీ V.N.రెడ్డి
విశాల్ పిక్చర్స్ సమర్పించు
ఉపకార్
ఈస్ట్‌మన్ కలర్
శ్రీవెంకటరమణ రిలీజ్

SUVARNA



ప్రతి దినము 97,000 పోస్టాఫీసుల ద్వారా 180 లక్షల తపాలా వస్తువులను
మేము చేరవేస్తున్నాము. వీటి విలువ 1.30 కోట్ల రూపాయలు. 9,000 తంతి
కార్యాలయాల ద్వారా 1.5 లక్షల టెలిగ్రాములను అందచేస్తున్నాము. 2,500
టెలిఫోను ఎక్స్చేంజిల ద్వారా 1.8 లక్షల ట్రంకు కాల్సుకు వీలు కలుగ
చేస్తున్నాము. సుమారు 10 లక్షల టెలిఫోనులను మేము అమర్చగలిగాము.
పోస్టాఫీసు సేవింగ్సు బ్యాంకులో 1,500 కోట్ల రూపాయలకు మించి
డిపాజిట్లు వున్నాయి. ఈ బ్యాంకు దేశంలోని అన్ని బ్యాంకులకంటె పెద్దది ...

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరఫు ఎడిటర్. ప్రింటర్, అండ్ పబ్లిషర్ కాట్రగడ్డ రాజగోపాలరావు. ప్రధాన సంపాదకుడు: ఏటుకూరు బలరామమూర్తి. ముద్రణ: స్వతంత్ర ఆర్టు ప్రింటర్స్, విజయవాడ-4.